Vol: V
No. 2

15th March, 1966
24th Phalgun, 1887 S.E.
(Tuesday)

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

### CONTENTS

| | PAGES. |
|---|---|
| Oral Answers to Questions. | 163-193 |
| Written Answers to Questions. | 193-198 |
| Calling attention to matters of Urgent Public Importance: | |
| *re* : Misappropriation of electric wire worth Rs. 1,75,000 in Warangal in the month of February. | 198-200 |
| *re* : Hail-storm at Jogipet in Medak district | 200-201 |
| *re* : Serious drought situation in Srikakulam district and coercive measures by Revenue Officials. | 202-203 |
| *re* : Sudden publication of the Press Notice for conducting the Public Examination to 7th Class and consequent confusion prevailing among the teachers and the students. | 204-205 |
| Point of Information: | |
| *re* : Hunger-strike by some fishermen. | 205-206 |
| Papers laid on the Table: | |
| Amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1963. | 206 |
| Annual Report of M/s. Singareni Collieries Company, Ltd. | 206 |
| Annual Report of Messrs Praga Tools, Ltd. | 206-207 |
| Business of the House | 207-208 |
| Annual Financial Statement (Budget) for the year, 1966-67: | |
| Voting of Demands for Grants: | |
| Demand No. XXVII— Other Miscellaneous Social and Developmental Organisations—Rs. 63,09,500.<br>Demand No. XXVIII—Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes.—Rs. 4,80,68,500.<br>(Discussion not concluded.) | 208-254 |
| Appendix | 255-293 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT GOVERNMENT PRESS KURNOOL

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT.

*Thirty-sixth day of the Sixth Session of Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 15th March 1966.*

The House met at Half-Past Eight of the Clock.

[MR. DEPUTY SPEAKER IN THE CHAIR]

## ORAL ANSWERS TO QUESTIONS

### SUPPLY OF ELECTRICITY TO CERTAIN VILLAGES IN KANIGIRI TALUK, NELLORE DISTRICT.

842—

*1311 Q.—*Sri P. Venkata Reddy (Udayagiri)*:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether estimates have been prepared for supplying electricity to Nagireddipalli, Chandrasekharapuram, Pamur and other villages in Kanigiri taluk, Nellore district;

(b) if so, what is the estimated cost;

(c) in view of the backwardness of the area, whether priority will be given for sanctioning the estimates and supplying electricity to the said villages for Agricultural purposes; and

(d) if so, when it will be taken up for execution?

*The Chief Minister (Sri K. Brahmananda Reddy)*:—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) The scheme for extension of supply to Nagireddipalle and certain other villages in Kanigiri taluk, Nellore district has been finalised. The schemes for extension of supply to Chandrasekharapuram, Pamur and other villages in the same taluk and district are still under finalisation.

(b) The scheme which has been finalised is estimated to cost Rs. 2,14,900. The estimated costs of the other schemes referred to, will be known after they are finalised.

(c) The estimates for the schemes referred to, will be sanctioned if found to be in order. Due to paucity of funds, no new schemes can be taken up for execution during the year 1965-66 unless they are intended purely for agricultural purposes.

(d) The schemes will be considered for execution in due course depending upon the availability of funds.

శ్రీ పి. వెంకటరెడ్డి:—ఈ గ్రామాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చినప్పటికి నీరు పారుదల కాదు. మైనర్ ఇర్రిగేషన్ స్కీమ్సు అవకాశం కూడా లేదు. బావులనుంచి నీరుతోడి వ్యవసాయం చేసుకోవలసినదే తప్ప వేరే గత్యంతరం లేదు. అందువల్ల రైతులు చాల బాధ పడుతున్నారు. 1966–67 లో ఆ గ్రామాలకు వ్యవసాయం నిమిత్తం విద్యుచ్ఛక్తి యిచ్చేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం):—ఎక్కడైతే chronic గా drought effect అయి కరువుతో బాధ పడుతున్నారో అటువంటి ఏరియాసెకు priority ఇచ్చి విద్యుచ్ఛక్తి యిచ్చి వ్యవసాయాన్ని ఆదుకుంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Backward areas కు కొంచెం emphasis యిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—మంత్రిగారు జవాబు చెబుతూ ఇది Electricity Board ది అన్నారు; ప్రతి తడవ ఇది జ్ఞాపకం చేస్తారు—'దొంగలున్నారు జాగ్రత్త' అని రైల్వే స్టేషన్సులో చెప్పినట్టుగా—ఇది Electricity Board ది అని చెబుతుంటారు. అంటే అది మనం ముట్టుకొనుటకు అధికారం లేదా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—అక్కడనుంచి వచ్చిన information చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసలు ఆ బోర్డుమీద మనకు హక్కు ఉన్నదా, లేదా? ఉన్నదని నా అభిప్రాయం. ఉన్నదని వప్పుకుంటున్నారు. కాని మంత్రిగారి సమాధానం ఆ విధంగా చెబితే ఆ బోర్డువారు తమకే అధికారం ఉన్నదని assume చేస్తారు. కాబట్టి అది mention చేయవద్దని చెబుతున్నాను.

*Sri K. Brahmananda Reddy*:— This is primarily a matter for the Electricity Board. That is why we send it to the Board and get the information. Therefore we say the matter relates to the Electricity Board మీరు క్వశ్చన్ వేస్తే దానిని Electricity Board కు పంపిస్తాము. The matter relates to the Board.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):—"The matter relates to the Board"—అంటే గోపాలకృష్ణయ్యగారు చెప్పిన అపార్థం వస్తుంది. బోర్డుకు responsibility లేదు—మా లెజిస్లేచరుకు వచ్చి జవాబు చెప్పడానికి The Minister is reponsible. Board of Revenueకి statutoryగా పవర్ ఉన్నప్పటికీ గవర్నమెంటు ఎలాగైతే responsibilityతీసుకుంటారో, Electricity Board ది కూడ answer చేయడానికి గవర్నమెంటుదే రెస్పాన్సిబిలిటీ. కాబట్టి answer లో—it relates to the Board అంటె అపార్థం అయి, Officers కు, సెక్రెటేరియట్ కు కూడ—ఇది మనం చెప్పవలసినది కాదు, అయినా ధర్మార్థం చెబుతున్నాము అనే భావం వస్తుంది. అందువల్ల మంత్రిగారు అది కరెక్ట్ చేయించవలసి వస్తుందని మా కోరిక.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—నాకుకూడ తెలియదు, కనుక్కుంటాను—ఎందుకు చెబుతున్నారో.

*Sri D. Seetharamiah (Madanapalli)*:—When the question of finalisation of the electricity schemes came up the Chief Minister advised the Congress Members to send him petitions or representations without giving such information to the Opposition Members Are we to get the benefit by this sort of work, Sir?

*Sri K. Brahmananda Reddy*:—I have not given any instructions to the Congress Members or any member or even any public. Any friend is entitled to represent to the Government about extension of electricity. There is no harm. He also can give. If he gives it to-day I will take it and he can encourage other friends also. Whether it should be done is a different matter depending upon money, etc.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్):—1966-67 సం॥లో మొత్తం ఎన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వాలని ప్రభుత్వం ఉద్దేశించింది? స్కీమ్సు finalise అయినవా? Finalisation బోర్డు చేస్తుందా, గవర్నమెంటు చేస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఫైనాన్సు మినిస్టరుగారి స్పీచ్‌లో చెప్పారు—1966-67 లో 700 గ్రామాలు చెయాలని చెప్పారు. ఇంకా additional గా చెయడం వీలుందా, లేదా. అనేది ప్రభుత్వం ఆలోచిస్తుందిగాని ఈ స్కీము తీసుకోవాలని చెప్పడం కష్టం. General గా కొన్ని priorities చూస్తారు.—Backward areas గురించి ఆలోచించడం, ఏ district suffer కాకుండా చూడటం, population బట్టి ఇదివరకు ఉన్న electricity ని బట్టి ఈ considerations బట్టి– they will consider the schemes

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు):— ఇప్పుడున్న ఆహరకొరత దృష్ట్యా విద్యుచ్ఛక్తి ఇచ్చేటప్పుడు వీధి దీపాలు విడిచిపెట్టి అగ్రికల్చరల్ పర్పసెస్‌కే ముఖ్యంగా ఉపయోగించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అగ్రికల్చరల్ పర్పసెస్ మీదనే emphasis. Incidental గావిధి దీపాలు ఇవ్వవచ్చును—తప్పలేదు.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—ముఖ్య మంత్రిగారు చెప్పిన దానిలో Drought affected areas కు preference ఇస్తున్నట్లు తెలుస్తోంది. వారికి నా అభివందనాలు. నేను కోరేది drought affected areas లో well to well దానికి ఒక మినిమమ్ పెట్టుకున్నారు. అది feasible కాదని యివ్వకుండా పోతున్నారు. అది exempt చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అవన్నీ బోర్డువారు చూస్తారు.

## SUPPLY OF ELECTRICITY TO VILLAGES IN PAKALA SAMITHI, WARANGAL DISTRICT.

843—

*1137 Q.—*Sri R. Narasimha Ramaiah* [*Put by Sri B. Nagabhushana Rao (Warangal)*]:—Will hon. the Chief Minister be pleased to state:

(a) the number and names of the villages in Parkala Samithi. Warangal district which have been surveyed so far for the purpose of supply of electricity; and

(b) when the works will be taken up?

*Sri K Brahmananda Reddy*:—The matter relates to the Andhra Pradesh State Electricity Board. As ascertained from them the reply is as follows.

(a)

1. Venkatapuram.
2. Peddakondapaka.
3. Mylaram.
4. Ramareddypalle.
5. Hussainpalle..
6. Aliyabad.
7. Govindapuram, hamlet of Peddakondapaka.

(b) The above villages will be considered for electrification in IV Plan period depending on the availability of funds.

### Supply of Electricity to wells in Cuddapah district.

844—

*655 Q.—*Sri K. Mara Reddy (Rajampet)*:—Will the hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware that there are more than ten applications for the supply of Electricity for the wells at Mannur, Rajampeta taluk, Cuddapah district awaiting consideration for more than four years; and

(b) the reasons for the delay?

*Sri K. Brahmananda Reddy*:—The matter relates to Andhra Pradesh State Electricity Board. (a) No applications are pending for more than 4 years.

(b) Does not arise.

Mannur village in Rajampet taluk of Cuddapah district has an existing distribution energised on 20th April 1958 and 39 applications have been received for the supply of electricity to wells of Mannur village since the date of energisation up to date. Out of the 39 applications, 28 applications have already been disposed of. The remaining 11 applications which are still pending are reported to have been received after August 1965. These 11 applications cannot therefore be taken as pending for more than four years. The Chief Engineer, Electricity Board has reported in this connection that these pending applications

require extension of lines and additional transformers and that sanction of electricity will be accorded to the above wells if the schemes are found in order.

శ్రీ కె. మారారెడ్డి:—అధ్యక్షా, అప్లికేషన్ నేను పర్సనల్‌గా వెళ్లి ఇచ్చాను. చుట్టూ ఎలక్ట్రిసిటీ వచ్చింది అక్కడ పది వెల్స్‌కు మాత్రం ఇవ్వలేదు. కొద్దిగా దూరం మాత్రమే ఉన్నది. అది కన్సిడర్ చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—చేస్తారు.

EXTENSION OF BENEFIT OF PAY SCALES RECOMMENDED BY THE TWO MAN COMMITTEE.

845—

*2207 Q.—*Sri P. Ramachandra Reddy (Sangareddy)*:—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether it is a fact that Government is considering to extend the benefit of pay scales recommended by the Two Man Committee to the employees appointed after 1st November 958;

(b) whether it is also a fact that the Government is considering to extend the benefit of revised pay scales to persons who were promoted to higher categories after 1st November 1961; and if so, when the orders are going to be issued in this regard?

*The Minister for Finance (Dr. M. Chenna Reddy)*:—(a) The question put-up by the hon. Member is not clear. It is presumed that reference is to recommendations made in paragraphs 12 and 13 of the Two Man Committee Report. If so, the position is clarified as follows:—

(*b*) In G.O. Ms. No. 54, Finance (P.C.), dated 24th February 1964 orders have already been issued, accepting the recommendations of the Two Man Committee with effect from 1st January 1964. In G.O. Ms. No. 216, dated 16th August 1965, the recommendations as contained in paragraphs (12) and (13) of the "Two Man Committee's Report" have been extended to persons appointed or promoted to the posts in question during 1st November 1958 and 31st October 1961, and also in respect of direct recruits and appointees by transfer during 1st November 1958 and 31st October 1961 subject to the condition that they continue to hold the respective posts on 1st January 1964. No such proposals are under consideration of Government.

*Sri P. Ramachandra Reddy*:—In this Two-Man Committee if the emoluments are not going to be given, will it be considered at the time of fixation of pay without arrears? Are such things under consideration of the Government?

*Dr M. Chenna Reddy*:—As I have said, the question of giving allowance or the concession for the people who have been appointed during the period mentioned have been accepted by the Government.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—అధ్యక్షా, 58, 61 మధ్యమాత్రమే ఎపాయింట్ అయినవారికి యీ కన్‌సెషన్ ఇస్తాము అని చెప్పారు. దానిలో ఉన్న ప్రత్యేకత ఏమిటి? 58 కి పూర్వమే ఆంధ్ర స్టేటులో లేట్ ప్రమోషన్ వచ్చినవారు, అసలు రాకుండా ఉన్నవారు చాలా మంది ఉన్నారు. 61 తర్వాత వచ్చినవారు కూడ ఉన్నారు 61 వరకు అని ఒక డేట్ ఫిక్స్ చేయవలసిన అవసరం ఏమి ఉన్నది? దానిని 64 వరకు కూడ ఎందుకు ఎక్‌స్టెండ్ చేయకూడదు? 58-61 మధ్య యీ పీరియడ్‌లో ప్రమోషన్ వచ్చినవారికే ఇది వర్తింపజేస్తాము, యీ బెనిఫిట్స్ వస్తాయని చెప్పటానికి కారణం ఏమిటి? మిగిలినవారి విషయం ఎందువల్ల కన్‌సిడర్ చేయలేదు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— ఇది చాలా సింపుల్, క్లియర్ విషయం. 1-11-61 తర్వాత ఉండేవంతా టు మేన్ కమిటీ రిపోర్టులో కవర్ అయినది. 1-11-58 కు పూర్వం ఉండేది పే కమిటీవారి రికమెండేషన్స్ ద్వారా అమలు అయినది. ఈ మధ్యన—యీగేప్ పీరియడ్ కాలేదు. Among other things, recommended that the benefit of the increase in pay recommended by the Two-Man Committee in paragraphs 12 and 13 of the Report be extended for the persons appointed or promoted to the posts in question during 1st November 1958 and 31st October 1961.
ఈ రికమెండేషన్స్ ఆఫ్ ది సాఫ్ కౌన్సిల్ ఆఫ్ సెక్రటేరియట్—వీటిని గవర్నమెంట్ కంప్లీటుగా యాక్సెప్ట్ చేసింది. కాబట్టి అంతకు పూర్వం ఉన్నవారు గాని, తర్వాత ఉన్నవారుకాని, డిస్క్రిమినేట్ కాదు. They have already been covered.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు:—తెలంగాణా ఏరియాలో 1958 కి పూర్వము ఉన్న ఎక్కువమంది తెలుగు పండిట్స్ గ్రాడ్యుయెట్స్‌కు యీ జి. ఒ. అనువర్తించటంలేదు. పే ఫిక్సేషన్ కాలేదు. ఈ జి. ఒ. మీకు అనువర్తించబంలేదని, వారి కాగితాలు తిరగకొట్టబడినవి. స్పెసిఫిక్ కేసులు కావాలంటే అందజేస్తాము. 58 కి పూర్వం ఉన్నవారి సంగతి ఏమిటి? ఈ జి. ఒ. కవర్ అవుతుందా? కాదా? దానివల్ల ఎడ్వాన్‌టేజ్ లేనివారి పరిస్థితి ఏమిటి?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—1-11-58 కి పూర్వం ఉన్నవారి పైన కాదు. అది మాత్రం క్లియర్. అది యీ జి. ఒ. కాదు. కాని పే కమిటీవల్ల వారికి దొరికే ఎడ్వాంటేజెస్ దొరుకుతున్నాయి. ఆవేకాకుండా,

గౌ. సభ్యులు ఏవైనా స్పెసిఫిక్ కేసెస్ ఉంటే, అవి మా దృష్టికి తెస్తే, వాటి నేచర్ ఏమిటో, ఎక్కడ డిఫికల్టి ఉన్నదో, నేను పరిశీలింపజేయటానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు):—ఈ టు మేన్ కమిటీ విచారించే పరిస్థితిలో అక్కడ రెండు కండిషన్స్ ఇంపోజ్ చేశారు. ఒకటి—1-11-58 కి పూర్వము సర్వీసులో ఉండాలి; 1-11 61 పూర్వము సర్వీసులో ఉండాలి. అది ఉండటమేగాక, రెండు కండిషన్స్ ఇంపోజ్ చేశారు. వారు ఒకటే కేటగిరిలో ఉండాలి. ఈ రెండు క్వాలిఫికేషన్స్ ఉన్నటువంటివారికే యీ బెనిఫిట్స్ వచ్చాయి. వాటిలో ఒక క్వాలిఫికేషన్ ఉండి, ఒకటి లేకపోయినా, యీ బెనిఫిట్ రావటంలేదు. వారు అధికంగా సర్వీసులో ఉన్నప్పటికి, వారు ఒకటే కేటగిరిలో లేరు అనేదానివల్ల మళ్లీ కొత్త ఎనామలీ ఏర్పడింది. దీనివల్ల తెలంగాణాలో ఉన్న యు. డి. సి. కి యీ బెనిఫిట్ వల్ల 173 రు. వస్తున్నది. ఆంధ్రలో ఉన్నవారికి దీనివల్ల 150 రు. వస్తున్నది. కాబట్టి యీ బెనిఫిట్ ఎక్స్టెండ్ చేయటానికి యీ రెండు క్వాలిఫికేషన్స్‌లో ఏ ఒకటి ఉన్నా అమలుజరగటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఈ విధంగా ఏర్పడిన కొత్త ఎనామలీని రద్దు చేయటానికి చూస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—నేను ఇదివరకే మనవిచేశాను. 1-11-58—31-10-61 మధ్యన ఉన్నవారు, స్టాఫ్ కౌన్సిల్స్ చేసిన రికమెండేషన్స్ బట్టి కవర్ కాకుండా ఉంటే అ జి. ఒ లో ఉన్న స్పెసిఫిక్ భాగం కూడ నేను మనవి చేస్తాను.

"In the Departments of the Secretariat, Andhra employees working as Lower Division Clerks, Typists and Steno-Typists before 1st November 1958 and promoted to the posts of Upper Division Clerks, now Assistants during the period from 1st November 1958 and 31st October 1961 and worked as such on 1st January 1964 shall be allowed the benefit of increase in pay and the Secretariat allowance of Rs. 20 per month mentioned in paragraph 12 of the Report". All these difficulties have been removed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—వారు అన్నీ కవరప్ అయినవి అంటున్నారు. ఇపుడు కేటగిరిస్ మెన్షన్ చేశారు. ఈ జి. ఒ. ఎల్. డి. సి. టైపిస్ట్స్, స్టెనోగ్రాఫర్స్‌కు కూడ అప్లయి అవుతుంది అన్నారు కాని ఫైనాన్స్ డిపార్ట్‌మెంటులో, జి. ఎ. డి. లో, పబ్లిక్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో, లెజిస్లేచర్ డిపార్ట్‌మెంట్‌లో యీ ఎల్. డి. సిలకు, టైపిస్టులకు, స్టెనోగ్రాఫర్స్‌కు ఇది అనువర్తించటంలేదని ఎకౌంటెంట్ జనరల్ రెఫ్యూజ్ చేశారు. అసలు వీరిని రెగ్యులరైజ్ చేయలేదు ఎక్కడైనా అయి ఉంటే, రూల్సు ప్రకారం చెల్లదు కనుక, ఇది డిస్అలౌ చేస్తున్నాను అని చెప్పారు. ఆ అనామలీ ఎందుకు వచ్చింది? అది రెక్టిఫై చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఇపుడు ఎల్. డి. సి, టైపిస్ట్. /స్టెనోగ్రాఫర్ ప్రమోటెడ్ టు యు. డి. సి. గురించిచెప్పాను.

In clause (*b*) of this G.O. there is also a category in the offices of the Heads of Departments, Andhra employees working prior to 1st November 1958 as Lower Division Clerks, Typists and Steno-Typists promoted as Upper Division Clerks and the Upper Division Clerks promoted as Superintendents during the period from 1st November 1958 to 31st October 1961 and worked as such on 1st January 1964 shall be allowed the benefit of increase in pay recommended in paragraph 13..................

యీ విధంగా ఇది కూడ కవర్ అయినది. ఈ రెండూ కవర్ కాకుండా ఏదైన— గౌరవసభ్యులు చెప్పినట్లు మిగిలింది ఏదైనా ఉంటే— వాటిని నాకు పంపిస్తే పరిశీలన చేయుటానికి సిద్ధంగా ఉన్నాను.

*Sri Ramachandra Rao Deshpande*:—Under the Nagarjunasagar Project, there are some half a dozen or a dozen Upper Division Clerks and Lower Division Clerks who have not been so far confirmed at all. Will they also be covered under this and if so, will the Government take action?

*Dr. M. Chenna Reddy* —That all depends upon when they were appointed; what kind of category; why they were not made permanent. It is very difficult to say like this. If the hon. Member desires he can certainly pass it on to me.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఎనామలీస్ తొలగించాలనే ఉద్దేశ్యంతో టు మేన్ కమిటీ వేయబడింది టు మేన్ కమిటీ వేసిన తర్వాత, పే కమిటీ వచ్చిన తర్వాత, ఎనామలీస్ ఇన్‌కన్‌సిస్టెన్సీస్ ఎక్కువ అయినవి. దాని కోసం వేయబడింది. కొన్ని పర్టిక్యులర్ సిట్యుయేషన్స్, కొన్ని స్పెషల్ కేసెస్ అబ్‌సర్వ్ చేయబడినవి. చేసి 1961 మొదలు 64 వరకు- అని అనేదాని వరకు వచ్చారు. చాలా ఎనామలీస్, ఇరెగ్యులారిటీస్ ఉన్నప్పుడు- అవి పరిష్కారం చేయుటానికి గవర్నమెంట్ పూనుకొన్నప్పుడు - 1961 వరకే ఎందుకు, 1961 తర్వాత వారి విషయం కూడ ఎందుకు ఆలోచించకూడదు? 1964, 1965 వరకు ఎందువల్ల కన్‌సిడర్ చేయలేదు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— 61 తర్వాత ఉన్నది కవర్ అయిపోయింది. ఈ గేప్ పీరియడ్‌లో ఉన్నవారికి, పే కమిటీ రికమెండేషన్స్ వల్ల ఎనామలీస్ ఉండిపోతే, దానిని కవరప్ చేసినారు. పేకమిటీ రికమెండేషన్స్‌వల్ల వచ్చిన ఎనామలీస్ తీసివేయటానికే యీ టు మేన్ కమిటీ ఎగ్జామిన్ చేసింది. దాని తర్వాత కూడ కొన్ని ఎనామలీస్, టు మేన్ కమిటీవారు కవర్ చేయని కేటగిరీస్ కొన్ని గవర్నమెంట్ దృష్టికి వచ్చాయి అప్పుడప్పుడు, ఆ కన్‌సర్న్డ్ డిపార్ట్‌మెంట్స్ తెచ్చినారు వాటన్నింటిని సరిదిద్దుకోటానికి అవసరమైన

ఎడిషనల్ ఫైనాన్స్ ఎసిస్టెన్స్ ఇవ్వవలసి వచ్చినా ఇవ్వటం జరుగుతున్నది, ఈ మధ్య హవుస్‌లో రెండుమూడు పర్యాయాలు మెడికల్ డిపార్ట్‌మెంటు, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్‌కు సంబంధించి ఒక ప్రశ్న వచ్చినప్పుడు— డైరెక్టర్ ఆఫ పబ్లిక్‌హెల్తు కొన్ని కేటగిరిస్ గురించి పంపించకుండా ఉంటే జరిగినదిగాని, లేకపోతే ఫైనాన్స్ డిపార్టుమేంట్‌వారు ఒప్పుకొంటున్నారు అనే మాట కూడ చెప్పబడింది. Anomalies are all being removed·

శ్రీ తేన్నేటి విశ్వనాథం:— "Heads of the Department" పంపిస్తేనే One man committee గాని Two man committee గాని చూస్తున్నారు. ఏదో కారణం చేత Head of the Department పంపక పోతే వాళ్ళకు 58 దగ్గరనుంచి కూడకొంత వరకు uncovered గా ఉండి పోతున్నాయి. అందుచేత ఏ categories కు అయితే grievence ఉన్నదో వాళ్ళు direct గానే ఈ కమిషన్ కు apply చేసుకొనే facility యివ్వవలసిందని, యిస్తారా అని అడుగు తున్నాను.

డాక్టర్ ఎం· చెన్నారెడ్డి:- ఇప్పుడు ఆ Two man committee లేదు. అది అయిపోయింది. Report submit చేసినారు దానిపైన action తీసుకొన్నాము. గౌరవ సభ్యులు విశ్వనాథం గారు తెలవిచ్చిన దానిలో కొంత యదార్థం ఉన్నది· House లో మా దృష్టికి ఒక డిపార్టు మెంటు వచ్చినది. Director of Public Health కొన్ని categories cover చేయకుండా పంపించినందువల్ల యిబ్బంది కలుగుతున్నదని గౌరవసభ్యులు కొందరు ప్రశ్నోత్తరాల సమయంలో తెచ్చినారు. Finance Department కూడ ఆ Departmental heads కు తొందరగా expedite చేయమని వ్రాసినారు అదీ కాకుండా ఆ Department లో ఉండే employees ఒకరు యిద్దరు categories తప్ప యింకా ఎక్కడా లేదు అనే impression గవర్నమెంటుకు ఉన్నది· అటువంటి categories ఏమైన ఉంటే తప్పకుండా చూస్తాము.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు:— Small Scale Industries Corporation లోకి చాలమంది గవర్నమెంటు employees ను పంపిచారు వాళ్ళకు అసలు ఈ G. O. ను అనువర్తించలేదు· వాళ్ళకు D·A· ఏ సంబంధమైనది అనువర్తించడంలేదు· అటువంటిది ఏదైన notice తీసుకువస్తే విచారణ చేస్తాము అని చెపుతున్నారు· అది ఏదైన చెయగలుగుతారా ?

శ్రీ డాక్టర్ ఎం· చెన్నారెడ్డి:— Small Scale Corporation కు అక్కడ Deputation Allowance దొరుకుతుంది· city లో ఉండి-యిక్కడ ఉన్న మిగతా గవర్నమెంటు employees కన్న అదనంగా దొరకడానికి వాళ్ళు ప్రయత్నం చేసుకొని పోతున్నారు·

They are not at all at a disadvantage.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:— ఇంకో supplementary allow చేయకపోతే మేము follow up అయ్యేది ఎలా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— దానికోసమే యిన్ని supplementaries allow అయినాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇది చాలముఖ్యమైనది.

*Mr. Deputy Speaker*:—There will be no end to this.

*Sri Vavilala Gopalakrishnayya*:—There will be no end for anomalies. Please allow me. There is an important thing.

*Mr. Deputy Speaker*:—The other questions will have to be left over.

*Sri Vavilala Gopalakrishnayya*:—Let them be left over.

*Mr. Deputy Speaker*:—Somebody may be interested in some questions. I cannot allow supplementaries indefinitely.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— వారు చెప్పేది ఏమిటంటే- ఒక supplementary వేసి నప్పుడు ఆ మనిషికి మీరు మరొక chance యిస్తే follow up కావడానికి వీలు అవుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఒకటి వేయరు. ఒకసారే రెండు వేస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— వారు రెండిటిలో ఏదైన వదలివేశారు అను కోండి. Supplementary వేసిన వారికి follow up చేయడానికి వీలు లేక పోతే question యొక్క లాభం పోతుందని అందులో ఉన్న point అది మీరు గమనించాలి.

*Mr. Deputy Speaker*:—All right. Come along.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- 1961 వ సంవత్సరంలో ఒక G. O. issue చేశారు. అది బ్రహ్మానందరెడ్డి గారికి కూడ జ్ఞాపకం ఉన్నది. వారు Finance Minister గారు యిచ్చారు. ఆ G. O. ఏమి చేశారు. Stenographers, ఈ categories వాళ్ళను option తీసుకోమన్నారు. దాని వెంటనే ఒక memo. వచ్చినది. option కు time అయిపోయింది. కనుక మీరు ఎవరు option తీసుకో కూడదు అని, దానివల్ల ముఖ్యంగా Legislature Department కు పూర్తిగా నష్టం జరిగింది. అది అడిగితే మళ్ళీ ఆలోచిస్తున్నాము అన్నారు. వారు 61 నుంచి 64 వరకు వచ్చిన మార్పులను గ్రహించాము అంటున్నారు. అది కాదు ఈ categories లో stenographers కు L. D. Cs. కు promote అయి నారు వాళ్ళకు category పోతుంది. దానిలోనే ఉన్నారా ఏమి యివ్వడం లేదు. కనుక వాళ్ళకు యిచ్చేటట్లుగా promotion యిచ్చేటట్టుగా రెండిటికి కూడ

మా ఉద్దేశ్యం అని చెపుతున్నారు. Implementation లో Accountant General object చేస్తున్నాడు. దీనికి ఏమిదారి, చూపిస్తారు అని అడుగుతున్నాను. కమిటి వేయమని కోరిక కాదు. ఈ anomalies ఏమి లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. Regularise కాని వాళ్ళకు ఇందాకనే చెప్పారు. అది regulate కాకుండా ఉన్నది. A. G. అభిప్రాయారు. Regulate కాకుండా 6, 7, ఏళ్ళు 8 ఏళ్ళు ఉన్నాయి. వీటి అన్నిటికి anomaly తీసివేసి we must do justice to all these people.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:– వీరు చెప్పిన దానిలో కూడ చాల anomalies కనబడుతున్నాయి. Assembly Department కు గాని మరే డిపార్టుమెంటుకు గాని వచ్చినాయి. వచ్చినటువంటివి అనేకం rectify చేయబడినాయి. ఇవి కాకుండా కూడ ఉన్నాయని అంటే concerned Departmental Heads గాని Departmental Heads కాకున్నా గవర్నమెంటుకు స్వయంగా వచ్చినా వాటిని examine చేస్తాము అని కూడ నేను చెప్పినాను. Assembly Department కు ఉన్నదో, మరోచోట ఉన్నదో specific case చెపితే examine చేస్తాము గాని ఎక్కడో వున్నాయి ఎన్నో Departments లో anomalies ఉన్నాయనే మాట యదార్థము కాదు. నాకు తెలిసినంతవరకు Public Health Department లో కొన్ని కేసులు House ముందుకు వచ్చినాయని మనవి చేశాను. ఇటువంటివి ఏమైనా ఉన్న గవర్నమెంటు తప్పకుండా consider చేస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య:– Forest Watchers గా వున్నవారు Two man committee క్రింద వచ్చారా లేదా? వారి జీతం రు 33–50 Forest Watchers కు యింతవరకు జీతం పెరగలేదు Two man committee perview క్రింద వచ్చినదో లేదో గాని వారి స్థితి చాల అధ్వాన్నంగా వున్నది. అదే విధంగా Forest Department లో clerks, U. D. clerk, tour clerk, head clerk promotion of the Superintendent వచ్చేటప్పటికి tour clerk కు యిస్తున్నారు head clerk కు యివ్వడం లేదు ఈ anomaly set in అయింది. అదేవిధంగా Divisional Accountant, conservative office లో వుండే Accountant కు బేధాలు వచ్చినాయి. Work load చూస్తే Divisional Accountant కు ఎక్కువ వున్నది. Conservative office లో వుండే అతనికి తక్కువ వున్నది. Work load ను బట్టి చూసినా వ్యత్యాసం వచ్చినది. Pay ని బట్టి చూసినా వ్యత్యాసం వచ్చినది. ఇటువంటి anomalies ను set right చేయడానికి పూనుకొంటారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:– Forest Watchers గురించి ప్రత్యేకంగా budget speech లోనే ఆ విషయం నేను మనవి చేశాను. కొన్ని anomalies వున్నాయి. అవి rectify చేయబడుతుందనే మాట కూడ

చెప్పినాను. ఈ మధ్యన నా దృష్టికి వచ్చినది. Actual facts, ఎంత financial commitment అవుతుంది అనేది పరిశీలన జరుగుతోంది. Budget speech లో ఒక పేరాలో ఈ విషయం నేను మనవి చేశాను. అది గవర్నమెంటు దృష్టిలో వున్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- అసలు anomalies వున్నాయి. Pay Committee వాటిని యింకా పెంచింది. Two man committee పూర్తిగా పరిష్కారం చేయలేదు. ఇంకా క్రొత్త సమస్యలు తెచ్చిపెట్టింది. ఇది వున్నటువంటి పరిస్థితి. Two man committee rule అయి పోయింది. ఇప్పుడు Two man committee లేదు Anomalies; inconsistencies యివన్నీ కొన్ని ఉన్నాయి. వాటిని ప్రభుత్వానికి individuals వ్రాసుకోడానికి వీలు వున్నదో లేదో నాకు అంత బాగా తెలియదు. కాని వీటిని విచారణ చేయడానికి ప్రభుత్వం మళ్ళీ Two man committee యో, Three man committee యో ఒక organization ను set up చేయవలసిన అవసరం వున్నది. Survey Department వున్నది. దానిలో anomalies యింకా అట్లాగే ఉన్నాయి. P. W. D. లో కొన్ని categories కు అట్లాగే వున్నాయి. పూర్తిగా యివేవీ పరిష్కారం కాలేదనే విషయం స్పష్టం అది కాకుండా 1958 కి పూర్వం జరిగిన అన్యాయాన్ని ఎందువల్ల rectify చేయడానికి ప్రయత్నం చేయకూడదు. 1961 మొదలు 1964 వరకు దీనివల్ల ఏర్పడిన సమస్యలు, అంతకు ముందు 58 నుంచి పేరుకొన్న సమస్యలు ఉంటే అంతవరకు పోగలమా, State పుట్టినప్పటి నుంచి పోగలమా అనేది మరోక విషయం. ఆ కమిటీకి యిది fix చేశారు అనుకోండి. తరువాత యివన్నీ culmination point క్రింద reach అయినాయి. అందువల్ల వీటన్నిటిని తిరిగి ఆలోచించడానికి ఇదివరకు Two man committee వేశారు ఇప్పుడు అలాంటిదే మరో similar commission appoint చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- Anomalies అన్నీ Departmental Heads ద్వారా వస్తె చాల వరకు rectify చేయబడతాయని యిదివరకే మనవి చేశాను. ఇంకేమైన ఉన్నాయని చెప్పినప్పుడు కూడ నేను మనవి చేశాను. కొన్ని ఉన్నాయిగాని మళ్ళీ ప్రత్యేకమైన కమిటి పెట్టుకొనేంత volume గా మాత్రం లేవు. Department నుంచి వచ్చినటువంటివి ప్రభుత్వం తప్పకుండా routine గా యిప్పుడు ఉండే మెషినరీతో solve చేయడానికి సాధ్యం అవుతుందనే మా అభిప్రాయం.

### Revision of Government's Securities Manual.

846—

*1939 Q.—Sri S. Vemayya (Buchireddipalem):—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether the Government is aware of the fact that the Government Securities Manual is out dated and requires revision; and

(b) if answer to clause (a) is in affirmative, the steps that have been taken to revise the same?

*Dr M Chenna Reddy*:—(a) The Government Securities Manual continues to remain in force and is applicable to all Government securities. Periodical revisions are, of course, necessary.

(b) The Manual is a Central Government publication. It is understood that the manual is currently being amended so as to incorporate various provisions relating to Ten Year Treasury Savings Deposit Certificates, Gold Bonds, etc.

శ్రీ ఎస్. వేమయ్య.—ఇప్పుడు treasuries లో చూచినట్లయితే అవి amend కాకుండా అట్లాగే ఉన్నాయి. పుస్తకాలు up to date గా ఎప్పుడు amend అవుతాయి ? చాల చిక్కులకు లోను అవుతున్నారు. మంత్రిగారు మొదటి భాగానికి periodical revision అని చెపుతున్నారు. periodical revision జరుగుతున్నది. అది effect లోకి రావడంలేదు. అక్కడి పాతవాటితోనే బాధపడుతున్నారు. ఇది చూచి ఏమైన సరి చేస్తారా ?

*Dr. M. Chenna Reddy*:—It was first published in 1918..... It was again published in 1938. Since 1938 three editions have been over. Since 1938 there were several forms of publication.

తరువాత వారు ఎక్కడో యిబ్బంది అవుతుంది అంటున్నారు. అది ఎక్కడోగాని, యిది సామాన్యంగా District Treasury Officers Sub-Treasury officer transactions లో వారు దృష్టి ముందుకు పెట్టుకొని చేస్తూ వుండేటటువంటి పని. public కు available గా ఉన్నటు వంటి పుస్తకం అయినా యిది సామాన్యంగా యిటువంటి చోట్ల అవుతుంది. ఎక్కడో యిబ్బంది అవుతుంది, లేకపోతది, అవడంలేదు అని చెప్పేమాట సరైనది కాదు. రెండవది, ఇప్పుడు immediate గా gold bonds, ten years securities వచ్చిన తరువాత Reserve Bank వారు తిరిగి finalise చేస్తున్నారు. తొందరలోనే యింకో publication వస్తుంది.

శ్రీ ఎస్. వేమయ్య.—చాల ముఖ్యం, విలువైనది. ఇది up to date గా ఉండాలి. Slips అని చెప్పారు. Slips వరుసగా పెట్టి amendment కు amendment, amendment కు amendment యిస్తూపోతే

దానిని త్రిప్పికోడానికి కష్టంగా ఉన్నది. పని సౌలభ్యానికి అన్ని విధాల యిబ్బందిగా ఉన్నది. అది up to date గా ప్రకటించడానికి ఎందుకు ప్రయత్నించకూడదు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఇది ఎవరికో సౌలభ్యం, త్రిప్పికొడానికి ఇబ్బంది ఎక్కడో బాధపడుతున్నట్లుగా గౌరవసభ్యులు అంటున్నారు వారికి సంబంధం ఈ District Treasury officers తో మాత్రం జరుగుతుంది. నేను మనవిచేశాను. Reserve Bank వారు మళ్లీ latest గా publish చేస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఇప్పుడు మంత్రిగారు ఒక విషయం చెప్పారు. గోల్డు బాండ్స్ వచ్చిన తరువాత, సెక్యూరిటీలకు సంబంధించి యిప్పుడు దీని అవసరం ఎక్కువగా వున్నది. అందువలన ప్రభుత్వం త్వరగా తయారు చేస్తుంది అన్నారు. గోల్డు బాండ్స్‌కు సంబంధించి ఆ లెక్కలు అవన్నీ అయిపోయిన తరువాత వారు దీనిని తయారుచేస్తే ఎవరికి ఉపయోగకరంగా వుంటుంది దీనివలన ? ఇప్పుడు స్పెషల్ డ్రైవ్ తీసుకొని బంగారు విషయంలో చేస్తున్నారు; కలెక్టర్లద్వారా కరెక్టు చేయిస్తున్నారు; యిటువంటి వ్యవహారమంతా జరుగుతున్నది. ఈ సమయంలోనే దీని యొక్క ఉపయోగం చాలా ఎక్కువగా వున్నది. అందువలన త్వరగా తయారుచెయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఏదైనా కొత్త ఆర్డరు వచ్చినప్పుడల్లా దీనిని తిరిగి తిరిగి పబ్లిషు చేసుకుంటూ వెళ్ళడం కష్టం, అసాధ్యం. అయితే కన్సర్న్డు ఆఫీసర్సువద్ద తప్పకుండా యీ సర్క్యులర్సు వుంటాయి. వాటినిబట్టి వారు పనిచేస్తూ వుంటారు. ఇదంతా క్రోడీకరించి చేసే విషయం వారు ఇప్పుడుచూస్తున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—ఈ మాన్యువలు రివైజ్ చేసేటప్పుడు ఒకటి దృష్టిలో వుంచుకుంటారా ? అని అడుగుతున్నాను. అదేమిటో మనవి చేస్తాను. ఇప్పుడు గవర్నమెంటు సెక్యూరిటీస్‌లో చాలా డిపాజిట్సు జరుగుతున్నవి. ప్రైవేటు ఇండివిద్యువల్స్‌వి జరుగుతున్నవి. గవర్నమెంటుకు సంబంధించినవి జరుగుతున్నవి. అలాగే లైఫ్ ఇన్సూరెన్సు వారుకూడ గవర్నమెంటు సెక్యూరిటీస్ కొన్నారు. లాస్ట్‌ఇయర్ వారికి ఏడు లక్షలు నష్టం వచ్చిందని, ఆ నష్టాన్ని మేకప్ చేసుకొనడానికి వేరే ప్రావిజన్ తీసుకొన్నారు. అందువలన గవర్నమెంటు సెక్యూరిటీస్ ఫాల్ ఇన్‌వాల్యూ అయినప్పుడు రికూప్ చేయడానికిగాను ఒక ఇన్సూరెన్సు స్కీమును ప్రపోజ్ చేస్తుందా, ప్రభుత్వం గవర్నమెంటు సెక్యూరిటీస్ వాల్యూ పడిపోతుంది; ఆ డిఫరెన్సుకు కొంత ఇన్సూరెన్సు కావాలి.అందుకుగాను యీ విధంగా చేస్తారా ?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి.—ఇది చాలా సెపరేటుగా, ఇండిపెండెంటుగా ఆలోచించవలసిన విషయం. ఇప్పుడు మన ముందువున్నది మాన్యువల్ రివిజన్‌కు సంబంధించిన విషయం మాన్యువల్ పబ్లికేషన్

సెంట్రలు గవర్నమెంటువారు చూస్తున్నారు. అందువలన, జనరలుగా గవర్నమెంటు సెక్యూరిటీస్‌యొక్క వాల్యూ పడిపోయినప్పుడు ఆ డిఫరెన్స్‌కు సంబంధించి ఒక ఇన్స్యూరెన్సు స్కీము ప్రపోజుచేసే విషయం యీ ప్రశ్నలో యిప్పుడు చెప్పడం కష్టం.

DEPUTATION OF CANDIDATES ABROAD FOR TRAINING.

847—

*1780 (D) Q.—Sri *P. Shyamsunder Rao* (*Achanta*):—Will the hon. Minister for Finance be pleased to state:

(a) the number of candidates deputed to foreign countries like Russia, Czecoslovakia, etc., to undergo special training there to meet the requirements of the Large Scale Industries set up at Hyderabad in our State; and

(*b*) the industry-wise number of persons therein?

*Dr M. Chenna Reddy* —(a) and (*b*) Two candidates were deputed by the State Government to Germany and Netherlands and these two are from our State and the State Officers only.

శ్రీ పి. శ్యామసుందరరావు:— రష్యా సహాయంతోను, జెకొస్లోవేకియా సహాయంతోను యిక్కడ రెండు పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. నేను చాలా వివరంగా అడిగాను. రష్యా, జెకొస్లొవెకియా మొదలగు విదేశాలకు యెందరు అభ్యర్థులు పంపబడిరి. పరిశ్రమలవారిగా చెప్పవలసినదిగా కోరాను.

డాక్టరు ఎం చెన్నారెడ్డి:— ఇందులో ఒక విషయమున్నది. ఇక్కడ హెవీ ఎలక్ట్రికల్స్, సింథటిక్ డ్రగ్స్ వున్నవి. రష్యా, జెకొస్లోవేకియా దేశాల కొలాబొరేషన్‌తో సెంట్రల్ గవర్నమెంటు పబ్లికు సెక్టరులో ఏర్పాటు చేయబడినవాటికి సంబంధించి విదేశాలకు పంపబడేవారి విషయంలో స్టేట్ గవర్నమెంటు పర్‌వ్యూలో లేదు. ఎంప్లాయిమెంటు విషయంలో అక్కడ ఒక కమిటి వున్నది. ఆ విషయాలు వారు చూస్తారు తప్ప ఫారిన్‌కు ఇంజనీర్సును పంపడం మొదలైన విషయాలు స్టేట్ గవర్నమెంటుకు సంబంధంలేదు. ఇక్కడనుండి పంపబడినవారు యిద్దరు.

శ్రీ పి. శ్యామసుందరరావు:— ఇదివరకు ముఖ్యమంత్రిగారు యిదే ప్రశ్నకు జవాబు చెబుతూ,— విదేశాలకు పంపబడినవారు రాష్ట్రీయులా, యితర రాష్ట్రీయులా? అను ప్రశ్న వచ్చినప్పుడు—'వేరే ప్రశ్న గనుక వేస్తే నేను ఇన్‌ఫర్‌మేషన్ తెప్పిస్తాను అన్నారు. అందుచేత యిప్పుడు యీ ప్రశ్న వేయడం జరిగినది. ఎందుకంటే—మన రాష్ట్రంలో నెలకొల్పబడిన పరిశ్రమలలో పనిచేయడంకొరకు యితర దేశాలకు శిక్షణ నిమిత్తం ఎంత మంది యీ రాష్ట్రంవారు పంపబడినారు అనే విషయం యిక్కడ సభ్యులు

తెలుసుకోవడం చాలా అవసరం. ఆదే ప్రశ్న వేస్తే వారు అప్పుడు ప్రత్యేక ప్రశ్న వేయమన్నారు అందువలన తిరిగి ప్రత్యేక ప్రశ్నగా పంపడం జరిగినది. వారు చెబుతామన్నారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— ఇందులో Special training is given to meet the requirements of large-scale industries set up in Hyderabad in our State. అన్నారు మేము ఏమనుకున్నా మంటే—స్టేట్ గవర్నమెంటు ఏర్పాటుచేసే భారీ పరిశ్రమలకు సంబంధించి ఎంతమందిని పంపించారు అని అడుగుతున్నారని, సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించి పబ్లిక్ సెక్టర్‌లో ఏర్పాటు చేసేవారిలో అని స్పెసిఫిక్‌గా అడిగితే మేము ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకోవచ్చు. It will be more proper if this question is put in Parliament and the Central Minister is asked to reply.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— మంత్రిగారు యిచ్చిన సలహా బాగానే వుంది. పార్లమెంటులో అడగండి. వారు సమాధానముచెబుతారు అన్నారు. ఇక్కడనుండి మేము పార్లమెంటుకు కొశ్చిన్‌స్ పంపించ లేముగదా. ఇవన్నీ మన హెడ్ క్వార్టర్సులో ఏర్పాటు కాబడినటువంటివి. ఎంప్లాయిమెంటుకు సంబంధించి కమిటీవున్నది. మన అఫీసర్సు కూర్చుంటారు అన్నారు. అయినప్పటికికూడా మనకు చాలా అన్యాయం యీ విషయంలో జరుగుతున్నది కాన్‌స్టేంట్‌గా కంప్లెయింట్స్ వస్తూనే వున్నవి. ముఖ్యంగా ఫారిన్ శిక్షణ నిమిత్తం పంపించే విషయంలో మనవారిని పూర్తిగా ఓవర్‌లుక్ చేయడం జరుగుతున్నది. ఆ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకొచ్చి కరెక్టు చేయమని అడిగితే 'అబ్బెబ్బే మాకేమీ తెలియదు; మేము దూరంగా వున్నాం' అంటే ఈ విషయాలలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోడానికి శ్రద్ధగాలేదనే అభిప్రాయం కలుగుతుంది. మనం ఒక ఆఫీసరును కూడా డెప్యూట్ చేశాము. విషయాలన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవలసిన అవసరమున్నది. మన వారీని ఎందుకని పంపించిలేదు? ఇతరులను ఎందుకు పంపించారు? అందులోవున్న వ్యత్యాసమేమిటి? వారిని చూజ్ చేయడంలో వారికున్న ప్రత్యేకమైన కాల్విఫికేషన్స్ ఏమిటి? ఇవన్నీకూడా తెలుసుకోవలసిన అవసరమున్నది. ఇందువలన, యివాళకాకపోయిన, మన సెషన్ అయిపోయేలోగా అయినా, మన ఆర్థికమంత్రిగారు యీ విషయాలన్ని పరిశీలించి, ఒక స్టేటిమెంట్ హౌస్‌ముందు పెడితే ఉపయోగకరంగా వుంటుంది. ఈ మధ్య యిటువంటివి చాలా విషయాలు బయటకు వస్తున్నాయి. హెవీ ఎలక్ట్రికల్స్‌లో ఎవరో, అప్పాగారు ..ఆయన యీ స్టేట్ గవర్నమెంటును ఏమీ ఖాతరు చేస్తున్నట్లు లేదు. మాకు ఇన్‌ఫర్‌మేషన్ వస్తున్నది. నేను కూడా ఆ విషయాలు రైటో, రాంగో యింక వెరిఫై చేయలేదు. అందువలన ప్రభుత్వం ఆ వివరాలన్నీ తెప్పించి ఒక స్టేట్‌మెంట్ హౌస్‌ముందు పెట్టడం మంచిది. అందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— గౌరవ సభ్యులు తమ ప్రశ్నలో స్పెసిఫిక్‌గా ఫలానా వాటికి సంబంధించి అని అడిగివుంటే బాగుండేది. మేము సెంట్రల్ గవర్నమెంటువారు ఏర్పాటుచేసి ఇన్‌స్టిట్యూషన్స్‌లోను, పబ్లిక్ సెక్టర్‌లో ఏర్పడె ఇన్‌స్టిట్యూషన్సులోను యింటరెస్టు తీసుకోము అనే ఇంప్రెషన్ కలుగుతున్నట్లుగా వుంది. అటువంటి ఇంప్రెషన్ కలగడం చాలా పొరబాటు. అటువంటిదేమి లేదు. అక్కడ ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించి ఒక కమిటీ వున్నది. ఆ విషయాలు ఆ కమిటీముందుకు వస్తాయి. ఫారిన్‌కు పంపించడం అనే విషయం మాత్రం వారిముందుకు రాదు. ఒకవేళ వారు స్పెసిఫిక్‌గా కొశ్చెన్ అడిగితే ఇన్‌ఫర్‌మేషన్ ఏ విధంగా తెప్పించడానికి వీలు వుంటుందో ఆలోచిస్తాను. పార్లమెంటులో అడిగితే వస్తుంది బాగుంటుంది అని ఎందుకు అనడం జరిగిందంటె —అక్కడ మనవారు, ఆంధ్రులు, పెద్దలు వున్నారు, అందువలన ఆ విధంగా చెప్పాను. స్పెసిఫిక్‌గా అడిగితే నేను చెబుతాను.

శ్రీ పి. శ్యామసుందరరావు:—నేను షార్టు నోటీసు కొశ్చెన్ పంపుతాను. ఇన్‌ఫర్‌మేషన్ హైదరాబాద్ లెవల్‌లోనే కలెక్ట్ చేయడం కాబట్టి వారు వెంటనే సమాచారం తెప్పించి యీ సభలో పెట్టినట్లయితే బాగుంటుంది.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి:—మన స్టేట్‌లో ఇండస్ట్రీస్ కావాలని మనం కోరడమెందుకంటే, మనవారికి ఉద్యోగావకాశాలు ఎక్కువ కావాలని: అందువలన అందుకు భిన్నంగా జరగదని ప్రభుత్వం హామీ యిస్తుందా? ఇద్దరిని ట్రెయినింగ్ కొరకు పంపడం జరిగింది అన్నారు. వారి పేర్లు చెబుతారా?

శ్రీ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—స్టేట్‌లో ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించి హామీ తప్పకుండా యిస్తాము. మన ఆఫీసర్సు ఆ కమిటీలో చూస్తున్నారు. ఇక్కడ గౌరవ సభ్యులకు ఒక విషయంలో మిస్ అండర్ స్టాండింగ్ వున్నట్లుగా వుంది. స్టేటునుంచి పంపించిన ఇద్దరు ఆఫీసర్సులో ఒకరు మిస్టర్ జగన్మోహనరావు. వారు విశాఖపట్టణం టూల్ వర్క్‌షాపులో సూపరింటెండెంటుగా వున్నారు. రెండవ వారు మిస్టర్ నెల్లి, డిప్యూటీ డైరెక్టర్, ఇండస్ట్రీస్ హెడెక్వార్టర్సులో పని చేస్తున్నారు.

## Sri Venkateswara Paper and Straw Board Mills, Tirupathi.

**848—**

*697 (1976) *Q.—Sri A. P. Vajravelu Chetty* (*Put by Sri P. Rajagopala Naidu*):—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether the Government propose to dispose off the Sri Venkateswara Paper and Straw Board Mills, Tirupati, to any private party; and

(b) if so, on what terms and to whom?

*Dr. M. Chenna Reddy*:—(*a*) and (*b*) Government have issued orders, after calling for sealed tenders, for the sale of the Sri Venkateswara Paper and Straw Board Mills, Tirupati to Sri Y. S. Krishnaiah for a price of Rs. 3,36,755. According to the terms the party has to pay 10 per cent of the price within one month from the date of acceptance of offer. 30 per cent within six months from the date of payment of initial deposit and the balance within 12 months from the date of payment of initial deposit Another condition is that the Mill will be run at Tirupati itself.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు).—వెంకటేశ్వరా స్ట్రా మిల్స్ గురించి పబ్లిక్ క్యాపిటల్ ఎంత, ప్రయివేటు కాపిటల్ ఎంత? టెండర్స్ కాల్ ఫర్ చేయడానికి, ఒక పార్టీకి అమ్మడానికి నిర్ణయించటానికి ఆధారం ఏమిటి?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఇందులో పబ్లిక్, ప్రయివేటు అనే క్వశ్చను లేనేలేదు. ఇది ప్రయివేటు కన్సెరన్. 1948 లో పూర్వం మదరాసు స్టేటులో వున్నప్పుడు స్టేటు గవర్నమెంటువారు 2 1/2 లక్షల రూపాయలు స్టేట్ ఎయిడ్ ఇండస్ట్రీస్ ఆక్టు క్రింద యిచ్చారు. It is a private company But that was given assistance. Then it ran into difficulties. Therefore it went into liquidation and ultimately in October 1953 in the court auction 2·72 లక్షలకు ప్రభుత్వం కొన్నది. తమ ఇంటరెస్ట్స్ సేఫ్‌గార్డ్ చేసుకోడానికని. ఇందులోవున్న పొజిషన్ అది. అడిషనల్ సెక్యూరిటీస్ పెట్టడం అనే క్వశ్చనులేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవసంపల్లి).—మూడు లక్షలకు అమ్మాలని దీనిని వాల్యుయేషన్ చేసినది ఎవరు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—టెండర్స్ కాల్ ఫర్‌చేశారు. అప్పుడు వచ్చిన ఆఫర్స్ యాక్సెప్ట్ చేయడం జరిగింది.

శ్రీ డి. సీతారామయ్య.— ఈ ట్రాన్సాక్షనులో ప్రభుత్వానికి ఎంత నష్టం వచ్చిందో తెలియచేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—నష్టం రావడం అనేక్వశ్చనులేదు. 1948 లో రెండున్నర లక్షలలోను యివ్వబడింది. ఆ తరువాత డిఫికల్టీస్ వచ్చాయి. ఆక్షను అయింది. పూర్వపు మదరాసు స్టేటు వున్నప్పుడు ప్రభుత్వం కొన్నది. తమ ఇంటరెస్ట్స్ కాపాడుకోటానికి 2.72 లక్షలకు కొన్నది. తరువాత అమ్మడానికి ప్రయత్నంచేస్తే Messrs. Associated Business Corporation Ltd., Madras, have offered to purchase in 1959 for Rs. 5.0 lakhs. They have given an advance of Re. 1.0 lakh. ఆ తరువాత, వారు తిరిగిపోయారు. And that Re. 1·0 lakh has been forfeited in favour of the Government, తరువాత

మళ్లీ టెండరు పిలిచారు. ఇద్దరు వచ్చారు. ఒకరు రెండు లక్షల 925 రూలు, రెండవవారు రెండు లక్షల 766 రూ. లు. రెండు ఆఫర్సు వచ్చినప్పుడు ప్రత్యేకంగా లెటర్సు వ్రాశారు. The terms are as I read now. పది పర్సెంటు ఇమ్మీడియెట్‌గా కట్టాలి, 30 పర్సెంటు ఆరు నెలలలోపల కట్టాలి మిగతాది ఒక సంవత్సరంలోపల కట్టాలి. ఇతను పది పర్సెంటు కట్టేశాడు, కాని, రెండవది కట్టడం లేదు. ఇప్పుడు ఆ స్టేజిలోవుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:--1948 "లో ఇట్ రేన్ ఇంటు డిఫికల్టీస్" అన్నారు. కాని ఇట్ స్టార్టెడ్‌విత్ డిఫికలిస్ అసలు. అసలు అప్పు పుచ్చుకున్న వారెవరు, ఎందుకోసం యిచ్చారు? నష్టం ఏమీరాలేదంటున్నారు కాని యీ 13 ఏండ్ల వడ్డీ ఏమవుతుంది? వేరే ఇన్వెస్ట్‌మెంటుచేస్తే వడ్డీ వచ్చేది కదా. మధ్య మధ్య యీ జాప్యంచేస్తే వున్నగోడలు సైన్ బోర్డులుకూడపోయి యింకా డిటిరియొరేట్ అయిపోయి లక్ష రూపాయల ఆఫర్‌కూడ రాదు కదా? తొందరగా ఎందుచేత చేయించలేదు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:--ఇందులో డిలే క్వశ్చను లేదు. విశ్వనాథం గారు చెప్పినట్లుగా లెక్కవేస్తే 1948 లో 2·50 వేలు. ఆ తరువాత ఇంటరెస్ట్ కట్టాలి మనం. ఒక లక్షదొరికేసిండ, ఒకపార్టీ వెనుకకు పోవడంవల్ల. రెండవ పార్టీ 33 వేలు ఇచ్చేశారు దానితో ఒక లక్ష 33 వేలు అయింది. అదంతా తీసేస్తే there will be definitely some amount outstanding. It has expired in November 1965. దానికి ఇప్పుడు ఆఫర్ వుంది. వారికి టైము యిచ్చాము. అది నవంబరు 65 తో అయిపోయింది. ఆరు నెలల్లో కట్టవలసిన బాధ్యత వుంది. They have not done it. They have asked extension. The Government did not agree; and we are now considering what steps we should take, because we have forfeited this 10 percent and we have again called for tenders. Meanwhile, I may also inform the House that the department is also examining the possibility of running this industry by itself. The officers went there. I may also state that the suggestion they made involves huge amount. The Government thought that it may not be wise to invest so much amount by taking the industry and instead it could be disposed of.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:--పది పర్సెంటు ఒకసారి, 30 పర్సెంటు ఒకసారి మిగతాది ఇంకొకసారి కట్టాలని అనడంవల్లనే వారు కొంత కట్టి వెనుకకు పోవడం జరుగుతోంది. ఈ సారి అయినా టెండర్స్ కాల్‌ఫర్ చేసినప్పుడు మొత్తం డబ్బు ఒకేసారి కట్టాలనే కండిషన్ ఇంపోజ్ చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:--గౌరవ సభ్యులు చెప్పినట్లుగాచేస్తే ఆఫర్ యొక్క మొత్తం తగ్గవచ్చు. కేవలం యీ కండిషన్స్‌వల్లనే యిది అయి పోయింది అనుకోవడం సరైనది కాదేమో. 3 లక్షలకు బదులు ఒకటిన్నర లక్షలు అని ఆఫర్ రావచ్చు. ఇప్పుడు ఇది ఇన్ బిట్వీన్ స్ట్రయిక్ ఆఫ్ చేయా లనే స్టేజిలో ఆలోచన జరుగుతోంది. అప్పుడు గౌరవ సభ్యులు చెప్పినమాట కూడ దృష్టిలో తప్పకుండా పెట్టుకుంటాము.

శ్రీ పి. గున్నయ్య:--అధ్యక్షా, మీరు 15 అణాల అవకాశం అటు యిచ్చినా, ఒక్క అణా అవకాశమైనా మాకుకూడ యివ్వకపోతే మేము ముఖ్యమైన ప్రశ్నలుకూడ అడగలేక పోతున్నాము. దయవుంచి తాము అవ కాశమివ్వాలి. తరువాత, ముఖ్యంగా, మంత్రులు ప్రశ్నలకు జవాబులు ఇంగ్లీషులో చదువుతున్నారు, కనీసం ఉప ప్రశ్నలకు జవాబులైనా తెలుగులో చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: --గున్నయ్యగారు మంచి పర్టి నెంట్ పాయింట్ రెయిజ్ చేశారు. చెన్నారెడ్డిగారు చక్కటి తెలుగులో మాట్లాడు తారు, వారు ఇంగ్లీషులో మాట్లాడడానికి అలవాటుపడితే రేపోమాపో. అఫిషి యల్ లాంగ్వేజి బిల్లుకూడ తేబోతున్నాము.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:--మిత్రులు దేశపాండేగారు ఇంగ్లీషులో అడిగితే నేను వెంటనే ఇంగ్లీషులో చెప్పడం జరిగింది కాని ప్రతిపక్ష నాయకులు చెప్పి నట్లు నేనుకూడ చక్కటి తెలుగులో మాట్లాడజాలతాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు:--రెండున్నర లక్షల రూపాయలు యిచ్చాము. ఇంకా కొంతడబ్బువేసి మెషనరీ కొన్నారు. ఆ మెషీనరీ వాల్యూ యేషను ఎంత? ఇందాక ఒక పార్టీ 5 లక్షలవరకు యిచ్చి కండిషను పూర్తి చేసుకోలేక పారిపోయాడు అని చెప్పారు. అసలు ఆ మెషినరీ వాల్యూ ఎంత?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి;—మెషినరీ వాల్యుయేషన్ చాలా రెలిటివ్‌గా వుంటుంది. సర్కమస్టాన్సెస్‌నుబట్టి ఉత్సాహాన్ని బట్టి, కేవలం యీ మెష నరీకి ఎంత వాల్యూ అనేది కోర్టులో 2 లక్షల 75 వేలకు కొనడం జరిగింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు:—కోర్టు వేలంలో ఎవరూ రాకపోతే తక్కువకు కొనివుంటారు. కాని 2 లక్షల 50 వేల రూ. లు అప్పుయిచ్చాము అతను కొంత డబ్బు పెట్టాడు. మెషినరీ మొత్తం వాల్యుయేషన్ ఎంత? డిప్రిసియేషను చూచినప్పటికీకూడ ఆ మిల్లు ఎక్కువ పనిచేయలేదు అరుగు దల తీసేయడానికి, అదికూడ దృష్టిలో పెట్టుకొని వాల్యుయేషన్ ఎంత?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఇన్వెస్ట్‌మెంటును బట్టి, దానిమీద ఖర్చును బట్టి వాల్యుయేషన్ మారుతుంది. రెండు లక్షలు ఒకటి, రెండు లక్షల 97 వేలు ఒకటి, 3 లక్షల 33 వేలు ఒకటి యీ మూడు ఆఫర్స్ వచ్చాయి.

ఇంచుమించు యింతే వుంటుంది కాని స్పెసిఫిక్‌గా దేని వాల్యుయేషన్‌ఎంత ఏ మెషినరీలో ఎంత అనేది దొరకకపోవచ్చు, కాని ఇప్పుడున్న సమాచార ములో నికరమైన వాల్యుయేషను లేదు.

DISCONTINUANCE OF THE INTEREST ON THE LOANS.

849—

*780 (5496) Q—*Sri P. Shyamsunder Rao*:—Will the hon Minister for Finance be pleased to state·

(*a*) whether the Government propose to discontinue the collection of interest on the loans advanced for the construction of houses to the Handloom Weavers in the State; and

(*b*) whether the Government propose to assign house-sites to the Handloom Weavers and advance loans for the construction of houses instead of themselves constructing houses for them?

*Dr. M. Chenna Reddy*:—(a) Collection of arrear instalments with interest in respect of housing colonies has been suspended temporarily in June 1965, and the concurrence of Government of India in the matter is awaited.

(*b*) There is no particular scheme of the Government to assign house-sites to the Handloom Weavers, apart from the general scheme of assigning house-sites. Government are not constructing houses for the Weavers but loans and grants are given to the Societies for construction of houses.

శ్రీ పి. శ్యామసుందరరావు:—ఇపుడు అనుసరిస్తున్న పద్ధతి ప్రకారం వారికి చాలాపరిమితమైన ఇండ్లుకట్టబడుతున్నాయి, హరిజనులకు ఏవిధంగా నివేశనస్థలాలు ఇస్తున్నారో ఆవిధంగా వారికి చిన్న ఇండ్లు కట్టుకోడానికి లోన్సు ఇస్తే ఎక్కువమందికి ఇండ్లవసతి కలిగించడానికి వీలుంటుంది. ఇపుడుకట్టే ఇండ్లు మగ్గాలు పెట్టుకోడానికి వీలులేకుండా ఉంటోంది, దానిని గురించి ఆలోచించి ఆవిధంగాచేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇది All India scheme, వారు కొంతడబ్బు కేటాయిస్తారు, దానిపై interest, water supply మొదలైన వాటికి కొంత charge చేస్తారు, Handloom weavers interest తో కలుపు కొని instalments ఇవ్వడం కష్టంగా ఉంటున్నది· Handloom Board మిగిలిన వారందరి అభిప్రాయాలు కనుక్కొని కేంద్ర ప్రభుత్వా నికి రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. ఇది కేంద్రం స్కీము, స్టేటు గవర్న మెంటు డబ్బు pass on చేయడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా Picture లో లేదు, గౌరవ సభ్యులు చెప్పినట్లు interest విషయం తేత్తే

వరకు interest collect చేయకుండా వారిని ఎక్కువ బాధపెట్టకుండా ఉండేపద్ధతి తాత్కాలికంగా ఉంటున్నది. అంతా తేలిన తరువాత మీరు చెప్పిన సలహా ఆలోచించడానికి All India Handloom Board కు పంపుతారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ.— Weavers, colonisation scheme ఇక మానివేసినట్లు మంత్రిగారు చెప్పినదానినిబట్టి తోస్తున్నది. అంతకుముందు గానే కొన్ని స్కీములు శాంక్షన్ అయి ఉన్నాయి, స్థలాలు కొనుక్కున్నారు; డబ్బులుకట్టారు, మిగతా అన్ని విషయాలు ఏర్పాట్లు చేసుకున్నారు, అవన్నీ ఇప్పుడు నిలుపుదలచేశారు, for example ఒకరు 1965 లోనె డబ్బు కట్టారు, వారిని కట్టుకోనివ్వడంలేదు. అటువంటివి పునః ఆలోచించే అవకాశం ఇస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి. – Government of India ఈ మధ్య working group on handlooms ఏర్పాటుచేసినపుడు ఈ నిర్ణయానికివచ్చారు. రాష్ట్రంలో State Evaluation Committee ఉన్నది. వారుకూడా ఈ నిర్ణయానికి వచ్చారు. రెండింటిదృష్ట్యా ఈ స్కీమును ఆపడం జరిగింది. వారుచెప్పినస్కీము విషయంలో ఏమైనా funds మిగిలి ఉంటే ఆలోచనచేయడం సాధ్యమవుతుందేమోకాని ఆ పేరు తరువాత వారునాకు చెబితే చూస్తాను. స్కీమ్ను ఆపడానికి మాత్రం back ground ఇది.

శ్రీ పి. గున్నయ్య.—Handloom weavers లో హరిజనులకంటె పేదవారు చాలామంది ఉన్నారు. వారి పరిశ్రమ చాలాకష్టమైనది. వారు ఇళ్ళు లేక చాలాకష్టపడుతున్నారు. హరిజనులకు గిరిజనులకు నివేశన స్థలాలు ఇస్తున్నరీతిగా వారికి Social welfare డిపార్టుమెంటుద్వారా ఇండ్ల స్థలాల provisionచేయడానికి ఆలోచన ఉన్నదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఇది వరకు సభ్యులు వేసిన ప్రశ్ననే గున్నయ్య గారు repeat చేశారు. మరల చెప్పవలసిన అవసరంలేదు.

## INFECTIOUS DISEASES HOSPITALS.

850—

*1347 *Q.—Sri P. Rajagopal Naidu*:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(*a*) whether there are Infectious Diseases Hospitals at Bhadrachalam and Tirupathi; and

(*b*) the basis for starting such hospitals?

*The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad)*:—(a) The answer is in the affirmative.

*Sri E. Rama Dev*:—Is there information that wrong certificates have been issued by the M.L.As.? Now, why this decision has been taken, I do not know.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—వారు ఇచ్చినారని కాదు. అవకాశాలు ఆ విధంగా ఉన్నాయని అన్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:—వారి integrity గురించి కొంచెం doubt వచ్చింది కదా అని—

*Sri Pillalamarri Venkateswarlu*:—On a point of order Sir. మంత్రిగారు సమాధానం ఇస్తూ ఈ రకమైన aspersions cast చేయడం చాలా పొరపాటు. I request the Minister to correct the information and withdraw that.

*Sri K. Brahmananda Reddy*:—She has not cast any aspersion There is no aspersion at all. అధికారులు ఈ సర్టిఫికేట్లు ఇవ్వాలని అన్నారు. ఎందుకంటే వారు enquire చేసుకోడానికి వీలుంటుంది. Non-officials అయితే- he is under no obligation to enquire. ఆఫీసరు అయితే పోయి enquire చేసుకోడానికి వీలుంటుంది ఒకవేళ తప్పు సర్టిఫికేటు ఇచ్చితే punish చేయడానికి వీలుంటుంది. It does not mean that M.L.As. are giving false certificates. Certainly not. M.L.As. will always give good certificates.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇందులోకూడా హైదరాబాదు శాసన సభ్యులను ముఫసిల్ శాసన సభ్యులను difference చేసినట్లున్నది. ఈ reasoning హైదరాబాదు సిటీలో అప్లై అవుతుందా? జిల్లాలకుకూడా అప్లై అవుతుందా? మంత్రిగారు చెప్పిన జవాబు ఆఫీసర్లు వ్రాసి ఇచ్చినదా? వారికి స్వంతంగా తోచిన జవాబా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు చెప్పిన అర్థంతోనే చెప్పాను. పదే పదే పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు exhaust చేస్తారు. శాసనసభ్యులు ఇచ్చేటపుడు తప్పుగా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆఫీసర్లు అయితే enquire చేసుకోడానికి staff ఉంది కనుక enquire చేయగలుగుతారని శాసన సభ్యులకు గుంజాయిషీ కాదని చెప్పాము. వారు తప్పుడు information ఇస్తారని కాదు. విశ్వనాథంగారు అన్ని జిల్లాలకు వర్తిస్తుందా అన్నారు. concerned community సభ్యులు ఇవ్వాలా అనే దానిపై వచ్చింది. ప్రశ్న వేసినపుడు దానికి

సంబంధించిన information ఆఫీసునుంచి తెప్పించుకుంటాము. రికార్డు బట్టి information ఇస్తాము. స్వంత అనుభవాలు ఏమైనా ఉంటే చెబుతాంటాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అఫీసరు ఇచ్చిన రీజనింగా, మీరు ఇచ్చిన రీజనింగేనా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—రీజనింగ్ ఆఫీసు ఇవ్వలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— స్వంత రీజనింగే అయితే మరీ అన్యాయంగా ఉంది. ఎందుకు యీ జి వో. పాస్ చేయడం, ఎందుకు శాసన సభ్యులకు ఈ అవకాశం ఇవ్వడం, దాసరి నీ కన్ను లొట్ట అని ఎందుకు అనడం. వారికి power ఎందుకు ఇవ్వాలి, తరువాత దొంగ సర్టిఫికేట్లు ఇస్తారు కాబట్టి ఆఫీసర్లను పెడతామనడం ఏమి న్యాయంగా ఉంది. ముఖ్యమంత్రి గారు ఆలోచించి మాకుఉన్న powers అన్నీ తీసివేసి అన్నీ ఆఫీసర్లుద్వారా చేయించండి, ఆఫీసర్లను తొందరగా punish చేయవచ్చును అంటున్నారు. ప్రతి ఆఫీసరుకు శాసన సభ్యులు వెనుక ఉండనే ఉంటారు. అదికూడా గ్రహించండి.

శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు:—మంత్రిగారు చెప్పిన దానిలో What about the reasoning, M. L. A's కి సరియైన information ఉండదు. అందుకోసము తీసివేశామంటే జగ్గయ్యపేటలో ఉన్నవారిగురించి నాకు తెలియదు! ఆవిడ ఊర్లో ఉన్నవారిగురించి ఆవిడకు తెలియదు! అంత ఏమీతెలియకుండా ఉంటారని అనుకొనివారు సరిగా సమాధానం చెప్పలేదు. Reasoning accept చేయడానికి వీలులేదు. విశ్వనాథంగారు చెప్పినట్లు తీసిపారేస్తె తీసి పారేయండి ఈ బాధమాకుకూడా తప్పుతుంది మా మీద అంత విశ్వాసము లేకపోతే. ఉంటేమాత్రం అట్లా కాకుండా M. L. As. అందరికి యివ్వండి ఎక్కడో ఉన్నటువంటి హరిజను క్రిస్టియను షెడ్యూల్డుకాస్టు అక్కడ ప్రత్యేక M. L. A. కి తెలుస్తె ఇంకొక M. L. A. కి తెలియకుండా ఎట్లాపోతుంది! What is this reasoning?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—వారికి information సరిగా తెలియదని నేను మనవి చేయలేదు. వారు మరీ తప్పు అర్థంచేసుకుంటున్నారు. సరియైన staff ఉండదు వెళ్ళి investigate చేసుకొనడానికి enquire చేసుకొనడానికి అలాంటి అవకాశం M. L. As కి లేవని అన్నాను కాని information ఉండదని చెప్పలేదు. మళ్లా తప్పు అర్థం చేసుకుంటున్నారు.

నెహ్రూగారు చనిపోయేముందు అందరు ముఖ్యమంత్రులకు వుత్తరాలు వ్రాస్తూ, వెనుకబడిన తరగతుల ఆర్థిక స్థోమతు పెంచాలని, వారికి వుద్యోగాలు యెక్కువగా కల్పించాలని వ్రాసారు. ముఖ్యమంత్రులను ఆ శాఖను నిర్వహించ మన్నారు. నాయకుల ఆశయాలను ఎంతవరకు నెరవేర్చారు. ముఖ్యమంత్రులు ఆ శాఖను నిర్వహించుతున్నారా? ఈ Social Welfare Department all powerful గా వుంది. నిమ్నజాతుల ఆర్థిక స్థోమతు పెరగాలంటే grip అంతా యీ Social Welfare Department కే వుండాలి.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు వారే ఆ శాఖను తీసుకున్నారు కదా?

శ్రీ ఎస్. వేమయ్య:— చాలా సంతోషం. సంజీవరెడ్డి వుండబట్టి హరిజన మంత్రిని యిస్తామని చెప్పి కాలయాపన చేశారు. Public Service Commission member ను వేస్తామని చెప్పి ఆ స్థానానికి మనిషి దొరక లేదని చెప్పి యింతవరకు ఆ member ను వేయలేదు. ప్రభుత్వానికి దమ్ములేవా లేక ఎవ్వరిని వేయడానికి యిచ్ఛలేదా?

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— ముఖ్యమంత్రి ఆ పోర్టుఫోలియో నిర్వహించా లన్నారు కదా, వారు నిర్వహించారుకదా మీ కోరిక నెరవేరింది కదా అని అంటున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య:— ముఖ్యమంత్రి తీసుకున్నంత మాత్రాన సరిపోదు. G. O. pass చేసినంత మాత్రాన సరిపోదు. Note లో బ్రహ్మాండంగా allotment జరిగింది కదాయని సంతోషాన్ని వెలిబుచ్చినంత మాత్రాన సరిపోదు. Implementation సరిగా లేకపోతే ముఖ్యమంత్రి తీసుకున్నా మరెవరు తీసుకున్నా ఒకటే. పెద్దల ఆశయమును నెరవేర్చాలి. Seats reserve చేయాలి. Service Commission Member ను వేయాలని అందరూ చెపుతున్నారు. గోల పెడుతున్నారు.

సంజీవరెడ్డిగారు చేసిన దానిని తుడిచి వేశారు. 1951 సం॥లో వెనుకబడిన తరగతుల వారికి రిక్రూట్‌మెంటు, ప్రమోషన్సులో కూడా రిజర్వేషన్ వుండాలని ఉత్తర్వులు జారీ చేశారు. అది వారి ప్రాధాన్యాన్ని బట్టి వుండాలన్నారు. దానిని ఎంతవరకు అమలు పరచారనేది చూస్తే దానికి కావలసినటువంటి injustice ఆ ముఖ్యమంత్రిగారే చేశారు. Unkindest cut of all అని కూడా చెప్పవచ్చు. కాని ఆ G. O. ప్రకారం ప్రమోషన్సు యిచ్చారా అని అడుగుతున్నాను. ఈ సందర్భంలో కీ॥ శే॥ డాక్టర్ అంబేద్కర్, I feel that the law is being administered to the disadvantage of the down trodden communities అని చెప్పారు. రూల్సు amend చేయాలని చెప్పారు. చేసిన చోట అమలు చేయవద్దని ఆ జి. ఓ. నీళ్ళు కారిపోయేట్లుగా చేశారు.

Assistant Secretariesగా ప్రమోషన్సుకు రాదగిన వారెవరైన వున్నారా అని నేను సెక్రటేరియట్‌కు వ్రాస్తే లేరని డెప్యూటీ సెక్రటరి జవాబు యిచ్చారు. తరువాత మొదట యిచ్చిన జవాబు పొరపాటనీ, యిద్దరు, ముగ్గురు వున్నారని మరొక జవాబు వచ్చింది. ప్రమోషన్సు యెందుకు యివ్వరని అడిగితే రూల్సు ఎమెండు చేశాము, కాని యివ్వాలని ఎక్కడా లేదన్నారు. సర్వీసు కమీషన్ రూల్సును safeguard చేస్తారని వారికి వ్రాస్తే, రూలు follow కాకపోతే ప్రభుత్వంతో fight చేయండి ప్రభుత్వం పొరపాటు చేయదని చెప్పారు. రూలు follow ఎందువల్ల కాలేదని అడిగే బదులుగా యిలాంటి సమాధానం యిచ్చారు. ఈ విషయం రూలు 74 క్రింద సభాధ్యక్షుల వారికి యిచ్చాము. కాని వారు disallow చేశారు. దానికి 'You can fight in the court or something like that' అని జవాబు చెప్పారు. హరిజనులకు court కు పోయే స్తోమతు వుంటే యీ రిజర్వేషన్ అవసరం లేదు. బిక్షం పెట్టమని అడిగే అవసరంకూడా లేదు. రాజ్యాంగములో నిర్వహించిన కొన్ని provisions కు రక్షణ కల్పించాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రిగారి portfolio లో యిటువంటి అన్యాయాలు జరుగుతున్నందుకు విచారిసున్నాము. Compulsory education అమలు చేయడమనేది వ్రాతమూలకంగా పుస్తకాలలో వుండవచ్చుగాని అది ఎక్కడా అమలు జరగడం లేదు. Special fees లేదని జి. ఓ. పంపించామంటారు. ఇప్పటికీ వసూలు చేసున్నారు. College education విషయంలో హరిజనుల పిల్లలకు స్కాలర్ షిప్పులు యిస్తున్నారు. కానివారు college లో చేరునపుడు entrance లో రెండు, మూడు వందల రూపాయలు కావాలి. కాని వారు స్కాలర్‌షిప్పు వస్తుంది. అందులో తీసుకొంటాని అనుకొనడం జరుగుతున్నది. College వారు ముందుగా pay చేయాలని చెప్పడం, దానిని తరువాత refund చేస్తామనడం జరుగుతున్నది ఈ విషయంలో మంత్రిగారు, డైరెక్టరుగారు instructions యిచ్చామంటారు ఇకమీదట వసూలు చేయరని అంటారు. అనేకమంది యీ విధంగా డబ్బు చెల్లించలేక college మానుకొన్న విషయాలు నాకు తెలుసు. వారికి స్కాలర్‌షిప్పులాంటి డబ్బు కొంతయిచ్చి, వారి యిబ్బందులను తొలగించాలి.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:- Adhoc amount యిస్తున్నారు.

శ్రీ ఎస్. వేమయ్య:- యిస్తున్నామంటున్నారు. Implement జరిగితే కదా! Instructions పంపించారు కాని implement చేస్తేకదా. జరుగలేదని చెప్పడం తప్ప మీరు చేయలేదని చెప్పడం లేదు. హాస్టల్సు ప్రభుత్వం స్వాధీనంలో నడపాలని మొదటినుంచి చెపుతున్నాం. నెల్లూరు జిల్లాలో హాస్టలు లేకుండా పిల్లలు లేకుండా grant తీసుకుంటున్నట్లుగా పత్రికలలో వచ్చింది.

శ్రీమతి టి యన్. సదాలక్ష్మి.—Specific గా నాకు చూపించాలి.

శ్రీ యస్. వేమయ్య.—ఆనాసముద్రంపేటలో హాస్టలు లేకుండా Grants తీసుకొంటున్నట్లుగా పత్రికలలో పడింది హాస్టల్సు, ప్రభుత్వం తీసుకుంటుం దన్నారు. కాని తీసుకొనలేదు. ఏ రాజకీయ తీర్మానం వచ్చి వెనకకు వెళ్లవలసివచ్చింది ? కాని ప్రభుత్వం నడిపే hostels మాత్రం అధ్వానంగా వుంటే నవ్వులపాలవుతోందనే విషయం దృష్టిలో పెట్టుకొని చేయాలని మనవి చేస్తునాను Midday meals విషయంలో ఆలస్యంగా sanction చేశామని Director గారు చెప్పారు Midday meals పెట్టినవారికి డబ్బు యివ్వ నందున, వారు మానుకొనడం జరిగింది. హాస్టలులో వుండేవారికి యిచ్చే వస్తువులు వారికి సరిగా అందుతున్నాయనే విషయంలో పట్టించుకొనినట్లుగా కనపడడం లేదు. వీటిపై సరైన యాజమాన్యం వుండాలి. విద్య విష యంలో Implement చేయదగినవి చేయకపోతే అన్నీ నిరర్ధకం కాగలవు. Grants scholarships గురించి యిప్పటికే నాకు ఉత్తరాలు వస్తున్నాయి. మార్చి వరకు స్కాలర్‌షిప్స్ పోకుండావుంటే చాలా కష్టం. ఆలస్యమయిన దని మంత్రిగారు ప్రశ్నల సమయంలో చెప్పారు. సంవత్సరంలోపల యివ్వ కుండా, తరువాత సంవత్సరం revalidation పెట్టడం జరుగుతున్నది. కొన్ని కేసులలో ఆలస్యం జరిగితే అనుకోవచ్చును. ఇక అడిషనలు గ్రాంట్సు ఉన్నవి. మార్చి అయితే హాస్టల్సు నడిపే అసామీలు హైదరా బాదుకు ఎగబ్రాకుతారు అడిషనలు గ్రాంట్సుకు హైదరాబాదువచ్చి పైరవీచేసే పద్ధతి తీసివేయాలి.

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి.—అడిషనల్ గ్రాంట్సు మార్చిలో వీలుండ దని చెప్పడమయినది, అమలు పరచడమైనది. ఈ సంవత్సరం అడిషనలు గ్రాంట్సు ఉన్నాయనే విషయం లేదు. సేవింగ్స్ నుంచియిస్తే యిస్తామేమో గాని అడిషనలు గ్రాంట్సు అన్నింటిని last year పంచి పెట్టిన విషయం వారికి బాగా తెలిసియుండికూడ ఆ విధంగా మాట్లాడుట సబబుకాదు.

*Mr. Deputy Speaker*:—Is she trying to reply him then and there ? రేపు చెప్పండి మీ సమాధానంలో.

శ్రీ యస్. వేమయ్య.—నాటైము తగ్గుతోంది, అదనంగా యివ్వాలి. తప్పకుండా యిచ్చి తీరాలి. లేదని చెప్పడం సబబుకాదు. మార్చి 25 తేది వరకు statistics ఎక్కడెక్కడ ఎంతెంత డబ్బు సరెండర్ అవుంతోందో తెప్పించండి. మిగిలిన డబ్బు ఏమి చేస్తున్నారు ? ఇళ్ళ స్థలాలకు కేటాయించిన డబ్బు ఖర్చు పెట్టుతున్నారా ? ఎన్నెన్ని హాస్టల్సుకు—మీకు తెలిసియో తెలియకో 10 గ్రాంట్సు కావలసినచోట 30 గ్రాంట్సు పెట్టియుండవచ్చును. అవి దిద్దుకొని సరెండరు చేయించి అడిషనలు గ్రాంట్సు యివ్వవచ్చును. ఆ మొత్తాన్ని సద్వినియోగం చేయాలనిగాని lapse అయ్యేపద్ధతి చేయబోకండి. ఇంకా ఇతర మంత్రులతో బేరమాడి కొంత మొత్తం యీ శాఖకు divert చేయించుకోవాలిగాని మేము యివ్వము అని సర్క్యులర్ పంపాము అని

చెప్పడం సరైనదికాదు. దెబ్బలాడయినా ఇతర డిపార్టుమెంట్సు నుంచి తెస్తాను. ఫైనాన్సుమినిస్టరుగారిని అడిగి తెస్తాను. అనే విధంగా కృషిచేసి తెచ్చి అభివృద్ధిక తోడ్పడాలిగాని, లేదని చెప్పడం సరైనదికాదు.

ఇక ఇళ్ళస్థలాలవిషయం అనేక సందర్భాలలో ప్రతిపక్షాలనుంచి ప్రభుత్వ పక్షంనుంచి కూడ చెప్పడం జరుగుతోంది. దానికి సంబంధించిన Land Aquisition Act amend చెయ్యాలి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం—ఆలస్యాల ప్రభుత్వం. దేశంలో ఏ రాష్ట్రమూ ఇంత ఆలస్యం చేయదు అని నేను భావిస్తున్నాను. స్వతంత్రం రాకముందునుంచి పెండింగ్‌లో ఉన్న కేసులు ఉన్నవి. Land acquisition expedite చేయాలి; నాకు డైక్టరుగారు ఉత్తరం వ్రాశారు; 3 నెలలో చెస్తామని ప్రొసీజరు పెట్టారు. ఇంప్లిమెంట్ జరిగేది ఎక్కడ? కనీసం land acquire చెసివాటికి పట్టాలు యివ్వమని రెవిన్యూ డిపార్టుమెంటుకు కాగితాలు పెడితే వారు ఇవ్వరు—10 సంవత్సరాల నుంచి పోస్ట్ అవార్డ్ కేసులు ఎన్నో ఉన్నవి. పట్టించుకునే వారులేరు-నిద్రపోతున్నట్లున్నది; సంవత్సరాలకొలది ఆలస్యం జరుగుతోంది. Acquire చేసేటప్పుడు కూడ segregation simple గా అయ్యేది, త్వరగా చేయవచ్చును. చేరికను దూరంగా పెట్టకుండ Caste Hindus locality లోనే acquire చేయాలి అట్లాచేయడం లేదు. Acquisition లో కూడ Caste Hindus కు భూస్వాములకు లాభం కలిగేట్లు acquire చేస్తారు. అది హరిజనులకు కూడ సౌకర్యం కాదు. ఈ acquisition పద్ధతి సరిగా లేదు. ప్రొసీజర్ తగ్గించమని ఎన్ని చెప్పినప్పటికీ ఆలస్యమే జరుగుతోంది. ఎంత ఆలస్యం జరుగుతోందో ఒకటి రెండు ఉదాహరణలు చెబుతాను గజెట్‌లో ప్రకటించారు. Harijans at Anisetti Duppalapalli Village, Nalgonda Taluq, Nalgonda District ఇళ్ల స్థలాల గురించి ఎన్ని ఏళ్లనుంచో పెండింగ్‌లో ఉన్నది. ఇంతకుముందు హైదరాబాదు గజెట్‌లో జనవరి 20 తేది 1955 సం॥లో ప్రకటించారు. ఇళ్ళస్థలాలు యివ్వాలని 1955 లో ఆ ప్రకారం ప్రకటించినది ఇప్పుడు 1966 లో దాని సంగతి ఏమయినదో, అది ఎక్కడ ఉన్నదో తెలియదు. ఈ మధ్య land acquisition proposals withdraw చేయమని, జి. ఒ. 1427 Edn. Sw. 11-10-65 withdraw చేయమని ప్రొసీడింగ్స్ యిచ్చినట్లు కనబడుతోంది. ఎన్ని సంవత్సరాల తదనంతరం ఇళ్ళ స్థలాలు యిచ్చారో, వారిగతి ఏమయినదో, దరఖాస్తు ఉన్నదా, తెలియదు. 10 సంవత్సరాల తరువాత withdrawal చేశారు. (2) అజ్జాపురం గ్రామం, తణుకు తాలూకా, వెస్ట్ గోదావరి జిల్లా-హరిజనులు ఇళ్ళ స్థలాలకోసం దరఖాస్తు పెట్టారు. రు. 1552 డబ్బు డిపాజిట్ కట్టించారు. 6-5-48 న చలాన్ కట్టారు-కాని ఇళ్ళ స్థలాలు యివ్వలేదు. ఇవ్వకపోతే వారిడబ్బు వాపసు చేయవచ్చును గదా? ఎందుకు చేయరు? నేను యింతకుముందు చెప్పాను, ఒక ఉత్తరం కూడ

వ్రాసిపెట్టాను. మంత్రిగారికి ఇవ్వడానికి బ్రహ్మానందరెడ్డిగారికి కూడ ఇచ్చాను ముఖ్యమంత్రిగారికి యిదే similar case ఉంటే చాల దీర్ఘకాలంగా refund చేయవలసినది—వెంటనే refund చేయమన్నారు. అట్లనే ఈ కేసులోకూడ చేస్తారేమోనని, సాంఘిక సంక్షేమశాఖను వదలిపెట్టి, ముఖ్యమంత్రిగారికి వ్రాశాను. కాని ఎందుకు refund చేయరు? ఇళ్ళ స్థలాలు ఇవ్వకపోతే ఆ రు. 1,552 లు refund చేయాలిగదా? ఎందుకు చేయరు? ఇదేనా హరిజనక్షేమం, ఇళ్ళస్థలాలు యిప్పించే పద్ధతి? మంత్రి గారు ఇళ్ళస్థలాలను గురించి పెద్ద రిపోర్టు ఇస్తారనుకున్నానుగాని చాల సింపుల్‌గా నోట్ ఇచ్చారు. ఇళ్ళ స్థలాల విషయంలో హరిజనులు ఎన్నో బాధలు పడుతున్నారు. గవర్నమెంటు స్థలాలు ఉన్నవి. డబ్బు ఖర్చు లేదు. అక్కడ ఇళ్లు కట్టకుంటే ఎందుకు పట్టాలు యివ్వరు? 20, 30, ఏళ్ళనుంచి ఉంటున్నారు. పోరంబోకునుంచి మార్చి గ్రామనత్తానికి పట్టాలు యివ్వవచ్చును. ఇక్కడ అసెంబ్లీలో వచ్చింది, తీర్మానం అయింది, వెంటనే ఇవ్వాలని. కాని అది కూడా జరుగలేదు. కాలనీస్ కట్టుతున్నారు ఆ ఇళ్లు కూలిపోతున్నవి. Revaluation Committee Reports వస్తున్నవి. బేగంపల్లిలోగాని, ఇక్కడ నల్లగొండలోగాని, అటు గుంటూరు జిల్లాలోగాని, నెల్లూరు శ్రీహరికోటలోగాని కట్టిన ఇళ్లు ఉండటానికి వాసయోగ్యంగాలేవు. కట్టినవి పడిపోతున్నవి. రిపేరుచేసే అవకాశంకూడ లేదు. beyond repairs. ఇది రిపోర్టులో నిర్దుష్టంగా కనపడుతోంది. కనుక ఇళ్లు కట్టించడంలో కంట్రాక్టు పద్ధతి మానేసి మధ్య ప్రదేశ్‌లో మాదిరి వారే కట్టుకొనేందుకు డబ్బుయివ్వాలి. ఇళ్ల స్థలాల విషయంలో కూడ ఆలస్యం జరగకుండా చేయాలి. గవర్నమెంటు స్థలాలు యివ్వడంలో కూడ ఏ మాత్రం ఆలస్యంకాకూడదు. ఆ గ్రామాలకు దారిలేదు, డొంకలేదు, చస్తే పూడ్చటానికి స్థలం లేదు. అటువంటి గ్రామాలు ఉన్నవి. వ్రాస్తూనే ఉన్నాము—శానిటరీ ఎమినిటీస్ క్రింద డబ్బు లేదు కాబట్టి శ్మసానంలేదు అని జవాబు వస్తుంది. ఇటువంటి ఇబ్బందులు ఎన్నో ఉన్నవి హరిజనులు త్రాగటానికి మంచినీటి సమస్య ఎట్లా ఉన్నది? 15 సంవత్సరాల ప్లానింగ్ తర్వాత, అందుకు కంట్రిబ్యూషన్ ఇవ్వాలి అంటున్నారు. వారు కంట్రిబ్యూషన్ ఇవ్వలేరు కాబట్టి హరిజన ఫండ్స్‌నుండి పూర్తిగా మేము ఇస్తున్నాము. కంట్రిబ్యూషన్ ఇచ్చిన చోట్ల అయినా నీటి సమస్య తీర్చారా అంటే లేదు. నెల్లూరుజిల్లా కొవ్వూరు తాలూకా జగజట్టి హరిజనులకు మంచినీటి బావి గురించి నేను కాల్ ఎటెన్షన్ నోటీసు ఇస్తే, మంత్రిగారు సమాధానం చెబుతూ వారు కంట్రిబ్యూషన్ ఇచ్చారని, మార్చి నెలాఖరు లోపల ఆ పని పూర్తిచేయిస్తానని, వారి కంట్రిబ్యూషన్ ఉపయోగించుకొంటున్నామని అన్నారు. కాని ఇంతవరకు దాని అతీగతీ లేదు. వారు 1,000, 1,500 రు. బావికొరకు ఖర్చుపెట్టారు. మిగిలిన పని పూర్తిచెయమని అడిగితే, ఇంతవరకు ఆ పని పూర్తికాలేదు. అక్కడ ఉన్న హరిజనులమీద స్థానికంగా ఉన్న రాజకీయ అభిప్రాయ బేధాలు, గ్రూపుల గొడవ రుద్ధి, హరిజన సమస్యను రాజకీయ సమస్యగా చేసే

విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలి. ఆ హరిజనుల సమస్యను రాజకీయ కక్షలకు అతీతంగా ఉంచి, పరిష్కారం చేయాలి. మంత్రులు ఇచ్చే వాగ్దానాలకు చేసేపనులకు సంబంధం లేదు. సభ్యులు మంత్రులకు వ్రాసే ఉత్తరాలకు జవాబు ఉండదు. ఎక్నాలెడ్జిమెంట్ రాదు. నేను స్వయంగా దరఖాస్తు ఇచ్చాను, అందిందా అని ఒక గౌ. సభ్యులు మంత్రిగారిని ప్రశ్నిస్తే, అటువంటి దరఖాస్తు ఏమీరాలేదని అంటున్నారు. తాను స్వయంగా ఇచ్చానని చెప్పినా అది ఏమయినదో నాకు తెలియదు అంటున్నారు. ఎందుకంటె వారికి వచ్చిన జవాబులో అట్లా వ్రాసిపెట్టి ఉంటుంది.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:—నేను అలా చెప్పలేదు.

శ్రీ ఎస్ వేమయ్య:—చెప్పారండి. నేను స్వయంగా ఇచ్చానని చెప్పాను ఒకసారి. మీరు రాలేదని ఇక్కడ జవాబు చదివారు. రెవిన్యూశాఖలవారు ఎక్నాలెడ్జిమెంట్ ఇస్తారు. దర్యాప్తు చేయించి ఇస్తారు. కట్ మోషన్స్ మీద దర్యాప్తు చేయిస్తున్నారు. కట్ మోషన్స్‌కు జవాబు పంపిస్తున్నారు. వారిని నేను అభినందిస్తున్నాను. మీ శాఖ అట్లా ఏమైనా పంపిస్తున్నదా? ఎందుకు పంపించటంలేదు? మీ శాఖ అంత నిరర్ధకమైన శాఖా? చచ్చు శాఖా? వాళ్ళకంటె మీ దగ్గర అండర్‌స్టాఫా? పనికిమాలినశాఖా? రెవిన్యూడిపార్టుమెంట్ మాదిరి ఎందుకు చేయించరు? ఆ మంత్రిగారి మాదిరి ఎందుకు రిప్లయి ఇవ్వరు? అట్లా చేయకపోతే యీ కట్ మోషన్స్‌యొక్క పర్యవసానం ఏమి? మేము కట్‌మోషన్స్ విచారిస్తామని, జవాబులు పంపిస్తామని హామీ ఇస్తారే? ఎందుకు జవాబు పంపించరు? ప్రభుత్వం దర్యాప్తుచేయించి జవాబులు పంపించకపోతే, మేము యీ కట్ మోషన్స్ ఇవ్వటంలో ఏమైనా అర్థం ఉన్నదా? మేము వ్రాసినదానిని ప్రభుత్వం విచారిస్తారు అనే ఉద్దేశ్యంతో ఇస్తాము. ఎందువల్ల చేయరు? గవర్నమెంట్ బావులు, కామన్‌వెల్స్ ఉన్నవి. ఇవాళ హరిజనులు ఇతర కులాల వారి ప్రాంతాలకువెళ్ళి, ఆ బావులనుండి నీరు తెచ్చుకోటానికి అవకాశం ఉందా? వారు ధైర్యంగాపోయి తెచ్చుకొనే పరిస్థితి ఉందా? హరిజనులు గ్రామాలలోని చెరువుకుపోయి నీరు తెచ్చుకోగలరా? అలా తెచ్చుకోటానికి ప్రయత్నిస్తే వారిని పట్టుకొని, తన్ని, బయటకు పంపుతున్నారు. ఇదేనా మీయొక్క సాంఘికసంక్షేమం, మీయొక్క సోషలిజమ్ అని అడుగుతున్నాను. అన్ని శాఖలమీద హరిజనుల విషయంలో మీయొక్క అజ్మాయిషీ ఉంది, ఆ శాఖలనుండి మిరు ఇన్‌ఫర్మేషన్ తీసుకువచ్చి రివ్యూచేసే పొజిషన్‌లో లేకపోతే వీరికి న్యాయం జరగదు; అన్యాయం జరుగుతుంది. హరిజనుల తగాదా విషయంలో పోలీసు హరిజనులకు రక్షణ ఇస్తున్నదా అంటే లేదు. హరిజనులు ఎవరైనా పంచాయితీబోర్డు సర్‌పంచ్ అయితే, ఆయనను నానా హింసలు పెట్టి, తన్ని, కేసులు పెట్టి రాజీనామా పెట్టిస్తున్న పరిస్థితులు ఉన్నవి. ఇదేనా సోషలిజమ్ గాంధీమహాత్ముడు తాను మళ్ళీ జన్మలో పుడితే అస్పృశ్యుడుగా పుట్టాలి అన్నారు. మహాత్ముడు చెప్పినదానికి, వారి శిష్యులు, కాంగ్రెసు మంత్రులు అధినేతలు అవలంబించే పద్ధతులకు ఏమీ సంబంధం

లేదు. తెలంగాణాఏరియాలో కొత్తపల్లిలో హరిజన సర్పంచుపై తప్పుడు కేసులు పెట్టి నానా హింసలు పెడుతున్నారు. అల్లాగే నెల్లూరుజిల్లా కొత్త పాడులో అదేపరిస్థితి ఉంది. అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా ఆకుల్లూరులో 60 సంవత్సరాలనుండి కాపురం ఉంటున్న హరిజనుల ఇండ్లను పడగొడుతున్నారు. రక్షించండి అంటే పోలీసువారు రక్షింపలేదు. ఆ హరిజనుల ఇండ్లు పడగొట్టి తన్ని తరిమివేస్తుంటే, వారికి పోలీసుశాఖ రక్షణలేదు. పోలీసుశాఖ హరిజనులకు రక్షణ ఇవ్వదు, హరిజనులకు అనుకూలంగా పోలీసుశాఖ పని చేయుటంలేదు. దామనెల్లూరులో 250 ఎకరాల అడవి భూమి ఉన్నది. పది సంవత్సరాలనాడు ఆ భూమి అడవినుండి తొలగించి అక్కడి హరిజనులకు ఇవ్వమని అడిగితే, ఇంతవరకు అతీగతిలేదు. అడవిలో ఉన్న భూములు మేము సాగుచేసి పంట పండిస్తాము. మాకు హెండో వర్ వేయండి, మేము సొసైటీ పెట్టుకుంటాము అని హరిజనులు అడిగి డబ్బు కడితే, ఇంతవరకు దానికి అతీగతీలేదు. కో-ఆపరేటివ్‌శాఖ ద్వారా, ల్యాండు మార్టిగేజ్ బ్యాంక్సుద్వారా హ జనులకు లోన్సు దొరుకుతున్నాయా అంటేలేదు పెద్దపుత్తేడి గ్రామంలో, నాలుగైదు గ్రామాలకు కలిపి, 1926 నుండి ఒక సొసైటి బాగా పనిచేస్తూ ఉంటే, అకస్మాత్తుగా అక్కడ లార్జ్‌స్కేల్ సొసైటి పెడతామనిచెప్పి, అ హరిజన సొసైటీని సున్నచుట్టి, లార్జ్‌స్కేల్‌సొసైటీలో దానిని కలిపి, హరిజనులకు లోన్సులేకుండా, పరపతి లేకుండా, బాగా నడుస్తున్న సొసైటీని నాశనం చేసి మూల పడవేశారు ఇదేనా సహకారశాఖ హరిజనులకు చేసే సహకారము. సహకారశాఖలో ఉన్న అసహకారం ఇది. ఈ కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ వెస్టెడ్ ఇంటరెస్ట్సుకు ఉపయోగపడుతున్నది తప్ప, హరిజనులకు ఉపయోగపడటంలేదు. లోన్స్, ఎరువులు విషయంలో సహకారశాఖ హరిజనులకు ఉపయోగపడటంలేదు. కరెక్ట్‌గా, బ్లాకు మార్కెటులేకుండా సామాన్యరైతుకు ఒకరికైనా ఎరువులు లభించినట్లు నాకు తెలియదు. నేనే ఏ ఒకరికి ఇప్పించలేక పోయాను. కో-అపరేటివ్ సంఘాలలో యీ హేండ్‌లూమ్స్ ఉన్నాయి. హరిజనులు హేండ్‌లూమ్స్‌లో కూడ ఉన్నారు. హండ్‌లూమ్సుకూడ హరిజనులు నేస్తారా, నాకు వారు ఎక్కడా కనబడలేదే-నెగ్‌లిజిబుల్, అన్నారు ఒక అధికారి. ఇదేమి న్యాయము? అందులో హరిజనులుకూడ ఉన్నారు. వీవర్సుకు ఇచ్చే సదుపాయాలు, సహకారము, రిబేటు సౌకర్యాలు యీ హరిజన వీవర్సుకు కూడా ఇవ్వాలని మరల మంత్రిగారు దర్యాప్తు చేయమన్నారు. అధికారులు ఇచ్చే తప్పుడు రిపోర్టులను ఆధారం చేసుకొని. "మేము హరిజనులకు అన్ని విధాలా సహాయం చేస్తున్నాము. వారి భాగ్యోన్నతే మా ఆశయము అదే మాసోషలిస్టు సమాజ నిర్మాణ లక్ష్యము, అని మాటలు చెబితేచెప్పవచ్చునుగాని క్రియారూపంలో అది వాస్తవానికి దూరంగా ఉంది. హరిజనులకు సంబంధించి అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్న లొసుగులు మీ శాఖ దర్యాప్తుచేయండి. ఏకట్‌గారి కమిటీ రిపోర్టు, మలయప్పన్‌కమిటి రిపోర్టు, ట్రయిబల్స్‌మీద దేబర్ కమిటీ రిపోర్టు ఉన్నవి. అవన్నీ బయటకు తీయండి. ఏ డిపార్టుమెంట్‌లో

ఎంతవరకు ఇంప్లిమెంట్ చేస్తున్నారో దర్యాప్తు చేయమని కోరుతున్నాను. ప్లానింగ్‌లో ఇచ్చే లక్షలాది డబ్బు, ఆస్కీములు ట్రయిబల్ ఏరియాస్‌లో ప్రొసీడ్ కావటంలేదు. ఆ స్కీములన్నీ నిలబడిపోతున్నవి. ఆ డబ్బు వారికి ఖర్చుకావటంలేదు. ఓల్డేజి పెన్షన్స్ అట్టడుగున పడిఉన్న జాతులు ఉపయోగించుకోవటంలేదు. ఉపయోగించుకొందామన్నా, మంజూరు కావటంలేదు. ఓల్డ్ బ్లయిండ్ పీపుల్‌కు హోమ్స్ పెట్టి మీరు రక్షణ కల్పించారు. హైదరాబాదులో ఉన్న ఒక హోమ్‌లో వారికి తిండి అందంటలేదని, మధ్య దళారులు కంట్రాక్టర్స్ కొట్టేస్తున్నారని నిన్న గౌ. సభ్యులు ఇక్కడ ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం జరిగింది. విజయవాడ సత్యనారాయణపురంలో ఓల్డ్ అండ్ బ్లయిండ్ పీపుల్‌కు ఒక గృహం ఏర్పాటు చేశారు. ఇద్దరికి సరి పోయే ఇంటిని 200 రు. లకు అద్దెకు తీసుకొని అందులో 50 మందిని ఓల్డ్ అండ్ బ్లయిండ్ పీపుల్‌ను కుక్కారు. ఇక అక్కడ ఇచ్చే తిండితిప్పలు గురించి నేను వేరే చెప్పనక్కరలేదు. అది మంత్రిగారు దర్యాప్తు చేయిస్తే తెలుస్తుంది. మేము యీ స్కీమ్సు అన్ని అమలుజరపుతున్నామని చెబుతూ వీటికి గవర్నమెంట్ పెడుతున్న డబ్బు అంతా దుబారాఅయి, మధ్యదళారీలకు పోతు, అసలు డైరక్టగా ఎవరికి చెందాలో వారికి చెందటంలేదు. ఇది సోషలిజం కాదు ముఖ్యమంత్రిగారు బెగ్గర్ హోమ్స్‌గురించి ఒక సంగతి చెప్పారు. Beggar homes close చేయమన్నారు. Beggar homes close చేస్తే Every blame lies with the Director of Social Welfare అని వ్రాశారు అంతేకాదు. ఇది ఎంత తొందరగా Closeచేస్తే అంత public criticism తప్పుతుంది. Expenditure తప్పుతుంది. Close it down అన్నారు. దర్యాప్తు చేయండి. Evolution committee లో ఉన్నది. మీ దృష్టిలో పడిందోలేదో? పంచాయితీలు ఉన్నాయి. వెనక బడ్డ కులాలకు పంచాయితీలకు అనేక grants వస్తున్నాయి. ఈ నెల 4 వ తేదీన ఒక ఉదంతం జరిగింది. నెల్లూరు జిల్లాలో ఉరవకొండ పంచాయితీ అధ్యక్షునికి స్వర్ణకారుల సహకార సంఘానికి డబ్బు మంజూరు చేసి 9,200 రూపాయలకు చెక్ యిస్తే దానిని 29,200 రూపాయలకు దిద్ది చెక్ తీసుకొని ఆ డబ్బు ఏమి చేశాడు? తినేస్తున్నారు హరిజనులపేరు, వెనకబడ్డ జాతులపేరు, స్వర్ణకారుల పేరు, ఉపయోగించుకొని, మేము దేశ సేవకులము, దేశనాయకులమని చెప్పుకుంటూ యివన్నీ చేస్తున్నారు. ఈ నెల 4వ తేదీన జరిగింది. నెల్లూరు జిల్లాలో ఉరవకొండ పంచాయితీ అధ్యక్షుడు, 9,200 రూపాయలకు B. D. O. Cheque యిస్తే దానిని రు, 29,200 కు దిద్ది cash చేసుకున్నాడు. ఎంత influence లేనిదే cheque ను cash చేసుకుంటారో వేరే నేను చెప్పనవసరం లేదు. అంతే కాదు. నేను కూడ sponser గా ఉండి కొన్ని యిళ్ళు కట్టించడానికి తీసుకున్నాను. 57-58 సంవత్సరంలో నాతో కొంతమంది కాంగ్రెసు నాయకులు పోటీ పడ్డారు. వేమయ్యకే ఎందుకు యిస్తారు, నేను sponser నే అని పోటీ పడి తీసుకొన్న కాంగ్రెసు పెద్ద నాయకులు ఆ డబ్బు తీసుకున్నారు గాని యింతవరకు గోడ లేదు. యిల్లు లేదు.

మేము కట్టించాము. దర్యాప్తు చేయించండి. నెల్లూరులో ఎంతెంత డబ్బు యిళ్ల స్థలాలకు యిచ్చారు, ఎవరెవరు కట్టారు, ఎవరెవరు కట్టలేదు అనేది దర్యాప్తు చేయించండి తెలిసిపోతుంది. ఏ విధంగా mis use జరుగుతున్నది? ఇవ్వాళ హరిజనుల పేరు పెట్టుకొని నాయకులు అనిపించుకుంటూ ఏవిధంగా చెస్తున్నది చెప్పడానికే యివి నేను తీసుకు వచ్చాను తప్ప మరి వేరేమి కాదు. sincere గా feel అయి మీ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించండి. అన్ని departments తో సంప్రదించండి ప్రతిదానికి అర్థిక సాంఘిక విషయాలను review చేయండి. హరిజనులకే కాదు legal aid అందరికీ యిచ్చాము అన్నారు. ఏమి అయింది మీ legal aid ఎవరికీ యిచ్చారు, ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు ఉన్నదా, దిక్కు ఉన్నదా, దిమాక ఉన్నదా? ఇచ్చిన డబ్బు ఏమైన ఖర్చు అయినదా? ఎవరికి యిచ్చారు, ఏమైన అర్థం ఉన్నదా, ఏమైపోయింది మీ legal aid? ఇంతకు ముందు యిచ్చిన డబ్బు ఖర్చు అయిందా, Anti-untouchable Act pass చేశారు. అది implement జరుగుచున్నదా? మతిలేని ప్రభుత్వంగా ఉన్నది తప్ప, మేము కాగితాలమీద వ్రాసి పంపించాము అని చెపితే ఏమైన అర్థం ఉన్నదా? ఇవన్నీ దృష్టిలోకి తీసుకొని దర్యాప్తు చేయాలి. అనేకమైన లొసుగులు ఉన్నాయి. అవన్నీ చెప్పడానికి నాకు వ్యవధి లేదు కాబట్టి మిగతా విషయాలు మీకు వదలివేస్తున్నాను. ప్రభుత్వానికి తెలుసు. శ్రమ పడండి. ఎడా, తెంపిరి లేకుండా నిర్విరామంగా పని చేస్తే ఎంతో పని చేయడానికి వీలు ఉన్నది. అన్నీ దర్యాప్తు చేసి, న్యాయం కలుగజేసి ప్రతి విషయానికి జవాబు తెప్పించి మాకు అందించాలని మీ ద్వారా మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ వి. రామారావు (చేవెళ్ల):— అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన సోషల్ వెల్ఫేర్ budget ను నేను బలపరుస్తూ, ఈ budget పై నా అభిప్రాయం మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను- యిది సోషల్ వెల్పేర్ బడ్జెటా లేక యింకేదైనా బడ్జటా అని అనవలసి వస్తున్నది. ఈ budget ను చూస్తే యిది Harijans and Girijans Educational Welfare budget అని బోధించుచున్నది. ఈ బోధ చాల ఘంటాపథంగా ఉన్నది. దానియొక్క facts and figures కూడ మీ ఎదుట పెట్టాలని అనుకుంటున్నాను. మన రాష్ట్రంయొక్క over all budjet — (a) Revenue Account, (b) Capital expenditure. ఈ consolidated figure కలిపితే 2,74,87,73,000 రూపాయలు అవుతుంది. ఇందులో హరిజన, గిరిజన, వెనకబడ్డ జన, విమోచన జనులకు కేటాయించినటువంటి 4,80,00,000 రూపాయల యొక్క percentage తీస్తే less than 2% అవుతుంది. అందులో హరిజనులకు 15%, గిరిజనులకు 3%, 18% over all budget నుంచి తీస్తే దాదాపు 45, 50 కోట్ల రూపాయలు ఈ జాతులకు ఖర్చుపెట్టవలసిన reasonable budget అని నేను మీ దృష్టికి తెస్తున్నాను. ఇందులో 25% అపివేసినా ఈ జాతులకు 12 కోట్ల

రూపాయలపైన ఖర్చుపెట్టవలసిన న్యాయం ఉన్నది. Social Welfare Budget ఈ House లో నివేదించక మునుపు ఈ చుట్టుప్రక్కల ప్రాంతాల యందు మైసూరు, మద్రాసు మొదలైన Indian States లో ఉన్న Harijan Welfare ఏ ప్రకారంగా జరుగుతున్నదో

[*Sri P. Narayana Reddy in the Chair*]

Study చేసినట్లయితే ఆంధ్ర దేశంలో హరిజన గిరిజన జనాభాకు ఎలాంటి budjet పెట్టాలనేది అప్పుడు వారి దృష్టికి వస్తుంది. "శాస్త్రం దృశ్యం, గురుర్వాక్యం, తృతీయం ఆత్మనిశ్చయం" గా ఉంటుంది. ఇవ్వాళ్టి paper లో ఒక specific example మీకు యిస్తున్నాను. మద్రాసు గవర్నమెంటు 15 కోట్లు రూపాయలు House sites కొరకు కేటాయించినట్లుగా అక్కడ మినిస్టర్ కక్కన్‌గారి స్టేట్‌మెంటు దక్కన్ క్రానికల్‌లో ఉన్నది, 15 crores of rupees only for house sites· ఇక్కడ నేను ఈ 4 జాతులకు కేటాయించినటువంటి డబ్బులో ఒక్క హరిజన జాతిది తీసుకుంటున్నాను· హరిజనజాతికి రు 2,97,60,100. ఇందులో education కు 2,35,40,100 ఇది biggest item కుటీర పరిశ్రమలు 4 లక్షలు, public health కు రు. 34 లక్షలు· ఈ ప్రకారం యితరత్ర items ఉన్నాయి. కేవలం Education ఒకటే హరిజన జాతికి యిస్తున్నది అన్నట్లుగా facts and figures వల్ల తేటగా తెలుస్తున్నది· హరిజనుల యొక్క ఉద్ధరణ సందర్భం లో గాంధిజి అన్న మాట జ్ఞాపకం చేయాలని అనుకుంటున్నాను. "Harijans cause is like fire. The more ghee you pour in it, the more it requires." That is what Gandhiji said.

"Before you put your pen on paper, think Harijans like that of your own brothers and sisters or mothers or fathers. Then only the flow of your pen falls on your paper like that of beautiful rain falls on thirsty land". That is what Gandhiji said for the welfare of Harijans.

ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో హరిజన జనాభా మద్రాసు కన్న ఎక్కువ, మైసూరు కన్న ఎక్కువ. ఒరిస్సా కన్న ఎక్కువ, కాశ్మీరులో ఉన్న ప్రజానీకాని కన్న ఎక్కువ. నాగాలాండ్ కన్న ఎక్కువ. ఈ హరిజన జనాభాను బాగుచేయాలంటే కేవలం education కు యిచ్చినంత మాత్రాన ఈ జాతి పైకి రాగలుగుతుందా! ఎప్పుడు రాగలుగుతుంది అనేది ప్రభుత్వం ఆలోచించవలసిన గొప్ప అంశం· మన ఆంధ్రరాష్ట్రములో హరిజన జాతిలో 28 కులాలు వున్నాయి· తెలంగాణాలో 28 కులాలు వున్నాయి· యీ కులాలన్ని ఈ జాబితాలో ఎప్పుడు వచ్చాయి అని నేను ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను· గవర్నమెంట్ అఫ్ ఇండియా యొక్క 1935 వ సంవత్సరం ఆక్టు ననుసరించి మొత్తం దేశంలో నాలుగు వందల ఇరువై ఎనిమిది కులాలు హరిజన జాతిలో వచ్చి

నట్లుగా గవర్నమెంటాఫ్ ఇండియా యొక్క రిపోర్టు చెబుతున్నది. 1935 ఎక్కడ? 1966 ఎక్కడ? ఇప్పుడు వర్డ్ అఫ్ రెఫెరెన్సు వచ్చింది. అనాడు ఆ కులాలను పుట్టించిన బ్రాహ్మణోత్తములు, అ కులాలను మెయిన్టెన్ చేసిన బ్రిటీషు మహరాజులు, మహమ్మదీయ మహరాజులు అయిపోయిన తరువాతకూడాయింకా యీ కాంగ్రెసు ప్రభుత్వం వారిని మెయిన్టెన్ చేస్తున్నదంటే చాలా విచారకరంగా వున్నది. ఈనాడు హరిజన జాతిలో ముఖ్యంగా మూడు కులాలు వున్నవని నేను చెబుతున్నాను. ఒకటి మాల, రెండు మాదిగ, మూడు భంగి. ఈ మూడు ఆ 28 కులాలను కవరు చేస్తాయి. For example, Madiga is a word for many classes. of people. Mala is a word for many classes of people. Bhangi is a word for many classes of people. For Example, Madiga is also called Arundhati, Mathangi, Madiga Dasu, etc. Mala is also called as Maladasu. ఈ ప్రకారంగా వున్నది. అందువలన యీ మూడు కులాలను మెయిన్ చేస్తే బాగుంటుం దని నేను ప్రభుత్వము దృష్టికి తీసుకవస్తున్నాను. ఎందుకంటె-కాస్టలెస్ సొసైటిని ఏర్పాటు చేయాలనేది మనయొక్క ధ్యేయం. అయితే యీ జాబితాలో యింకా ఎన్నో కులాలను కలపాలని కొందరు సత్యాగ్రహం చేస్తున్నారు. బ్రాహ్మణులుకూడా మాలో కూడా పేదవారు వున్నారు గనుక షెడ్యూల్డు కాస్టులో మమ్మల్ని కూడా కలపండి అని కొందరు అడుగుతున్నారు. సంతోషమే. అందువలన యీ కులాలను తక్కువ చేయాలని మరొకసారి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1964-65 అడ్మినిస్ట్రేషన్ రిపోర్టులో Girijanas, Backward-classes and Scheduled Castes Report అని వున్నదీ. డిస్ట్రిక్టువైడుగా అయిన ఖర్చు గూర్చి, అయితే అ రిపోర్టులో మాత్రం షెడ్యూల్డు కాస్టకు సంబంధించి అయిన ఖర్చు ఎక్కడా లేదు. షెడ్యూల్డు కాస్టగానున్న జనాభా యీ మూడు కేటగిరీస్ కంటె ఎక్కువ. వారికి సంబంధించి మాత్రం ఎంతఖర్చు అయినది డిస్ట్రిక్టువైడుగ అందులో ఏమిలేదు. అంతేకాదు, 28 కులాలు అన్నాం, ఈ కులాలను సంబంధించి ప్రభుత్వం సంవత్సరానికి రెండు, మూడు కోట్లు ఖర్చుపెడుతున్నది. దీని వలన ఏ కులం ఎంతెంత లాభం పొందుతున్నదీ ఆ రిపోర్టును కూడా ప్రభుత్వం తయారుచేస్తే బాగుంటుంది. అది మాత్రం కనబడడం లేదు. మొదటి పంచవర్షప్రణాలిక, రెండవ పంచవర్ష ప్రణాలిక, మూడవ పంచవర్ష ప్రణాలిక కూడా పూర్తి అవుతున్నది. ఈ సంవత్సరాలలో ప్రభుత్వం వీరిపై నలబై, యాభై కోట్లు ఖర్చు పెట్టివుండవచ్చు. అయితే యీ విషయంలో సోషల్, ఎకనమిక్ సర్వే అంటూ ఒకటి కండక్టు చేసినట్లుగా ప్రభుత్యం యొక్క రిపోర్టు ఏమీలేదు, ప్రతి సంవత్సరము బడ్జెటుపై చర్చలలో ప్రభుత్వానికి చెబుతునే వున్నాము. అందువలన, యీ సారి అయినా ప్రభుత్వం యిటువంటి సర్వే జరిపి, యీ పీరియడ్‌లో ఏ ఏ జాతుల

వారు ఎంతవరకు దీనివలన ప్రయోజనము పొందినది, అభివృద్ధి జరిగినది. తెలియజేసే రిపోర్టు హౌసుకు సమర్పించవలసినదిగా నేను మరొకసారి ప్రభుత్వాన్ని వేడుకొంటున్నాను.

ఇంక 15 పర్సెంటు, మూడు పర్సెంటు యీ విధంగా చేయాలనే విషయం బడ్జెటు ప్రసంగములో చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు, ఫైనాన్సు మంత్రిగారు, డిపార్టుమెంటు హెడ్సును పిలిపించి దీనిని తప్పకుండా క్రియలో అమలు జరుపవలెనని స్ట్రిక్టుగా చెప్పారు. అదేగాక, మన డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ చాలా యింటరెస్టు తీసుకొని అన్ని జిల్లా పరిషత్తులకు సర్క్యులర్సు పంపిస్తున్నారు. ఆ సర్క్యులర్సును నేనుకూడా చూశాను. దానికి సంబంధించిన రెస్పాన్సు బులిటీ వివిధంగా వున్నదంటె Government wants to shift the responsibility to the Zilla Parishads and the Zilla Parishads want to shift the responsibility to Panchayat Samithis in which there is no safety to Harijan welfare at all. ఎందుకంటె——మేము ఎన్నోసార్లు, హరిజన మెంబర్సు కాంగ్రెసు కమ్యూనిస్టు సోషలిస్టులోను అన్ని పార్టీలవారు గంటాపదంగా చెప్పాము. మా బడ్జెటు పంచాయతీ లెవల్‌లో పెట్టకూడదని. Harijan Welfare is not safe in the hands of the Panchayathi Raj. Penchayathi Raj is for old Rajas but it is not in the hands of real workers of our society బి. డి. ఒ. కి అప్పగిస్తునారు. ఆయనకు ఎన్నో కార్యక్రమాలుంటాయి. అందువలన జిల్లా పరిషత్తు లెవల్‌నుండి దీనిని సోషల్ వెల్ఫేరుకు అప్పగించాలని చెబుతూ నేను విరమిస్తునాను.

శ్రీ పి. గున్నయ్య:—అధ్యక్షా, ఈ డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు యీ సందర్భంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను ఇప్పుడు రమారమి అయిదుకోట్ల రూపాయలు యీ డిమాండు నిమిత్తం కేటాయిస్తున్నారు. గత సంవత్సరంకంటె యీ సంవత్సరం యీ మొత్తమును పెంచినందుకు నేను ముఖ్యమంత్రిగారికి, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. అయినప్పటికి, యీ శాఖకు యీ డబ్బుచాలదు. మామూలుగా సోలెడు బియ్యం తినేవాడు ఆకలితోవున్నప్పుడు అద్దెడు బియ్యం తినేస్తాడు, అదేవిధంగా వుంది యీశాఖకు సంబంధించిన పరిస్థితి. ఈ శాఖకు సంబంధించి ఎంత ఎక్కువ ఖర్చుచేస్తే అంత ఎక్కువ దేశక్షేమమునకు సంబంధించి ఖర్చు చేసినట్లు అవుతుందని మనవిజేస్తున్నాను. అంతఎక్కువగా దేశంయొక్క భవిష్యత్తుకూడా బాగుపడుతుంది. ఇప్పుడే గౌరవసభ్యులు రామారావుగారు మాట్లాడారు. వారుచెప్పిన విషయాలతో నూటికి నూరుపాళ్లు నేను ఏకీభవిస్తున్నాను. తినడానికి తిండి, కట్టడానికి బట్ట, వుండడానికి ఇల్లులేని పరిస్థితిలో యీనాడు వీరు వున్నారు. ఒకవేళ ఇల్లువున్నా దానికొక గుమ్మంగాని,

దొడ్డిగాని వుండే పరిస్థితిలేదు. ఒక మంచం వేసుకొని పడుకునే స్థితిలేని పరిస్థితిలో యీనాడు వారు వున్నారు. మాలపల్లెలు యీ విధముగా వున్నాయి. ఈ పరిస్థితిలో మన ప్రభుత్వంవారు యీ సంవత్సరం 30 లక్షలు, గత సంవత్సరం 30 లక్షలు యిచ్చారు. ఇందులో నుంచి నూటికి ఏ ఒకటి రెండు గ్రామాలో పొందుతున్నాయిగాని, తతిమ్మా గ్రామాలేమీ పొందడం లేదనిచెప్పడానికి చాలావిచారిస్తున్నాను. ఇచ్చినస్థలంలో కనీసం గట్టి కొంపలైనాకట్టుకునే పరిస్థితిలేదు. అవి పశువులమేతకు యీనాడు ఉపయోగపడుతున్నాయి. వ్యవసాయదార్లు అయితేనేమి, యితర పేదవారు అయితేనేమి వారు తమ పశువులను అక్కడ మేపుకొనడానికి యీనాడు అవి ఉపయోగపడుతున్నాయి. పశువులు మేయడం అనేది ఒక పుణ్యంగల మార్గంగానే ప్రభుత్వంవారు చూపించారు. నామనవి ఏమంటే ప్రభుత్వంవారు యీ బడ్జెటుగాక, యింకొక కోటి రూపాయిలు సప్లిమెంటరీ బడ్జెటులో ఏర్పాటుచేసి, ఒక హౌసింగ్ బోర్డు స్కీమును తయారుజేసి వీరికి ఆసౌకర్యం కలిగిస్తే బాగుంటుంది. ఇప్పుడు వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటి పేర ఇక్కడ, కట్టిన లక్ష్మీనగర్, అని సికిందరాబాదులో కట్టారు. కొంత ఇండియా గవర్నమెంటు, కొంత సోషల్ వెల్ ఫేర్ ఫండ్సునుండి, కొంత వారిసహాయం యిదంతా కలిపి యేర్పాటుచేశారు. అలాగే ఒక హౌసింగ్ బోర్డును ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాలో, ప్రతి తాలూకాలో యిన్నియిళ్ళు అని కట్టడానికి ప్రయత్నంచేసి యీ ప్రభుత్వం నిజమైన రామరాజ్యస్థాపనకు కృషిచేస్తున్నదని మాల మాదిగ మొదలైనవారు మన ప్రియతమ నాయకులైన బ్రహ్మానంద రెడ్డిగారిని ప్రార్థన చేసుకుంటూవుంటారు.

ఇంక యీ స్కాలర్‌షిప్పుల విషయంవున్నది. ఇప్పుడే గౌరవసభ్యులు రామారావుగారు చెప్పారు. వారితో నూటికి నూరుపాళ్ళలోను ఏకీభవిస్తున్నాను. గత సంవత్సరం మన ప్రియతమ నాయకులు బ్రహ్మానందరెడ్డిగారు అన్ని డిపార్టుమెంట్సు కార్యదర్శులతోను, రెవిన్యూ మినిస్టరుగారితోను పార్టీ రూంలో ఒక దేవేంద్రసభవంటిది ఏర్పాటుచేశారు. 'ఈ హరిజన సమస్య ఎప్పుడూ యిట్లాగేవుండాలా? ఎక్కడవున్నావు అంటే వేరనచోటనేవున్నది గొంగలి' అన్నట్లుగా వుండవలసినదేనా అని వారు అధికారులతో సంప్రదించారు.

ఈ స్కీములు, యీ కేటాయింపులు ఏవిధంగా వుంటున్నాయో ఒక ఉదాహరణ మనవిజేస్తాను. జపానులో కాగితాలతో మేడలు కడతారట అవి గాలికి ఎగిరిపోతాయనుకుంటాను, లేకపోతె వాళ్ళు అక్కడనుండి వెళ్లిపోదలచుకుంటే వాటిని ఎత్తేసి వెళ్ళిపోతారనుకుంటాను. ఈ మధ్య యిక్కడనే నేను సప్యన్‌బాలేచూశాను. ఆ డాన్సులాగా సుందరంగా, సున్నితంగా కనబడతాయి కాగితాలపై యీ స్కీములన్నీ, ఖర్చులు దిగువన ఖర్చు కాదు. మరొక దృష్టాంతం చెబుతాను. ఇందాకనే రామారావుగారు ఒక విషయం చెప్పారు. బండి పట్టాలకు డబ్బుయిస్తున్నారు. బ్లాకు లెవెల్‌లో, రెండు

వందల రూపాయలవరకు యిస్తారు. రూపాయిపావలాపెట్టి భోజనంపెట్టి ఆ రెండువందల రూపాయలకు వేలుముద్ర చేత, వేయించి ఆ డబ్బును కాజేసిన విషయాలను ఆ దేవేంద్రసభలో మేము చెప్పుకున్నాం. ఎందు వలన యిల్లా జరుగుతున్నది? ఇలాగే యీ డబ్బు చాలాదుర్వినియోగం అవుతున్నది చాలా గారడీలెక్కలు తయారవుతున్నవి. ఇటువంటివి జరుగుతూవుండడంవలన ప్రజలలో మాపై విశ్వాసంపోతున్నది. ఎందువలన? 'అయిదుకోట్ల రూపాయిలు యిచ్చారు; కాని మా కడుపులు మండుతున్నాయి' అంటున్నారు ఎందుకు అంటున్నారు? అది పరిశీలించిన దాతలేరు. నేరుగా తల్లిదండ్రులకు డబ్బు యిచ్చినట్లయితే వారి కడుపుమంట తీరుతుంది, ప్రభుత్వం సహాయం చేసినట్లు అవుతుంది. వారి యిష్టం వచ్చిన హైస్కూలులలో చదువుకుంటారు. హాస్టల్స్ వున్నాయి, ప్రభుత్వం హాస్టల్స్ పెట్టితే మంచిదని వేమయ్యగారు చెప్పారు. గవర్నమెంటు హాస్టల్స్‌లో అంత కరప్షను ఎక్కడాలేదు. నేనుకూడ ప్రతి తాలూకాలో గవర్నమెంటు హాస్టల్స్ పెట్టితే బాగుంటుంది అనుకున్నాను కాని అక్కడ వార్డన్స్ లాభాలు తీస్తుంటారు. కనీసం 40 మంది పిల్లలనుంచి రు. 200 లు అయినా నెలకు అతను సంపాదించు కుంటున్నాడు. జిల్లా పరిషత్తు మీటింగులలో జిల్లా కలెక్టరుతోకూడ చెప్పాను. ఇప్పుడు ప్రయివేటు హాస్టల్స్ వున్నాయి. ఇదివరకు 15 రు. లు యిచ్చేవారు యిప్పుడు 20 రు. లు యిస్తు న్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఆ డబ్బుసరిగా ఖర్చు అవుతోందా లేదా అనేది చూడాలి ప్రభుత్వ హాస్టలులోగాని, ప్రయి వేటు హాస్టలులోగాని చదువుకునే పిల్లలు పేకాటలు, రౌడితనము నేర్చుస్తు న్నారు. వారికి ప్రభుత్వం మీద విశ్వాసంలేదు మామీదకూడ విశ్వాసంలేదు. ఆ డబ్బు గాలినుంచి వస్తోంది, మేము తినేస్తున్నాము అనేపద్ధతిలో వుంటు న్నారు. ఇక్కడ క్రిస్టియన్ బోర్డింగ్ హవుస్ వుంది. అక్కడ చదువుకున్న వారు ఎంతో ఆదర్శంగా వుంటున్నారు. వారినిచూస్తే అక్కడ చదువుకొన్న వారు ప్రపంచవేత్త అవుతాడు అనిపిస్తుంది. లక్ష రూపాయలు తినే మాల, మాదిగ పిల్లలు పేకాటలు ఆడడం, ఏ ఎస్.ఎస్.ఎల్. సి. యీ పాస్‌అయిన తరువాత ఎక్కడికో వెళ్లిపోవడం. ఇటువంటి దుర్వినియోగం లేకుండా చేయడానికి నా వుద్దేశమేమంటే సోషల్ వెల్ఫేరు ఆఫీసు యిక్కడ వున్నటు వంటిది రెవిన్యూ బోర్డు వంటిదే, మూడు నాలుగు మంది డైరెక్టరులు వున్నారు, వారి పదవులు తీసేయాలని నేను చెప్పటంలేదు. 4 ప్రదేశాలలో రెండు జిల్లాలకు ఒక ఐ. ఎ. ఎస్. ఆఫీసరునైనా ప్రత్యేకంగా పెట్టి మాకు యిస్తున్న డబ్బు అంతా సద్వినియోగమయ్యేటట్లు చేయాలని కోరుచున్నాను. అది సద్వినియోగం కాకపోతే మేమువెళ్ళి ప్రజలముందు ఎంత చెప్పుకున్నా ప్రజల్లో మామీద విశ్వాసం లేక పోతోంది. ఐ. ఎ. ఎస్. ఆఫీసరునువేసి జిల్లా పరిషత్తు లెవెలల్లోనో ఏక్కడో పెట్టి, యీ డబ్బు సద్వినియోగమయ్యేటట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను. లోకూరు కమిటీ అని ఒక కమిటీ వుండిట, అది ఏమిటో మనకు తెలియదు. షెడ్యూల్డు

కులాలనుంచి మాలవారిని తీసేస్తామనే వాతావరణం ఒకటిలేచింది. అట్లా అయితే మాలవారంతా పైకివచ్చినట్లే, సంతోషం కాని నావలె రెండుసార్లు ఎం. ఎల్. ఎ. అయినవారిని; పది ఎకరాలు భూమివున్నవారిని, నాలుసార్లు మంత్రి అయినవారిని తీసేయండిగాని గ్రామాలలో పందుల గుడిసెల పలెవున్నచోట వుండేవారిని మాలవారిని తీసేయవద్దు తినేస్తే ఇక్కడ మత్స్య పారిశ్రామికులు నిరాహార దీక్ష చేస్తున్నారు వారిని చేర్చండి. నాలుగుసార్లు ఎం ఎల్. ఎ. అయిన నావంటివాడిని తీసేయవచ్చుగాని నా పిల్లలకు రిజర్వేషను వుండాలి. షెడ్యూల్డు జాతుల తగపున మా అందరికి ప్రాతినిధ్యం వహించిన సోషల్ వెల్ఫేరు మంత్రిగారు యీ విషయంలో గట్టిగావుండి ముఖ్యమంత్రిగారితో ప్రభుత్వంతో పోట్లాడి మా హక్కులను కాపాడతారని ప్రార్థిస్తున్నాను. కొంతమంది అవకాశవాదులు దండలు వేస్తారు. వారు మంత్రులకు వేస్తారు, అధికారులకు కూడ వేస్తున్నారు గ్రామాలకు ఉన్నత అధికారులు జిల్లా అధికారులు వెడితే దండలు వేయలేరుగాని నమస్కారాలు పెడతారు, ఆ నమస్కారం మంచిదో దండ మంచిదో ఆలోచించాలి.

శ్రీ పి. సూర్యనారాయణ (రామతీర్థం):—అధ్యక్షా, గౌరవనీయ సోషల్ వెల్ఫేరు మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును బలపరుస్తు కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. భారతదేశాన్ని ఎంతోమంది రాజులు పరిపాలించారు. కాని ఎవరి కాలంలోను, ఎవరిపాలనలోనూ జరగని కార్యక్రమం యీస్వతంత్ర భారతప్రభుత్వం ఉత్సాహంగా చేస్తోంది. దీనికికారణం మహాత్మ. మహాత్మగాంధిగారి అడుగుజాడలలో, శిరసావహించి సర్వవిధాలా హరిజనోద్ధరణకు కృషిచేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలర్పిస్తున్నాను. భారతదేశం స్వతంత్రం సంపాదించిన తరువాత భారత ప్రభుత్వం హరిజనోద్ధరణ కోసం కొన్నికోట్లు రూపాయలు ఖర్చుచేస్తున్నందుకు చాల సంతోషం. ఆ డబ్బు సద్వినియోగం అవుతున్నదా? దుర్వినియోగమవుతున్నదా అనే దానిని గురించి చాలమంది చెప్పారు. ఒకప్రక్క సద్వినియోగ మవుతోందని నాకు తెలుసు. ఒక ప్రక్క కొద్దోగొప్పో కొద్దికొద్దిగా దుర్వినియోగమవుతున్నట్లు కూడ తెలుసు. ప్రభుత్వం ఏమీ చేస్తున్నప్పటికీ సరిగా జరుగుతున్నదా లేదా అనేది ప్రజల సహకారంతో అజమాయిషి చేయాలి. ప్రజల సహకారంతో ఏ సంస్థ అయినా బలపడుతుందనే విశ్వాసం నాకు వుంది. మనకు స్వతంత్ర్యం వచ్చిన తరువాత యిండ్ల స్థలాల విషయంలో కార్యక్రమం మొదలు పెట్టారు ఇండ్ల స్థలాల విషయం చురుకుగానే జరుగుతోంది కాని కోర్టులలో తగాదాలకు పోతున్నాయి. అధికారులు పదేపదే పరిశీలిస్తున్నారు. ఏమిచేసినా కోర్టులకు పోతున్నందువల్ల హరిజనులకు కాలాతీతమై ఇండ్ల స్థలాలు ఎక్కువగా దొరకటం లేదు. 1952 నుంచి నేను శాసన సభ్యుడుగా వుంటున్నాను. విశాఖపట్టణం మొత్తంమీద నాకు తెలుసు. అనేక ఇండ్ల స్థలాల కేసులు ఇప్పటికి తేలలేదు. ఒక ప్రక్క డైరెక్టరు, ఒక ప్రక్క తహశీలుదారు. మరొక ప్రక్క సోషల్‌వెల్ఫేరు జిల్లా అధికారి, ఆర్. డి. ఓ. ఇందరిమధ్య

వుండడంవల్ల అది సరిగా జరగడంలేదు. డైరెక్టరుగాని, ఆర్ డి. ఓ. గాని, జిల్లా అధికారిగాని, తహశీలుదారుగాని ఏ ఒక్కరికో అధికారం వుండేటట్లు చేయాలి. తహశీలుదారు నుంచి జిల్లా కలెక్టరుకు, అట్లాగే జిల్లా వెల్ఫేరు ఆఫీసరునుంచి హైదరాబాదుకు రావడం వీటన్నిటివల్ల కాలాతీత మవుతోంది. అట్లాకాకుండా జిల్లా అధికారికే అధికారాలిస్తే కోర్టుకు పోకుండా త్వరగాచేయు గలుగుతారని ఆశిస్తున్నాను. కొన్ని కేసులు కోర్టులో డిసైడ్ అయినతరువాత చాల డబ్బు ఖర్చు అయిపోయి 8-9 వేల రూపాయలు కిట్టుబాటుఅవుతోంది అది పది హరిజన కుటుంబాలకు యివ్వాలంటే కష్టమవుతోంది. అట్లాకాకుండా 500-1000 రు. లు అని నిర్ణయంచేస్తే బాగుంటుంది. గ్రామాలలో హరిజను లకు రైతులకు అభిమానాలు వుంటూవుంటాయి. గ్రామాలలో హరిజనులు రైతుల దగ్గర పాలేరు వృత్తులు చేస్తుంటారు. పాలికాపుకు భూమికావాలని ప్రతివారికి వుంటుంది. కాని డబ్బుకావాలి. చిన్నరైతులు భూములు అమ్ము కొంటుంటే ప్రభుత్వం హరిజనులకు వేయి రూపాయలు యిస్తే. 500 రు.లు పెట్టి భూమి తీసుకొని మిగతా 500 రు. లతో కొంపవేసుకుంటారు. మా శ్రీకాకుళం, విశాఖపట్టణం ప్రాంతాలలో మాల, మాదిగ, శబరి జాతుల వారికి పాలేరు వృత్తులకంటె వేరే వృత్తులులేవు. వ్యవసాయ కూలిపని చేసుకోవాలి. అరుంధతి కులంవారికి కొన్ని వృత్తులు కల్పించాలి. ఈనాడు జోళ్ళుకుట్టుకోడానికి రెండువందలు ఏదొరవద్దకోపోయి తెచ్చుకోవాలి, కుటుంబం అంతా కష్టపడినా వడ్డీ డబ్బులకే సరిపోవడంలేదు. రూపాయికి పావలా చొప్పున వడ్డీ ఇచ్చుకోవాలి, ఎంత కష్టపడినా వడ్డీ డబ్బులకే తప్ప రావడంలేదు. వారికిసహకారం ఇచ్చి సహాయపడాలని కోరుతున్నాను. శబర జాతివారున్నారు, ఏ కలకత్తా మార్వాడీ వద్దకోపోయి వెయ్యి రెండు వేలు తెచ్చుకుని పాటలో కొనుక్కోవాలి, రెండువేలలకు కనీసం అయిదు వేలు ఇచ్చుకోవాలి, వారికి కూడా సహాయం చేయాలి. మాలజాతి అనేది కేవలం రైతులపైన భూములపైన అధారపడిఉంది. పాలెకాపు వృత్తి చేసుకోవాలి, ఎంతమంది పిల్లలున్నా చదువుకోడానికి అవకాశం లేక అయిదు సంవత్స రాలు దాటిన వారందరు పాలెకాపు వృత్తి చేసుకోవలసిందే, అయినా అ కుటుంబాలకు అన్నవస్త్రాలు కలుగవు. ఆటువంటి వారికి సహకార పద్ధతిలో అన్నా చాలా ఇబ్బందులున్నాయి, సహకార పద్ధతిపై ఎంతోవిశ్వాసం ఉందని అంటారు. నాకుమాత్రం విశ్వాసంలేదు, అక్కడ చాలా అన్యాయాలు జరుగు తున్నాయని రుజువుచేయగలను, సహకారపద్ధతి అని కాకుండా ప్రభుత్వ యాజమాన్యాన ప్రతి కుటుంబానికి దీర్ఘకాలిక ఋణాలు ఇచ్చి వృత్తులు కల్పించండి, వడ్రంగిపని కుట్టు ట్రయినింగ్ వంటి చిన్నపనులు 5-10 గ్రామాలకు ఒక కేంద్రం ఏర్పాటుచేసి నాలుగైదు వేలు ఇస్తే దానిపై యజమానులకు కొంతమంది పిల్లలను బాగుచేసుకోడానికి వీలుంటుంది, social welfare క్రింద ప్రత్యేకంగా యీ హాస్టల్సు నడుపుతున్నారు, కుట్టు ట్రెయినింగ్, carpentry వంటివి అందులో చెప్పవచ్చును, పగలు ఒక గంట ట్రయినింగ్ ఇచ్చినా కుట్టుట్రయినింగ్, వడ్రంగం వస్తుంది, మనం

ఎట్లాగు తిండి పెడుతున్నాము; స్కాలర్ షిప్పులు ఇస్తున్నాము, సినీమాలు మొదలైన వాటికి పోకుండా వారిని అదుపులో పెట్టి ఇటువంటి ఉపయోగ కరమైనవి నేర్పవచ్చును, అక్కడ tuition కు సెకండ్ గ్రేడ్ వానిని పెడతారు, వాడు ఎప్పుడూ చెప్పడు, పగలు మరొకపని చేసుకుంటూంటాడు, అట్లాకాకుండా సరిగా ట్రయినింగ్ అయిన వానిని ఏర్పాటు చేసినట్లయితే మరి కొన్నిరోజుల తరువాతనైనా హరిజనులు పైకివస్తారు. హాస్టలు అనేది ప్రతివానికిలేదు, నేను శాసన సభ్యుణ్ణిగా ఉన్నానంటే First Form వరకు చెప్పించుకోగలను అనుకుంటే First Form నుంచి హాస్టల్సుకావాలంటాము, First Form వరకైనా కాస్తో కూస్తో ఆర్థికపరిస్థితి బాగున్నావారు చదివించు కుంటారు. కూలిచేసుకునేవాడు First Form వరకు కూడా తనపిల్లలను చదివించుకోలేడు, ఈ తెగలలో కూడా రెండు జాతులు ఏర్పడుతున్నాయి. నాకు కూడా ఆదేభయంగా ఉంది, చదువుకున్నవారందరు ఒక తెగ అయి పోతారు, పాలెకాపు వృత్తిచేసుకునే వారందరు వేరు, విద్యారంగంలో పైకి రానివారు మరొకతెగ అవుతున్నారు, ఆర్థికంగా వెనుకబడిన వారికి హరిజను లకు కొండ జాతులకు గ్రామాలలో మధ్యాహ్నభోజనం తెప్పించి ప్రతి విద్యార్థికి రు 10 లు చొప్పున సహాయం ఇస్తె పుస్తకాలు కొనుక్కుంటారు, ఉత్సాహంగా స్కూలుకు వెడతారు, ఆర్థిక స్థోమతు లేక భగవంతుడు ఎందుకు పుట్టించాడు నమో నారాయణా అనుకుంటూ చస్తున్నారు, ఒక్క పదిరూపాయలు సహాయం ఇస్తె పుస్తకాలు కొనుక్కుంటారు, ప్రతి గ్రామం లోను నిరుద్యోగులుగా ఉన్న అనేకమంది స్త్రీ పురుషులున్నారు, జిల్లా కేంద్రాలలో కుట్టు ట్రయినింగ్ జరుగుతోంది, విశాఖపట్నం town లో బాగు పడుతున్నారేకాని పల్లె ప్రాంతలలో నిరుద్యోగ సమస్యతో కుళ్లి కృశించడమే తప్ప స్త్రీలకు మరొకటలేదు, స్త్రీ సంక్షేమ శాఖ విశాఖపట్నంలో ఉందని అందరికితెలుసు, నేను ఇద్దరు పిల్లలను అక్కడ అప్పగించాను, అక్కడ ఏమీ ఆదరణలేదు, అంబలి కాచుకుని త్రాగాలి అన్నారు, 5 వ తరగతి వరకు చదువు కున్నారు, ఒకామె 3 వ ఫారం చదువుకున్నది, అక్కడ సెంటరుకు అప్పగించాను, ఆరుమాసాలు తరువాత పిల్లలకు జబ్బుపట్టిపంపించారు, ఈ స్త్రీ సంక్షేమశాఖవారు అనాథలకు అవకాశం కల్పిస్తారని నాకు అని పించడంలేదు, వారికి జీవించడానికి అవకాసమేమి కల్పించడంలేదు, దయ చేసి ఒక advisory committee ని వేయండి, హాస్టల్సు సరిగా జరుగు తున్నాయా, అనుభవంలోసెంటర్లు ఎట్లా పనిచేస్తున్నాయి, డబ్బు సద్విని యోగం అవుతున్నదా, దుర్వినియోగం అవుతున్నాదా-వాటిని పరిశీలించి ఆ కమిటివారు హరిజనోద్ధరణకు అవసరమైన సూచనలు ఇస్తారు, ఆ విధంగా హరిజనులకు సహాయ పడతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి:—అధ్యక్షా, తమకు తెలుసు—మన రాష్ట్రం మాత్రమేకాక భారత దేశ వ్యవసాయ వ్యవస్థ అంతా హరిజనులమీద గిరి జనులమీద ఆధారపడి ఉన్నదని, వారు కనుక సక్రమంగా ఉంటేనే

వ్యవసాయం జరుగుతుంది. లేకపోతే వ్యవసాయం బలహీన పడుతుందని తమకు తెలుసు. రాజ్యాంగంలో ఎన్నో safeguards ఇవ్వబడ్డాయి. మొదటిది అంటరానితనం, ముట్టరానితనం ఉండకూడదని, మహాత్మా గాంధీ బ్రిటిషు సామ్రాజ్యాన్ని ఏ విధంగా వ్యతిరేకించారో అంటరానితనాన్ని ముట్టరానితనాన్ని అదే విధంగా వ్యతిరేకించారు. దానిని పరిష్కరించుకుని Constitutionలోపల Untouchability is abolished and its practice in any form is forbidden. The enforcement of untouchability arising out of "untouchability shall be an offence punishable in accordance with law అని 17 వ ఆర్టికలులో వ్రాసారు. ఈ రాష్ట్రంలో అంటరానితనం, ముట్టరాని తనంలేదని ఎవరైనా అంటారా అని ప్రశ్నిస్తున్నాను. మునుపు ఉన్నంత ఉధృతంగా లేకపోవచ్చును. కాని ఇప్పటికికూడా గ్రామాలలో untouchability practice ఉంటూనే ఉంది. ఏ చిన్న కేసు అయినా ప్రభుత్వం ఇంతవరకు book చేశారా అని అడుగుతున్నాను. పోలీసు వారికి ఏ కేసు దొరక్కపోతే సైకిలుకు లైటు లేదని కోర్టుకు తీసుకుపోతారు. నాలుగు కోట్ల జనాభా కలిగి, 70, 80 లక్షల హరిజనులున్న ఈ రాష్ట్రంలో ఒక కేసు అయినా book చేయకపోతే ప్రభుత్వం నిర్లక్ష్యం అనాలా, మరేమైనా అనాలా అని అడుగుతున్నాను. ఎవరైనా untouchability లేదని అంటే వారు సాహసము చేశారని నేను మనవి చేస్తున్నాను. వారికి safeguards ఉన్నాయి. హరిజనులు, గిరిజనుల పరిస్థితి ఏ విధంగా మెరుగు పడిందో ప్రతి రెండు సంవత్సరాలకు President of India కు తెలియజేయవలసి ఉంది. ఇంత మోటు పుస్తకం అచ్చువేసి ఎన్నో వివరాలతో మాకు ఇచ్చారు. వారి condition ఏమాత్రం బాగుపడలేదని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఎంతవరకు వారి ఆర్థిక పరిస్థితి బాగుపడిందో అంతవరకు వారి పరిస్థితి బాగుపడిందని గ్రహించుకోవాలి. గ్రామాలలో ఆర్థిక పరిస్థితి బాగుపడడానికి మనం ఏమి చేస్తున్నామని ప్రశ్నిస్తున్నాను. భూములు ఇస్తున్నాము, పట్టాలు ఇస్తున్నామని అంటారు. ఆ lands మాత్రం సాధారణంగా మనం చూస్తే పెద్ద భూస్వాముల ఆధీనంలో ఉన్నాయి కాని హరిజనులకు రావడంలేదు. ఏ కొండచరియలలోనో ఇసుకలోనో దుబ్బలోనో ఉన్నాయి. అటువంటిచోట కల్లుకూడా సరిగా నడువదు. అటువంటి పరిస్థితులలో వ్యవసాయంచేసి వారి ఆర్థిక పరిస్థితి బాగుచేసుకుని ఇతర వర్గాలతో సమాన స్థాయికి వస్తారని అనుకుంటే అసంభవం. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకుని వారి ఆర్థిక పరిస్థితి బాగుచేయడానికి చూడాలి. విద్య నేర్పడానికి సౌకర్యాలు ఏర్పాటు చేసారు. అవి చాలినంతగా లేవు. హాస్టల్సులో mismanagement ఉంది అంటారు. ఉంటే ఉండవచ్చును కాని చాలా చోట్ల మంచిగానే నడుస్తున్నాయి. అయితే ప్రతి బోర్డరుకు రు 20 లు సరిపోతాయా అని అడుగుతున్నాము. చిన్న పశువును మేపడానికి రు 30 లు కనీసం కావాలి. పాలు ఇచ్చే ఆవును మేపాలంటే నెలకు రు 60 లు కావాలి. హరిజన పిల్లగాడు పక్రమంగా చదువుకుని పెరిగి విద్యాబుద్ధులు నేర్చు-

కోవాలంటే రు 20 లు ఇచ్చి భోజనం పెడుతున్నారంటే ఏమి న్యాయం చేస్తున్నారని అడుగుతున్నాను. చెప్పకుంటే సిగ్గు. వారికి కొలతతోనే అన్నం పెడతారు. మా గ్రామంలో హరిజనుని తీసుకునివెళ్ళి హాస్టలులో ఉండు బిడ్డా అని పెడితే ఎనిమిది రోజులలోనే ఇంటికి పారించారు. చెప్పినారు-అక్కడ గింతే అన్నం పెడుతున్నారు; ఆ అన్నంతిని ఎట్లా బ్రతకాలి; ఆ అన్నంతిని ఎలుకలు కూడా బ్రతుకవు అని, హాస్టల్సులో అటువంటి అన్నం ఇస్తున్నారు. హాస్టల్సులో పిల్లలు చదువుకోవాలంటే, చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపాలంటే, కనీసం రు 30 లకైనా ఈ level raise చెయాలని కోరుతున్నాను. గ్రామాలలో house sites ఇస్తున్నామని చెప్పారు. 99 గ్రామాలలో అప్లికేషన్లు పెట్టుకుంటే సంవత్సరానికి రెండు అప్లికేషన్లు move కావడంలేదు. ఇది ఏమి ప్రభుత్వం అని అడుగుతున్నాను. 30 లక్షల రూపాయలు allot చేశామని చాలా గంభీరంగా వ్రాశారు. ఎవరైనా పైవారు చదివితే ఈ దేశంలో చాలా మంచిపని జరుగుతోందని అనుకుంటారు. ఆరు సంవత్సరాల లోపల settle అయిన కేసు ఏ ఒక్కటి అయినా ఉన్నదా అని అడుగుతున్నాను. District Social Welfare Officers కు ఈ భూములు తొందరగా settle చేయాలని వ్రాశాము అన్నారు. దానివల్ల పరిస్థితి ఇంకా అధ్వాన్నమైనది. He is susceptible for any pressure, ఒకటి రెండు సార్లు call attention notice ఇచ్చాను. నాలుగు సంవత్సరాల క్రితం నేను elect అయినతరువాత సుల్తానాబాదు తాలూకా, నా నియోజకవర్గమైన మైదారంలో నామాల గ్రామంలో ఎవరయితే భూమి యజమానో అతడు ఈ భూమిని ప్రభుత్వంవారికి ఇవ్వదలచుకున్నాను, 'I am ready to part with it for any amount which the Government pays అని అంటే నాలుగు సంవత్సరాలుగా నేను పైరవి చేస్తూంటే ఈ నాటికి finalise కాలేదు. ఇక ఏకేసు పైనలైజు చేస్తారని అడుగుతున్నాను. అందుకొసం ఈ విధముగా అన్యాయం జరిగినప్పుడు వారి పరస్థితి ఎట్లా వుంటాలి? వారి ఆరోగ్య పరిస్థితి ఎట్లావుండాలి? స్వతంత్రం రాకముందు పంది గుడిసెలక్రింద ఉండేది యిప్పుడు కోళ్ళ గుడిసెలక్రింద తయారైనది. ఎందువల్లనంటే ఒక చిన్న రూములోపల తల్లి తండ్రి, భార్య పిల్లలు వారందరు పడుకోవాలి. అయిదు సెంట్ల భూమి యిస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశలో యింత పెద్ద భూమివున్నది. కదా ఎన్ని గ్రామాలలో అయిదు సెంట్ల భూమి provide చేయగలిగారు. ఏదైతే allotment చేసికూడా funds ఖర్చుపెట్టక lapse అవుతుందో It is a vote of censure against the Government. They themselves are voting against them. మేము ఏదో క్రొత్తగా చెప్పడం కాదు. వారు వ్రాసుకున్నవే అమలు చేయండని కోరుతున్నాము. అదైనా చేయకపోతే ఏవిధముగా అభినందించాలి. హరిజనులు అమాయకులు వారు చెప్పకోలేరు. హరిజన మంత్రికి వారియందు అభిమానం తప్పకుండా వుండాలి. కాని వారు చేసేవన్నికూడా మంచిగా ఉండాలి. ప్రభుత్వం

హరిజనులకు house sites విషయం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. విద్యకోసం అక్కడక్కడ స్కూల్సు పెట్టినారు. కాని ఆస్కూల్సులో పిల్లకాయలకు పలకలు బలపములు యిస్తున్నారా లిస్టు వ్రాసినారుకాని సకాలంలో సక్రమంగా అందుతున్నాయా అని ప్రశ్నిస్తున్నాను. వాటిని సమయానుకూలంగా అందచేయడంలేదు హరిజనులు అమాయకులు చెప్పుకోలేరు. చెప్పుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వానికి హరిజన శాసనసభ్యులు చెప్పినారు మేము చెప్పినాము ఈ వేదికనుంచి చెప్పేవి వచ్చే సంవత్సరం లోపల ఏమయినా శ్రద్ధతీసికుని హరిజనుల పరిస్థితి ఏవిధముగా మెరుగైనది ఆర్థికంగా ఎంత మెరుగైనది విద్యవిషయంలో ఎంత మెరుగైనది శరీరారోగ్యం విషయం ఎంత మెరుగైనది అని చూడాలి. ఇప్పటికికూడా గ్రామాలలో "అయ్యా మీ బానిసను" అనే హరిజనులున్నారు. What is the type of education that is being given? What is the type of propaganda that is being carried on? "మీరుకూడా అందరితో సమానమైన భారతీయులు మీకుకూడా సమాన వోటింగు హక్కు ఉన్నది" అని సోషలు వెల్ఫేరు డిపార్టుమెంటుద్వారా propaganda చేయాలి. వారు భారతదేశంలో భాగస్వాములనే సత్యాన్ని గ్రహించేటట్లు చేయాలి. ఇప్పటికి కూడా వారిని second rate citizens గా treat చేస్తున్నారు అవిధముగా చేయకూడదు. Old age pension కోసము తర్జన భర్జన అయినది. General old age pensions అనేవి anti social వారు ఎక్కువ తీసుకున్నారు. నా అభిప్రాయంలో old age pensions అనేవి ముసలి హరిజనులకు మాత్రమే యివ్వాలి హరిజనులకు మాత్రమే యివ్వాలి, నాకు తెలుసును. మల్లయ్య అనే హరిజనుడు 60-70 అప్లికేషనులు పెడితే మూడు సంవత్సరాలనుంచి మంజూరు కావడంలేదు. హరిజనుల దరఖాస్తులు ఎన్నో పెండింగులో ఉన్నాయి. హైదరాబాదులోపలనే సికిందరాబాదులోపల యితరుల అప్లికెషనులు వెంబడి వెంబడి పాసయిపోతున్నాయి. ఒక నిషేధం పెట్టాలి. హరిజనులకుతప్ప old age pensions యితరులకు యివ్వకూడదు. ఆస్తిపాస్తులు లేనివారు ఎవరంటే హరిజనులే. అందుకని వారివిషయం నిబంధనలు వర్తించకుండా హరిజనుడై 60 సంవత్సరాల వయస్సుంటే అతడు అప్లికేషను పెడితే rules ను waive చేసి అతనికి old age pension యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మేము ఎన్ని మంచి సూచనలు నిచ్చినప్పటికీ కాంగెసుకు మంచి మెజారిటి వుంది. vote down చేస్తామనే ధోరణి ఉండకూడదు. నేను ప్రత్యేకంగా హరిజనులకు house sites గురించి యిచ్చిన cut motion కి మంత్రిగారు ప్రత్యేకంగా జవాబు ఇవ్వాలని house sites గురించి కేటాయించిన పైకం యిదివరకు ఏవిధముగా ఖర్చయినది ఎన్ని house sites కొని హరిజనులకు యివ్వగలిగారు అనే భోగట్టా మంత్రిగారు చెప్పాలి. రెండు రోజుల చర్చ కాబట్టి ఆఫీసర్లు యిక్కడ ఉన్నారు కాబట్టి ప్రత్యేకంగా information తెప్పించుకుని జవాబు యిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. నంజప్ప:- (పలమనేర్) అధ్యక్షా, ఈదినం సంక్షేమ మంత్రి గారు ప్రవేశపెట్టిన పద్దును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ప్రభుత్వం హరిజనులకు గాని గిరిజనులకు గాని వెనుకబడిన జాతులకుగాని ఏర్పాటు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను నేను అభినందిస్తున్నాను. అయితే గౌరవ సభ్యులు కొంతమంది ఈ బడ్జెటు allotment చాలా తక్కువని చెబుతున్నారు. అయితే వెనుకబడిన జాతులవారు బీదవారు తక్కువ జాతులవారు కాబట్టి వారికి యిచ్చే బడ్జెటు కూడా తక్కువగానే వుంటుంది. ప్రపంచంలో పెద్దవారికి పెద్దగాను బీదవారికి తక్కువగాను ఉంటుంది. అందులో కూడ పుచ్చుకొనేవారి గట్టితనం మీద కూడా కొంతవరకు ఆధార పడి ఉంటుంది. ఇచ్చిన ఫలితం తక్కువే అయినప్పటికీ ఆ ఫలితాన్ని ఆ చదువు సక్రమంగా అందుతోందో లేదా అని చూచే బాధ్యత ఉద్యోగస్తుల పైన ఉంది. ఈనాడు ఇండ్లకు ప్రభుత్వం మంజూరు చేసున్నారు. ఇండ్లకు అన్ని పథకాలకంటె అధికంగా వుంటుంది. కాని ఇండ్లకు యిచ్చే డబ్బు చాలదు. అన్నింటికంటె చాల తక్కువగా ఉంటుంది.

అర్జీలు పెట్టుకొన్న తరువాత పంచాయతీ సమితులలో అది నిర్ణయించ బడి 5 వ కమిటీలో sanction చేయబడి ఆ తరువాత R. D. O. కి పోవలసి ఉంటుంది. తహశీల్‌దారుకు, R. D. O. కి పోయి స్థలము ఏర్పాటు చేసిన తరువాత సరే అని మంజూరు చేసేటప్పటికి కనీసం 4, 5 సంవత్సరాలైన గడుస్తుంది. వారికిచ్చిన బడ్జెటు lapse అయి, మరల ప్రభుత్వానికి చెందడం జరిగిపోతున్నది. ఇచ్చి పుచ్చుకొనడం తప్ప వారికి లభించె లాభము ఏమీ లేదు. చాల తక్కువ అని మనవి చేస్తున్నాను.

హరిజన టీచర్సు వున్నారు. ఈ టీచర్సుకు జీతము రు. 150 లు వుంటుంది. సంవత్సరానికి రు. 1,800 లు ఆదాయము వస్తుంది. యీ ఆదాయములోనే తమ పిల్లలను చదివించు కోవాలంటే చాల కష్టముగా వుంటుంది. ఈ వరుంబడి తప్ప వారికి వేరే వరుంబడి వుండదు. ఇటు వంటి పరిస్థితులున్నవి. వేలు రూపాయలు వున్న పెద్దలు తహశీల్‌దారు దగ్గర రెవెన్యూ ఇన్‌స్పెక్టరు దగ్గర సర్టిఫికెట్సు సంపాదించుకుంటే స్కాలరు షిప్పు వారికి లభిస్తాయి కాని హరిజనులకు లభించడము లేదు. వారికి లభించేట్లు చూడాలని మనవి చేసున్నాను.

జిల్లా హెడ్ క్వార్టర్సులో టైలరింగ్ సెంటర్సు పెడుతున్నారు. ఇది Central Sponsored Scheme. Training లో stipend ఇస్తున్నారు. ప్రతి విద్యార్థికి రు. 20 ల చొప్పున 20, 30 మందికి ఇస్తున్నారు. Training అయిపోయిన తరువాత machines వారికి ఉచితముగా ఇచ్చేస్తున్నారు ఆ మెషీన్సు వారు సక్రమముగా ఉపయోగించి లాభము పొందుతున్నారా లేదా అని చూడడము లేదు. Training అయిపోయిన తర్వాత వారి ధోరణి వారిది. వీరి ధోరణి వీరిది. ఇటువంటి వాటిలో సక్రమముగా జరిగేలాగ శ్రద్ధ తీసుకొంటె బాగుంటుందని మనవి చేసున్నాను.

ఇండ్ల స్థలాలు కాలనైజేషన్ స్కీములో కొన్ని యిండ్లకు దుడ్డు ఇచ్చారు. కొంతమంది ఇండ్లు కట్టలేదు. ఇండ్లు కట్టమన్నా 10 సంవత్సరాల నుంచి వారినుంచి దుడ్డు వసూలు చేసిన పాపాన పోలేదు.

Social Welfare Schemes పంచాయతీలకు యిచ్చిన తరువాత ప్రతి సమితి సమితికి వచ్చే ఆదాయములో హరిజనులకు 15% 3% గిరిజనులకు ఖర్చు పెట్టాలని నిర్ణయము చేశారు. ఆ 15% వరకు ఖర్చు పెడుతున్నారా అంటే లేదు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని అడిగినపుడు దానికి జి. ఓ. లు ఇస్తున్నాము. దానికి ఏదో return పెట్టాము దాని ప్రకారము particulars వస్తున్నవి అన్నారు కాని పంచాయతీ సమితులలో మేము విచారిస్తే ఏమాత్రము వారికి అందడము లేదు.

భద్రాచలం ట్రైబల్ బ్లాకు సమితి అక్కడున్న బీద ప్రజానీకము గంజి త్రాగే పరిస్థితి తప్ప వేరే పరిస్థితి లేదు. Tribal area అని చెప్పి, వారికి యిచ్చిన డబ్బు అక్కడ ఖర్చు పెట్టక పోవడము చాల విచారకరము. వారు అడవులలోని భూములను సాగు చేసుకొంటున్నారు. ఆ భూములకు పట్టాలు లేవు. స్వరాజ్యము వచ్చి 17 సంవత్సరాలైనా ఆ భూములకు పట్టాలివ్వకపోవడము విచారకరము.

Tribal area అని ఆ సమితికి యిచ్చిన పైకాన్ని ఎందుకు ఖర్చు పెట్టడము లేదు. దీన్ని గురించి ఏమి చర్య తీసుకొంటుంది అని అడుగుతున్నాను.

ఈ మధ్య కేంద్ర ప్రభుత్వము హరిశ్చంద్ర హెడా కమిటీని వేసినది. ఈ కమిటీ వారు scheduled castes నుంచి హరిజనులకు, మాలలను తీసివేస్తే బాగుంటుందని, వారు ముందుకు వచ్చారని తీర్మానము చేసినది. దాన్ని అనుసరించి మన సంక్షేమ శాఖా మంత్రిగారిని మన రాష్ట్రములో అన్ని ప్రాంతాలకు పోయి ఇది ఎంతవరకు న్యాయమైనది అని విచారణ చేసి రిపోర్టును పంపమన్నారు.

మనందరకు తెలుసు. ప్రతి సభ్యుని గ్రామములో మాలలు వున్నారు. వారు ఎంతవరకు అభివృద్ధిలోకి వచ్చారు. ఒక M. L. A. గాని, M. P. గాని పదవుగా వుండవచ్చు. కాని చాలా మంది పరిస్థితి దుర్భరముగావుంది. మంత్రిగారు తాము చూసిన విషయాలపైన ఒక ప్రకటన చేయాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. లక్ష్మణరావు:— (బందరు) అధ్యక్షా, 30 గంటలుగా నిరాహార దీక్ష చేస్తున్న మత్స్య పారిశ్రామికుల కోరికలు ఏమిటో తెలిసికొందాము అన్న వుద్దేశ్యము ఇప్పటివరకు సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారి దృష్టికి రాకపోవడము విచారకరము.

(Quorum bell was rung.)

P. W. D. మంత్రిగారు, కో అపరేటివ్ మంత్రిగారు సానుభూతితో వారి దగ్గరకు వెళ్ళి ఎందుకు నిరాహారదీక్ష చేస్తున్నదీ విపులంగా పరిశీలించి మంచి కార్యము కొరకు పూనుకొన్నారని ఒప్పుకొని వారికి కావలసిన హామీలు యిచ్చి నిరాహారదీక్ష విరమించు కోవాలని కోరారు. Token గా 2 రోజులు నిరాహారదీక్ష చేయాలనే దృష్టితో చేస్తున్నాము కాని వేరే వుద్దేశ్యము మాత్రము లేదని నిరాహారదీక్ష ఇవాళనుంచి విరమించుకొంటామని నిన్ననె బోర్డుపెట్టారు ఇవాళ సాయంత్రం నుంచి నిరాహారదీక్ష విరమించుకొంటారు. వారు కోరిన కోరికలు రెండు. 25 లక్షల మందికి పైగా వారు ఆంధ్ర రాష్ట్రములో వున్నారు. వీరు ఆర్థికముగా, వైజ్ఞానికముగా, సాంఘికముగా వెనుకబడి వున్నారని అందరు అంటున్నారు. వారికి ఏవిధమైన సహాయము కల్గక పోవడము చేత నిరాహారదీక్షను పూనుకొనడము జరిగింది. వారు అనేక మెమోరాండములు ప్రభుత్వానికి submit చేయడం జరిగింది. 1955 నుంచి వారిని scheduled castes లో చేర్చాలని కోరడము జరుగుతున్నది. ఆ మెమోరాండములన్ని ఏమై పోయినవో తెలియదు. ఈ సంగతి ఏమిటో వారికి తెలియదు అనే దృష్టితో నిరాహారదీక్షను పూనుకొన్నారు.

అసలు మొట్టమొదటగా మొన్న త్రిమాన్ కమిటి వచ్చినప్పుడు మీరు ఏ విధంగా షెడ్యూలింగ్, డిషెడ్యూలింగ్ చేస్తారు? వాట్ ఈజ్ ది క్రైటిరియా యు ఆర్ గోయింగ్ టు ఎడాప్ట్ What is the criteria you are going to adopt? Untouchability is not the criterian. అని అడిగితే అన్‌టచబిలిటి ఈజ్ నాట్ ది క్రైటీరియా అని చెప్పారు. అన్‌టచబిలిటి లేనప్పుడు హరిజనుల కంటె హీన పరిస్థితిలో వున్న అనేక జాతులు వున్నాయి. ఈ జాతులను షెడ్యూల్డ్ తెగలలో చేర్చకపోవటానికి కారణం తెలియదు, మత్స్యపారిశ్రామికులే కాదు, ఇంకా అనేక జాతులు వున్నాయి. వీటన్నిటికి అన్‌టచబిలిటి లేనప్పుడు వారినందరిని షెడ్యూల్డు తెగల్లో చేర్చి వారు ఆర్థికంగా సాంఘికంగా ముందుకు వచ్చే మార్గం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి:— untouchability is not the criteria అని ఎవరన్నారు?

శ్రీ పి. లక్ష్మణరావు:— త్రిమాన్ కమిటి వారు కొచ్చిన్ నుండి స్టేట్‌మెంటు ఇచ్చారు Mr. Luker and two members of the Committee Mr. A D. Pande, Joint Secretary, Ministry of home and Sri N. Sundaram, Director of Backward Classes in the Ministry of Social Security, arrived here today for two days' study of the situation in Kerala where there are 50 to 60 Scheduled Castes.

Therefore, untouchability is not the criterion. There are so many aspects; general backwardness ideology can be included in the Scheduled Castes and Scheduled Tribes

20, జులై 65 న కొచ్చిన్ నుండి ఇచ్చారు. వీరిని తప్పకుండా షెడ్యూల్డు తెగలలో చేర్చి షెడ్యూల్డు తెగలకు వున్న అవకాశాలు వీరికి కూడ కలుగ చేసి ఆర్థికంగా, సాంఘికంగా ముందుకు తీసుకు వస్తారని ఆశిస్తున్నాను, ఈ ఫిషర్‌మెన్ కమ్యూనిటీ హరిజనుల కంటె హీన పరిస్థితిలో వున్నారు, కాబట్టి హరిజనులతో పాటు సమానావకాశాలు కలుగచేయటం మంచిదని మనవి చేస్తున్నాను. In 1938 there were only two communities, depressed classes and forward communities ఈ రెండే వున్నాయి, 1938 వ సంవత్సరంలో కొంతమంది సామన్య ప్రజానికానికి తెలియకుండా వీరిని తీసుకువచ్చి బాక్‌వర్డు కమ్యూనిటిలో వేయడం వల్ల అధోగతిలో పడ్డారు. వీరికి షెడ్యూల్డు తెగలకున్న అవకాశాలు కలుగచేయాలని కోరుతున్నాను, ఈమధ్య ఎల్. ఐ. బి. స్కూల్ ఓపెనింగ్ సెర్మనీకి గవర్నరుగారు వచ్చినప్పుడు ఈ ఫిషర్‌మెన్ కమ్యూనిటిని చూసి వీరు చాలా వెనుకబడివున్నారు, వీరికి అండదండలుంటేతప్ప వారు ముందుకు రావటానికి వీలు లేదని చెప్పారు. 1938 లో బాక్‌వర్డు కమ్యూనిటిలోకి వచ్చిన తరువాత మద్రాసు గవర్నమెంటుకు వారు రిప్రజెంట్ చేసుకొన్నప్పుడు ఫిషర్‌మెన్ కమ్యూనిటికి లోన్స్ కావాలి, కోఅపరేటివ్ సొసైటి ఫారమ్ కావాలి అని కోరినప్పుడు In East Godavari, Krishna and Guntur, fishermen community will be treated as scheduled caste అని ఇచ్చారు. ఇప్పటికి 18 సంవత్సరాలు అయింది, ఈ 18 సంవత్సరాల నుండి వారివద్ద నుండి రిప్రజెంటేషన్ లేదు, వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులు ఏలా వున్నాయో సాంఘిక సంక్షేమ మంత్రిగారికి తెలియకుండా వుండటం విచారకరం. ఫిషర్‌మెన్ కమ్యూనిటీని మహారాష్ట్రలో కోలీసులు అని అంటారు. వారు షెడ్యూల్డు తెగలలో వున్నారు. అన్‌టచిబిలిటి లేదని ప్రూవ్ చేయటానికి ఉత్తరప్రదేశ్‌లో దోబి అని షెడ్యూల్డు లోనే వున్నారు. వీరి గురించి సాంఘికశాఖామంత్రిగారు కనికరం చూపి దయతో వారిని షెడ్యూల్డు కాస్టులో చేర్చాలని కోరుతున్నాను. వారు చాలా వెనుకబడి వున్నారు. వీరిని సముద్రతీరంలో 600 మైళ్ళ పొడవునా వీరి ఇండ్లు కన్పిస్తాయి. వేయి ఇండ్లకు ఒక్క పెంకుటిల్లు కూడా వుండదు. మినిష్టరు గారు బందర్ పోర్టులో చిన్నయిండ్లను చూసి ఫొటోలు తీసి సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుకు చెప్పటం జరిగింది. లక్షకో డాబాకూడా వుండదు కనుక వీరు చాలా హీన స్థితిలో వున్నారు కనుక వీరి విషయంలో శ్రద్ధతీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—అధ్యక్షా ఈమధ్య షెడ్యూల్డు క్యాస్టు షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో ఏఏకులాలవారిని చేర్చాలి అనే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక కమిటివేసినట్లు ఆకమిటి విచారణచేసి ఈ రాష్ట్రంలో

మాలలుగావున్నవారని షెడ్యూల్డ్ కాస్ టు నుండి తీసివేయటానికి రికమెండు చేసినట్లు పత్రికలద్వారా తెలుస్తున్నది. కాని వారు అలాటి ఆలోచనలకు రావటానికి ఏది ప్రాతి పదికో మాకుతెలియదు 10 సంవత్సరాలలోగా హరిజనులను అభివృద్ధిచేయాలి అంతవరకు రిజర్వేషన్ వుండాలని కోన్స్టిట్యూషన్‌లో ప్రావిజన్‌పెట్టారు. కాని దానిని చేయటానికి కాంగ్రెసు ప్రభుత్వం ఫెయిల్అయింది అందువల్ల మరొ పదిసంవత్సరాలు పొడిగించాయి 1970 లోగా వారినందరినీ అభివృద్ధిలోనికి తీసుకురావాలి, తరువాత వారికి ఎలాటి సౌకర్యాలు కల్గించనవసరంలేదని ఒక నిర్ణయానికివచ్చి కాన్స్టిట్యూషన్‌లో ఎమెండుమెంటు తీసుకువచ్చారు. కాంగ్రెసు ప్రభుత్వం 10 సంవత్సరాలు ట్రయిల్ ఇచ్చికూడా చేయలేకపోతున్నది కొబట్టి తమభాద్యత నుండి తప్పించుకోడానికి ఈ విధంగా ఎత్తువేశారా అనే సందేహంకలుగుతున్నది. స్పెసిఫిక్‌గా మేము మంత్రిగారిని ఒక విషయం కోరవలసివుంది ఆకమిటి రిపోర్టు స్పెసిఫిక్ సర్వేమీద ఆధారపడిందికాదు వారు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడెక్కడ తిరిగారో వారికివున్న ఆధారాలెమిటో తెలియదు. దానికిసంబంధించిన ప్రకటన ఏదీజరగలేదు. కనుక ఈ ప్రభుత్వం మరొక కమిటివేసి ఆంధ్ర ప్రదేశ్‌లో ఈనాడు హరిజనులస్థితిగురించి ఒక సర్వే రిపోర్టు తయారు చేయించాలని కోరుతున్నాను. ఇది ఒకటే హరిజనులను ఆకమిటి రిపోర్టు నుండి రక్షించటానికి విలువుండేదని మనవిచేస్తున్నాను. ఈనాడు హరిజనులలో ఎంతశాతానికి ఇండ్లస్థలాలు ఇవ్వబడ్డాయి, ఎంతశాతానికి స్కాలర్ షిప్స్ ఇవ్వబడ్డాయి హరిజనులలో ఎంతమంది పిల్లలు 5 వ తరగతి వరకు చదువు కొంటున్నారు, ఏంతమందికి S.S.L.C. చదువుకొన్నారు, ఎంతశాతం గ్రాడ్యుయేట్స్ అయ్యారు, ఎంతమందీ ప్రొఫెషనల్‌కోర్సులు చదివారు, ఎంత మంది ఉద్యోగాల్లోవున్నారనిచూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యోవంతుకూడా ఉద్ధరించలేదని చెప్పవలసివస్తుంది. అలాంటిపరిస్థితిలో ఈ రాష్ట్రంలో మాలలను షెడ్యూల్డ్ కాస్‌టునుండి తీసివేయాలంటే అదీ తప్పనిసరిగా ఈ జనంలో 30 మందిగావున్నవారికి కావలసినసౌకర్యాలు మేము కల్పించము అని నిష్కర్షగా చెప్పడమేఅవుతుంది హరిజనుల, వారిఉద్ధరణ మనసులో వుంటే తప్పనిసరిగా ఆకమిటి రిపోర్టును వ్యతిరేకించాలని మనవిచేస్తున్నాను. హరిజనగతి ఈనాడు మంత్రిగావుండి ఇంతవరకు యీకమిటి రిపోర్టుగురించి ఒక అభిప్రాయం చెప్పినందుకు విచారిస్తున్నాను. వెల్‌పేర్‌స్టేటు అని చెప్పారు వారి వెల్‌పేర్ ఏమిచూస్తున్నారు. ఇది ఇలా కంటిన్యూ కావలసిందేనా? ఈ ప్రభుత్వం వారి వెల్‌ఫేర్ చూస్తున్నామని అనవలసిందేనా? హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులకు ప్రత్యేకంగా శ్రద్ధవహించి ఈ గవర్నమెంటు ప్రణాళికలు వేస్తామంటున్నారు ప్రణాళికద్వారా వారిని అభివృద్ధిచేయటానికి ప్రయత్నిస్తారా? కొన్ని గ్రాంట్సు పెడతామని అంటున్నారు అలా అంటూనే ఎమర్జన్సివచ్చిందనే, యుద్ధంవచ్చిందనే మాటతో సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించిన యాక్టివిటీస్‌కు సంబంధించిన డబ్బులో కోతకోశారు.

లక్షల రూపాయలు, కోట్ల రూపాయలు Contracts ద్వారా Revised Estimates ద్వారా ఖర్చు పెడుతూవుంటే పేద వారికి యిచ్చిన డబ్బు Cut చేయవలసిన అవసరము కలిగిందా ? మంత్రిణిగారు యిచ్చిన Statement లో నాలుగు కోట్లు కేంద్ర పథకాలలో తగ్గించినట్లు చెప్పారు. అంటె అర్థము ఏమిటి ? ఏదైన కోతవచ్చినప్పుడు పేదవారి సముద్ధరణ కొరకు ఖర్చు పెటాలనుకున్న దానిని కొత పెట్టవలసిన అవసరమువచ్చిందా? అలాంటి కోత అంగీకరించడానికి వీలులేదు. తప్పనిసరిగా మంత్రిణిగారు ఎదిరించవలసివుండవసినది. Social welfare activities యెక్కువగా అభివృద్ధి చేయవలసిన అవసరముంది. ఇండ్ల స్థలాల విషయము చాలా మంది చెప్పారు. ఎన్ని ఇండ్ల స్థలాలు యిచ్చారో, ఎన్ని కట్టబడ్డాయో లెక్క వేయుమని అడుగుతున్నాను. ఇది పేదవారి ప్రభుత్వము అని పెద్దగా చెబుకొంటున్నారు. నిజంగా అలాగైతే హరిజనులకు ఎందుకుగాను యిండ్లు కట్టించడానికి ప్రయత్నము చేయలేదు. ఈనాడు 1,000 కోట్ల రూపాయలు యిండ్లు కట్టడానికి అని పెట్టారు, ఎవరికి కడుతున్నారు. పట్టణాలలో కడుతున్నారు, వద్దని చెప్పను సామాన్య ప్రజానీకానికి కడుతున్నారు Hyderabad city లో hut dwellers సుమారు లక్ష మంది యిండ్లు కట్టుకో లేకుండావున్నారు. ఎక్కడ దిక్కులేకుండా వున్నారు. వారి సమస్యలు పరిష్కరించగలిగారా ? అలాగే గ్రామ సీమల్లోవున్న హరిజనులు దిక్కు మొక్కులేకుండావున్నారు. వారికి యిండ్ల వసతి కల్పించారా ? సాధ్యము కాదంటున్నారు రు 500 లు, రు 1,000 లు యిస్తామన్నారు. Contractors కు యిచ్చారా అవి కట్టినట్లు కనబడడములేదు. ఉదహారణకు మా నియోజక వర్గములోని మెట్టపల్లిలో సుమారు 40 యిండ్లకు యిస్తామని 10 యిండ్లకు యిచ్చారు. ఈ పది యిండ్లుకట్టారా ? మొదలు పెట్టి ఏడు ఏండ్లు అయింది. ఇంతవరకుకాలేదు. దీనికి ఎవరు బాధ్యులని మంత్రిగారిని అడిగితే జిల్లా పరిషత్తు అంటారు. జిల్లా పరిషత్తును అడిగితే పంచాయతీ సమితి అని చెబుతారు. వారినిఅడిగితే మాదగ్గర ఆ file లేదంటారు ఎక్కడ పోయింది. యీ file కి ఎవరు బాధ్యులు ? ఈ ప్రభుత్వములో భాధ్యత వహించి యిది మేము చేస్తామని చెప్పేవారు ఎవరులేరు. క్రిందనుండి పైదాకా యీలాగే బాధ్యతారహితంగా వెళ్లిపోతుంది. భాధ్యత తీసుకోకపోవడమె యీ ప్రభుత్వ కార్యక్రమములో వుంది. చిత్తూరు జిల్లాలో కోటప్రక్కన దగ్గిర ఒక కాలనీ 40, 50 యిండ్లు కట్టాలని 9 ఏండ్లనుండి ప్రయత్నము చేశారు, ఇండ్లు కట్టియివ్వలేదు. అక్కడున్న వారు యిండ్లు పూర్తి అవుతాయని గుడిసెలు తీసివేశారు వర్షంవస్తే వుండడానికి వీలు లేకుండా వుంది. చెట్లక్రింద వుంటున్నారు. దాని ప్రక్కనే Co-operative Housing Colony అని కట్టారు ఎవరికైతే డబ్బువుందో కార్లువున్నాయో ఎవరితే వ్యాపారం చేసుకుంటున్నారో వకీలుగావుండి లక్షల ఆర్జిస్తున్నారో వారికి కావలసిన Colony కట్టారు. పేదవారికి ఏమిలేదు. వేలూరులో housing colony కట్టడానికి ప్రయత్నముచేశారు ఇంతవరకు పూర్తికాలేదు.

Contractors పేదహరిజనుల దగ్గఱ రు. 250 ల ప్రకారం తీసుకొని తిని వేసి దానిని పూర్తిచేయకుంటా వుంటే అడిగే దిక్కులేదు. అందుకు మీరు చెప్పేది ఏమిటి? ఎటుతిరిగి సక్రమంగా కట్టలేదు కట్టినవి పడిపోతున్నాయి కాబట్టి యింకావారికి యిండ్లు అక్కరలేదని మానివేస్తున్నారా? వేలకు వేలు యిండ్లు స్థలాలు యిచ్చారు. అవి ఏమికావాలి? రైతులకు లేకుండా వారికి యివ్వమని ఒప్పుకొన్నాము. మా నియోజకవర్గంలో 1,200 యిండ్ల స్థలాలు తీస్తున్నారు. మంచిదేకాని ఒక యిల్లు కట్టడానికి సౌకర్యములేదు. అడవిలో ఏదైన కంప గట్రా తెచ్చుకోవాలంటే Forest Department అడ్డంవస్తుంది. Permission లేదు. మీరు చేసే సౌకర్యము ఏమిటి? వారికి కావలసిన బిళ్ల, పెంకు యిచ్చారా? లేదు ఒడ్డెర, ఉప్పర, ఎరుకల ఏనాది, యీ లాంటి వారికి గోడలు కట్టుకోడానికి రు 100 లు యిస్తున్నాగే ఆ విధంగా యిచ్చినా యిండ్లు కట్టుకొని అందులో వుండేవారు. ఎందుకు పేదవారిని మోసపుచ్చుతారు. ఇది చాలా అక్రమమని మనవిచేస్తున్నాను. అది మంచి పద్ధతికాదు. నిజముగా పేదవారిని అభివృద్ధి చేయదలచుకుంటే దానికి ఒక కార్యక్రమము వుండాలి. పట్టణాలలో వుండేవారికి యిండ్లు కట్టించడానికి రు 1,000 కోట్లు ఖర్చుపెడుతున్నారు. కనీసము ఒక కోటి, రూపాయలు, యీ రాష్ట్రములో వున్నటువంటి పేదవారికి, హరిజనులకు, గిరిజనులకు ఎలా చూచుకొన్నప్పటికి యీ 20 ఏండ్లలో మీరు ఖర్చుపెట్టారా? పేదవారు ఎలాగ మిమ్ములను సమర్థించేది? పేదవారి ప్రభుత్వమని ఎలా పొగడాలో ఆలోచించాలి. ఇక వెనుకబడిన కులాలకు వర్గాలకు సంబంధించి మనవి చేస్తాను. మీకు Conviction అనేది వుందా? వెనుకబడిన వర్గాల కులాల List ప్రకటిస్తామన్నారు. ఎందువల్ల జాప్యం జరుగుతుంది? You have no conviction. As a matter of policy మీరు అంగీకరిస్తు న్నారు. ఆమాట చెప్పకపోతే విమర్శలు వస్తవని, ఓట్లురావని మీకు తెలుసు నిజంగా మీకు conviction లేకపోతే సాధ్యముకాదని చెప్పండి. ఓట్లువస్తే ఏమి? రాకపోతే ఏమి? కావలసింది conviction-ధర్మము మీద గాంధిగారు చెప్పినమాట మీద నిలబడి ముందుకు పోవాలి. ఈ వెనుకబడిన వర్గలవారికి సహాయంచేయాలని conviction వుంటేగూడ ఎందుకు ప్రకటించలేదు. చేవ్రాలు పెట్టడమే మిగిలిపోయిందని మొన్న చెన్నారెడ్డిగారు చెప్పారు. చేవ్రాలుపెట్టడానికి యిన్నిరోజులా? Social welfare కు సంబంధించిన ఉపన్యాసములో యిది వస్తుందనుకున్నాను. రాలేదు ఎందువల్ల ఆలస్యం జరుగుతుంది? ఇది అయిపోయిన తరువాత మిమ్ములను అడగడానికి ఏమి వుంది? వెళ్ళిపోతాము ఇంకొక Session వస్తుంది అతరువాత మళ్ళీలేదు. కాబట్టి భాధ్యతలేదు. అందువల్ల దీనికి సమాధానము చెప్పవలసి వుంటుంది. ఇక Old Age Pension విషయంలో ఆ Pension యివ్వడానికి మీరు అంగీకరించరు కాని దానిని మళ్ళీ ఆపివేశారు సుమారు 60 లక్షలు పంచిపెట్ట వలసివుంది. ఏదో ఎక్కడో ఒకటి రెండు mistakes జరుగు తున్నాయని మొత్తాన్ని ఆపివేస్తున్నారు. ఎక్కడైన contractor సక్రమంగా నడువక

పోతే మొత్తం contractors లేకుండా చేస్తారా? తిండిలేని వారికి దిక్కులేనివారికి Old Age Pension యివ్వాలని నిర్ణయం తీసుకున్నాము ఎక్కడైన అక్రమం జరిగితే బాధ్యులైనవారిని శిక్షించాలి. ఏమిజరుగుతుందో తెలియదు. ఎందువల్ల యింతమందికి యివ్వవలసి వస్తుంది, యిదంతా forgery అయి వుండవచ్చునని అనుకొని ఆవిధంగాచేస్తే రావలసిన వారికి కూడా రాకుండా పోతుంది. మీ దగ్గర Statistics లేవు. ఏ గవర్నమెంటు యిలాగ పని చేయదని మనవిచేస్తున్నాను. Old Age Pensions యివ్వాలనుకున్నప్పుడు యీరాష్ట్రములో ఎంతమంది Old Aged people వున్నారనేది మీ దగ్గర లెక్కవుందా? 65 ఏండ్లు నిండినవారుఎంతమంది వున్నారు లెక్కవేసుకొని వున్నట్లయితే వారి applications ను బట్టి ఎంత ఖర్చు అవుతుందో లెక్క వేసుకొనివుండేవారు. అప్పుడు మీకు తెలిసేది కాని మీ దగ్గర లెక్కలేదు, ఏదో రూ. 5, రూ. 10 లు రావలనే ఉద్దేశముతో ఎవరో పెట్టుకుంటే అందరు వారిని support చేస్తున్నారనే ఒక సందేహములో మీరు పడి యివ్వవలసిన డబ్బు యివ్వడంలేదు. యిది సరైన పద్ధతికాదు, కాబట్టి ముందు అందరికి యివ్వండి, ఎక్కడైనా అక్రమం జరిగితే వారికి యివ్వకుండా చేయండి. అవసరమైతే punish చెయాలని మనవి చేస్తున్నాను. పోతే వికలాంగులకు కూడా 65 ఏడ్లు రావలన్నారు. old age వల్ల suffer అయ్యేవారు లేరు, Infirmity వల్ల suffer అయ్యేవారులేరు, కాని old age వల్ల suffer అవుతున్నారు. పని చేసుకోలేకుండా వున్నారనే principle ను వారికి apply చేయాలి, వికలాంగులుగా వున్నవారికి శారీరకంగా బలం వుండవచ్చు, కానివారు పనిచేయడానికిలేదు, కాలు పోయినవాడు, చేయిపోయినవాడు, గ్రుడ్డివాడు, పనిచేయలేడు, అలాంటి వారికికూడా 65 ఏండ్లు నిండిన తరువాతనే సహాయం చెస్తామంటే అది సరైన పద్ధతికాదు, ఎవరైతే దిక్కులేకుండావున్నారో, ఎవరైతే పనిచేసుకోలేకుండా వున్నారో, వారికి ప్రభుత్వ రక్షణవుండితీరాలి. మంత్రిగారు యీ విషయము ఆలోచించి వికలాంగులుగా వున్నవారికి, age తో నిమిత్తంలేకుండా తప్పని సరిగా pension యివ్వాలని మనవి చేస్తున్నాను, ఇకపోతే child welfare కు సంబంధించి కొన్ని మాటలు చెప్పవలసివుంది, ఆస్ట్రేలియాలో చిన్నపిల్లలను పెంచుచున్న సంస్థలకు డబ్బుయిస్తున్నారు, మనదేశములోలేదు, ఇక్కడ 'దనే' గారువున్నారు ఆయనకు యీ Assembly అభినందనలు తెలుప వలసివుంది. వారు అరక్షితులైన స్త్రీలు బిడ్డలను కనినప్పుడు ఆ పిల్లలను పోషిస్తున్నారు, సుమారు 200 మంది బిడ్డలను పోషిస్తున్నారు, తాను తన సతీమణి అర్జించిన 50 వేల రూపాయలు పెట్టి ఆ బిడ్డలను పోషిస్తూ చదువు చెప్పించి, ఉద్యోగాలు యిప్పించి పెళ్లిండ్లు చేయిస్తున్నారు, ఈ ప్రభుత్వము చేయనటువంటి పనిని వారు చేస్తున్నారు, ఆయనను మనము సమర్థించవలసివుంది. చిన్న చిన్న బిడ్డలను ఎక్కడైతే పెంపకము చేస్తున్నారో వారికి తప్పనిసరిగా సౌకర్యాలు కల్పించాలి, ఒక్క ఆస్ట్రేలియాలోనేగాదు, ఎన్నో యూరప్‌దేశాలలో యిలాంటి సంస్థలకు సహాయము చేస్తు

న్నారు, వారానికి ఒక బిడ్డకు పదిషిల్లింగుల చొప్పున యిస్తున్నారు, మనము అంత యివ్వకపోయినా కొంతఅయినా యివ్వడానికి ప్రయత్నము చేయాలి, ఇకపోతే యీ దేశములో చెవిటివారు చాలామంది వున్నారు, dumb people వున్నారు, ఎక్కడో ఒక school ను పెట్టి లేకపోతే ఒక అభివృద్ధి కేంద్రమును పెట్టి అందులో ఏదో 15 మందిని వుంచి చెవిటివారికి, గ్రుడ్డివారికి, మూగ వారికి సహాయం చేస్తున్నామని చెప్పడంతప్ప యీ రాష్ట్రము లో వున్నవారందరికి సౌకర్యాలు కలుగజేయడానికి ప్రయత్నం చేయడము లేదు, డెన్మార్కులో ఒక పద్ధతివుంది, ఎక్కడైనా ఎవరైన చెవిటివారు, గ్రుడ్డివారు, మూగవారు వుంటే వెనువెంటనే ప్రభుత్వము వారికి సౌకర్యాలు కల్పిస్తుంది. Applications పెట్టుకున్న వారికే గాకుండా రాష్ట్రములో ఎంతమంది అలాంటివారున్నారో, నిరుపేదలకు మాత్రమే, వారందరికి అలాంటి సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నము చేయాలి, మరొకటి కూడా చెప్తున్నాను. యిప్పుడు హైస్కూళ్ళలో, కాలేజీలలో యూనిఫారం పెట్టారు. కనీసం 2, 3 యూనిఫారములువుంటేగాని సాధ్యంకాదు, పేద వాళ్ళు యూనిఫారములు వేసుకు రావాలంటే ఎక్కడ వీలుఅవుతుంది. ఎందువల్ల మనం యూనిఫారములు యిచ్చేదానికి ప్రయత్నం చేయకూడదు? అలా యివ్వలేనప్పుడు వాళ్ళను బలవంతం చేసి యూనిఫారము కొనుక్కొని రమ్మంటే ఎక్కడనుంచి కొనుక్కొని వస్తారో ఆలోచించాలి, డొమినికన్ రిపబ్లిక్‌లో School Clothing scheme అని ఒకటివుంది, దానివల్ల అక్కడ పేద పిల్లలు ఎంతమంది వున్నారో లెక్కతీసి వాళ్లకు కావలసినటువంటి బూట్లు, దుస్తులు వగైరా యిస్తున్నారు. అలాంటి సౌకర్యాలే యిక్కడ కూడా పేద పిల్లలకు కలుగ జేయాలని మంత్రిగార్ని కోరుతున్నాను, అంతే కాదు పేదవాళ్ళుగా వున్నటువంటి గర్భవతులు వున్నారు, ఈ గర్భవతులుగా వున్నటువంటి వారు దగ్గరలో వున్న ఆసుపత్రికి పోవడానికి వీలులేకుండా చిక్కులు పడుతున్నారు, మెటర్నటిసెంటర్లలో చాలా యిబ్బందిగా వున్నది. ఎక్కడైనా ప్రత్యేకంగా మేటర్నటీ సెంటర్లు వుంటే తాము ప్రసవించాలంటే ఖర్చు పెట్టు కోవాలంటే కష్టంగా వున్నది, మేటర్నటీ బిల్లు మనం యింత వరకు యివ్వడంలేదు, కాని యితర దేశాలలో ముఖ్యంగా న్యూజిలాండులో యిలాంటి పరిస్థితి వున్నది, అక్కడపేదవాళ్ళు ఆసుపత్రికి పోవాలంటే వాళ్ళకు కావలసినటువంటి ఖర్చులకు charges, మరల 15 దినాలు ఆ సెంటర్సులో వుండడానికి అయ్యే ఖర్చులు యిస్తున్నారు. అలాగే మనం కూడా పేదవాళ్ళకు యిచ్చేటట్లయితే చాలా బాగుంటుంది, అంతేకాదు మన ప్రక్కనవున్న పాకిస్తాన్‌లో కూడా మనకంటే ఒక అభివృద్ధికరమై నటువంటి విషయము చేస్తున్నారు, వాగ్‌నేట్సుగా వున్నటువంటి బిడ్డలకు రక్షణలేదు, ఎక్కడ పడితే అక్కడ తిరుగుతుంటారు, వాళ్ళకు చదువుగాని, భవిష్యత్తుగాని ఏమీలేదు, బస్సుస్టాండులలో గాని రైల్వేలలోగాని బిక్షాందేహి అని వస్తుంటారు, రైల్వేస్టేషనులలో అక్కడ పులిఆకులు తీసుకుని అన్నం తింటూంటారు, 20 ఏళ్ళ స్వాతంత్ర్యం తరువాత మన బిడ్డలు బస్సు

స్టాండుల్లోను, రైల్వేలలోను కుక్కలతో పోటీపడి పులిఆకులు తింటున్నారు అంటే తప్పకుండా మనం అవమానం పడాలి, సిగ్గుపడాల్సి వుందా లేదా చెప్పండి. ప్రభుత్వం అలాంటి బిడ్డలను రక్షించడానికి ఎందుకు పూనుకోదని మనవి చేస్తున్నాను, ఈ సామాన్య జనాన్ని ఎప్పుడు అయితే ప్రభుత్వం ఉద్ధరించడానికి ఎన్నడైతే పూనుకుంటుందో అప్పుడు ప్రతిపక్షంలో వున్నటువంటి మేమందరంకూడా సమర్థించడానికి సంసిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను, యింకగణాంకశాఖను గురించి కొంత మనవిచేస్తాను. గణాంక శాఖలో పూర్తిగా లెక్కలసేకరణ అంతా కూడా యీనాడు గ్రామకర్ణాల మీద ఆధారపడివున్నది, మొన్న ఏ. సి. సుబ్బారెడ్డిగారు కూడా ఈ లెక్కలను నమ్మనని చెప్పారు, నమ్మని లెక్కలపై ఆధారపడి ఈ ప్రభుత్వం బ్రతుకుతోంది, లెక్కలు సక్రమంగా లేకపోయినట్లయితే ధరలు ఎట్లానిర్ణయిస్తారు, వ్యవసాయ కూలీల కనీస వేతనాలు ఎట్లానిర్ణయిస్తారు, యే విధంగా కౌలురేటు నిర్ణయంచేస్తారు, ప్రాథమికంగా మీకు సర్వేలేదు, మీ దగ్గర లెక్కలు లేవు, లేనటువంటి లెక్కల మీద ఆధారపడి దేశాన్ని నాశనం చేస్తున్నారు, అందువల్ల నేను చెప్పేది ఏమిటిఅంటె ఈ గణాంకశాఖను పటిష్ఠము చేయాలి. దానికి సంబంధించి లెక్కలు తీసేదానికి కావలసినటువంటి మెషినరీని యేర్పాటు చేయాలి. ఒక్క విషయం నేను చెపుతున్నాను. కరువు ఎప్పుడు వస్తుందో దేశంలో ఏమి జరుగుతుందో మీకు తెలియదు. వచ్చిన తరువాత ఆందోళనచేసిన తరువాత, మంత్రుల కార్లకు అడ్డంగాపడిన తరువాతగాని మీకు తెలియదే? ఎందువల్ల వర్షపాతానికి సంబంధించి అయినా తెలుసుకోరు. యితర దేశాలలో ఎంత వర్షం పడుతుంది ఎన్నిరోజులు ఆ తేమ నిలుస్తుంది అది పైర్లకు ఎంతవరకు ఉపయోగపడుతుంది అనే లెక్కలు తీస్తున్నారే. మీరు తాలూకా హెడ్‌క్వార్టర్సులో వర్షపాతానికి ఒక బుడ్డి పెట్టారు. దానిలో నీరు పడితేనే అది వర్షపాతం అని తెలుస్తుంది. బ్లాకులలో ఎక్కడైనా వర్షపాతానికి సంబంధించిన సాధనంపెట్టి లెక్కలు తీసుకుంటున్నారా? ఏమీ లేదు? యీలాంటి పరిస్థితులలో మీరు పడిపోయివున్నారు. అంతేగాదు. ఈ గణాంకశాఖలను గురించి మరొకటి వున్నది మీకు పట్టణాలలో పరిశ్రమలు కార్మికులే మీకు కావలసింది. కార్మికులను తప్పనిసరిగా చూసుకోవలసిందే. వారి క్షేమం కావలసిందే. కాని అలాంటి ప్రేమే గ్రామాలలో వున్నటువంటి వ్యవసాయ కూలీలమీదగాని, రైతులమీదగాని ఎందుకు చూపరు. అలాగ చూపదలచేటట్లయితే life indices తీసుకు వస్తున్నారా? లెక్కలు కడుతున్నారా? గ్రామాలలో గ్రామీణ ప్రజానీకానికిగాని, agricultural labour కు సంబంధించి life indices ఎందుకుగాను మీరు తయారు చేయరు. ఈ గణాంకశాఖను యింత పెద్దది పెట్టుకుని, యింతమంది డిప్యూటీ డైరెక్టర్సు, అసిస్టెంటు డైరెక్టర్లను ఎకానమిక్ ఇన్వెస్టిగేటర్సును పెట్టుకుని గ్రామాలలో life indices తయారు చేయలేకపోతే వ్యవసాయ కూలీలకు, కౌలుదార్లకు, రైతులకు సంబంధించిన సమస్యలను యేవిధంగా పరిష్కారం చేయగలరో మీరు ఆలోచించాలని మనవి చేస్తున్నాను, మరొక

విషయం చెప్పి నేను పూర్తిచేస్తాను. స్వాతంత్ర సమర చరిత్రను వ్రాయిస్తామన్నారు. మీరు దాన్ని ఇంగ్లీషులో వ్రాయిస్తున్నారు. ఇంగ్లీషులో వ్రాయించేటట్లయితే గ్రంధాలయాల్లో పెట్టడానికా? చదువుకునేదానికా? సామాన్య జనులు అందరముకూడా మన పూర్వులు స్వాతంత్ర్యంకోసం ఎలా త్యాగాలు చేశారు, నష్టాలు పడ్డారు, ఎలా జైళ్ళకు వెళ్ళారు, ఎలా ప్రాణాలు అర్పించారు అని తెలుసుకున్నప్పుడు మనదేశాన్ని అభివృద్ధి చేసేదానికి, మన దేశాన్ని పునర్నిర్మాణం చేసేదానికి, మనంకూడా అలాంటి శక్తియుక్తులతో త్యాగంతో ముందుకు వెళ్ళాలని, భావితరాలవారు రావాలనేగదా స్వాతంత్ర్య సమర చరిత్రను వ్రాయించేది. అటువంటి చరిత్రను ఇంగ్లీషులో వ్రాయిస్తే సామాన్య జనులు చదువుకోడానికి వీలుపడదు. కాబట్టి దాన్ని ఇంగ్లీషులో వ్రాయించిన దాన్ని వెంటనే తర్జుమా చేయించి వేల కాపీలు వేయించి తక్కువ ధరకు సామాన్య జనులకు అందజేయాలని కోరుతూ నాకు ఈ అవకాశాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఇ. బలరామరెడ్డి (గిద్దలూరు) :—అధ్యక్షా! సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును నేను బలపరుస్తూ నేను తమద్వారా కొన్ని ముఖ్య విషయాలు చెపుతాను. నాకన్న ముందు మాట్లాడిన సభ్యులు గ్రామాలలో నివసిస్తున్న హరిజనులు యిళ్ళ స్థలాల గురించి పడుతున్న యిబ్బందులు, sanction చేసే విషయంలో పడుతున్న జాప్యాన్ని గురించి చెప్పించారు. ఆ విషయంలో నేనుకూడా సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా జనాభాలోకూడా నానాటికి పెరిగిపోతున్న హరిజన జనాభా దృష్ట్యా హరిజనుల నివాస స్థలాల సమస్యకు ఒకశాశ్వత పరిష్కార మార్గం కనుక్కోవాలని నేను మనవి చేస్తున్నాను. ఒక దరఖాస్తు పెట్టుకున్నప్పుడు దాన్ని విచారించి జిల్లా Social Welfare Officer గా రెవిన్యూ Inspector ఆ తరువాత వారిదగ్గరనుంచి ఆ రిపోర్టు Collector కు వెళ్ళి అక్కడనుంచి ప్రభుత్వానికి వచ్చి ఈ నిర్ణయాలు అన్ని చెసేటప్పుడు చాలా జాప్యం జరుగుతోంది. అందువల్ల నేను ఒకసూచన చేస్తున్నాను. ప్రతి గ్రామంలోను ఈ సమస్యను యేనాటికైనా పరిష్కారం చేయవలసివుంటుంది. ప్రతి గ్రామములోను కొంతభూమిని హరిజనులకు ప్రత్యేకంగా కేటాయించి అక్కడ యేవిధమైన encroachments లేకుండా, దరఖాస్తులు పెట్టుకొన్నా లేకపోయినా హరిజనుల నివాసస్థలాల కొరకు ప్రత్యేకంగా ప్రభుత్వం దాన్ని కేటాయించి declare చేసి ఏదైనా హరిజనులకు నివాసస్థలాలు కేటాయించి యేర్పాటుచేసినట్లయితే దేనికి ఒక శాశ్వత పరిష్కారం వుంటుందని భావిస్తున్నాను. రెండవది గిరిజనహాస్టల్సు విషయంలో, ఈ గిరిజన్‌హాస్టల్సు విషయంలో పంచాయితీ సమితులకు funds allot చేస్తున్నారు యిది చాలాజాప్యం జరుగుతుందని అనేకమంది చెప్పుతున్నారు. Subsidy hostels విషయంలో అయితేనేమి, గిరిజన్‌హాస్టల్స్ విషయంలో అయితేనేమి రిక్లమేషన్ ఆఫీసర్లకే funds allotment చేసినట్లయితే బాగుంటుందని తమద్వారా మంత్రిగారికి మనవిచేసుకొంటున్నాను. తరువాత గిరిజనుల

విషయంలో స్వతంత్రం రాకముందు వారిపరిస్థితులు ఏవిధముగావున్నాయో ఈనాటికి అదేవిధముగా వున్నాయని చెప్పకతప్పదు. ముఖ్యంగా కోయలు, ఎరుకలు, యానాదులు తాలూకా ఆర్థిక, సాంఘిక, విద్యా పరిస్థితులు యిది వరకూ ఏవిధంగావున్నాయో యిప్పుడు అదేవిధంగావున్నాయి, ముఖ్యంగా రాజగోపాలనాయుడుగారు చెప్పినట్టు ఒక సర్వే చేయించి ఒక phased programme గా వాళ్ళను ఉద్ధరించేదానికి, అభివృద్ధిచేసేదానికి ఒక మార్గం కనుక్కుంటేనే తప్ప వేరేమార్గంలేదు. మన నల్లమలకొండలలో చెంచులు, ఎరుకలు, యానాదులు అక్కడక్కడ గుంపులు గుంపులుగా వుంటున్నారు. వాళ్ళను ఒకచోట చేర్చినట్లయితే వాళ్ళను సాంఘికముగా ఆర్థికంగా అభివృదిచేసేదానికి బాగావుంటుంది. వాళ్ళకు Schools విషయంలో అయితేనేమి, వైద్యవిషయంలో అయితేనేమి, ఆర్థికంగా వాళ్ళకు ఏదైనా కూపులు sanction చేసే విషయంలో అయితేనేమి ప్రభుత్వం కాస్తో కూసో ఖర్చు పెడుతోంది. దానికి ప్రభుత్వాన్ని అభినందించవలసిందే. కాని అది చాలా వృధాగా పోతోందని తమద్వారా ప్రభుత్వానికి చెపుతున్నాను. నలమల కొండలలో చెంచులు పెద్ద మంతనాలు చిన్న మంతనాలు అని 10 మైళ్ళ విస్తీర్ణంలో గుంపులు గుంపులుగా వుంటున్నారు. వీళ్ళందరిని ఒకచోటచేర్చి వారికి ఒక colony కట్టి వాళ్ల పిల్లలకు చదువు సంధ్యలు చెప్పించి వారిని సాంఘికంగా అభివృద్ధి లోకి తీసుకురావడం సాధ్యంకానిపని కాదు. ఇప్పుడు మనం చదువు సంధ్యలు చెప్పేదానికి schools పెట్టాం. ఆ teacher వృథాగా జీతం తీసుకోవడం తప్ప వేరే జరగడం లేదు. నేను practical గా కొన్ని చెంచు గ్రామాలకు వెళ్ళి చూచాను. Teacher చెపుతాడు నేను ప్రతిరోజు వేడుతున్నాను గాని అక్కడ చెంచు పిల్లలు వుండడం లేదు, నేను వెళ్ళే టప్పటికి ఏ అడవికో పోతున్నారు. నేను వెళ్ళి వెతికి తెచ్చుకోడానికి లేదు. ఇది సాధ్యపడని విషయమని ఉపాధ్యాయులు చెపుతున్నారు నేను చెప్పేది ఏమిటి అంటే దగ్గరవున్నటువంటి ఈ చెంచువాళ్లను ఒకచోట చేర్చి వాళ్లకు గ్రామ ప్రజానీకంతో సమానంగా వాతావరణం కల్పించి వాళ్లను సాంఘికంగా ఆర్థికంగా విద్యా విషయకంగా అభివృద్ధి చేయడానికి కృషిచేస్తే చాలా బాగుంటుంది. మనం పెట్టేటటువంటి డబ్బు వృథాగా పోకుండావుంటుంది. ముఖ్యంగా ఎరుక, యానాదులు మన forest కు వెళ్ళి వాళ్లదైనందిన వృత్తిఅయిన నిత్య జీవితావసర వస్తువులైన కలప, ఎదురు కొట్టి తెచ్చు కొనుట చాలా కష్టంగావుంది. అడవులకు వెడితే forest వాళ్ళు, వాళ్ళ మీద కేసులు పెడుతున్నారు. వారికి వ్యక్తిగతంగా Labour Societies గా యేర్పడి ఆర్థికంగా ఏదైనా contract చేసుకునేటటువంటి స్తోమతు వారికి లేదు. అందువల్ల ప్రభుత్వమే ఎక్కడయితే ఈ scheduled tribes ఎక్కువగా వున్నారో అక్కడ వాళ్లందర్ని ఒకచోట చేర్చి వాళ్ళకు ఏదైనా cottage industry పెట్టినట్లయితే బాగుంటుంది. ఉదాహరణకు నా నియోజక వర్గంలో దిగువ మెట్ట వుంది. అది కొండప్రాంతం. అక్కడ

వెదురు విస్తారంగా దొరుకుతుంది. అక్కడ అనేకమంది ఎరుకలు, యానాదులు, ఏంచులు వున్నారు. వారికి ప్రభుత్వం ఒక colony యేర్పాటు చేసినట్లయితే మన రైతాంగానికిగాని యితరులకుగాని అవసరమైనటువంటి అనేక రకాలుఅయిన వస్తువులు తయారుచేయవచ్చు. వాళ్ళ దైనం దిన వృత్తులు వాళ్ళు చూసుకోవలసిన అవసరం వుండదు. ప్రభుత్వమే ఒక చిన్న cottage industry యేర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. ముఖ్యంగా నా నియోజక వర్గంలో వెదురు సౌలభ్యంగా విస్తారంగా దొరుకుతుంది కాబట్టి అక్కడ ఒక cottage industry యేర్పాటు చేయడానికి ప్రభుత్వ ప్రయత్నిస్తుందని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుతున్నాను.

శ్రీ వై. పెద్దయ్య (దేవరకొండ):—అధ్యక్షా! ఈ బడ్జెటు కేవలం నామకార్థం అని చెప్పవచ్చు. ఎందుకంటే కనీసం 100 సంవత్సరాలనుంచి నైజాం ప్రభుత్వంనుంచి, 18, 20 ఏళ్ళు కాంగ్రెసు పరిపాలనలో వెనుకబడిన జాతులకు ముఖ్యంగా హరిజనులకు ఆర్థికంగా, విద్యా విషయకంగా ఎటువంటి సౌకర్యాలు లేక ముందుకు రానప్పటికీ కనీసం హరిజనులకు యిళ్ళ స్థలాలుకూడా యివ్వలేని ప్రభుత్వాన్ని demand ను ఎలా బలపర్చాలో అర్థం కావడంలేదు. మాకు జిల్లా పరిషత్తుల్లోను, పంచాయితీ సమితుల్లోను ప్రాతినిధ్యం వున్న . నల్గొండ జిల్లా పరిషత్తులో దాదాపు 4 సంవత్సరాలనుంచి ఈ social welfare కమిటీలో హరిజనుల యిళ్ళ స్థలాలగురించి వస్తున్నది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో హుజూరునగరులో ఒకటి, రెండు కేసులు పరిష్కారం అయినాయి కాని జిల్లా మొత్తం మీద 100 కేసులు వున్నప్పటికి ఒక్క కేసుకూడా పరిష్కారం కానటువంటి పరిస్థితి వున్నది. ఈ నాటికికూడా అవి పరిష్కారం అవుతాయో లేదో కూడా తెలియదు. దీనికి భూమిని ఎవరు select చేయాలోకూడా ప్రభుత్వానికి యింతవరకూకూడా ఒక idea లేదని చెప్పవచ్చు. డిప్యూటీ కలెక్టరుకు గాని, social welfare officers కు గాని తహశీలుదారుకుగాని ఎవరికి కూడా బాధ్యత లేకుండా వుండ.

(The quorum bell was rung)

నేను ఈ మధ్య తాడేపల్లిగూడెం వెళ్ళాను. అది తాలూకా హెడ్‌క్వార్టరు. ఆంధ్ర జిల్లాల్లో వున్నటువంటి హరిజనుల పరిస్థితి ఎట్లావుందో హరిజనుల స్థితిగతులు ఎట్లా వున్నాయో తెలుసుకోడానికి తాడేపల్లిగూడెంలోవున్న హరిజనవాడకు వెళ్ళాను. అక్కడ మురికివాడల్లో వాళ్ళ గుడిసెలు వున్నాయి. వాళ్ళ యిళ్ళముందే పెంటవుంది. ఒకాయన కౌన్సిలరు వున్నాడు అయన యింటిముందుకూడా పెంటవుంది. ఏమయ్యా పెంట పోసుకోడానికి వేరే స్థలం లేదా అని అడిగితే నేను కౌన్సిలర్ అయినప్పటికీ నాకు వేరేపెంట పోసుకోడానికి స్థలం లేకుండా వుందని అన్నాడు. పెంట అట్లా వున్నందువల్ల కలరా, అమ్మతల్లి మొదలైనవన్నీ వారికే. వైద్య సౌకర్యాలుకూడా

వారికి అంతంత మాత్రమే. అదేవిధంగా మంచినీళ్ళ విషయంలో, తాడేపల్లి గూడెంలో హరిజనవాడలో ఒక్క బావికూడా లేదన్నమాట. వారికి అక్కడ గోదావరి కాలువ వున్నది. బట్టలు అందులోనే వుతుకుతారు, గొడ్లను అందులోనే కడుగుతారు. అందులోని నీరే వీళ్ళు త్రాగుతారు. నేను 3 రోజులు వున్నాను. ఆ నీళ్ళు నోటిలో పోసుకోలేక పోయాను. మరి వారు ఎట్లా భరించుకుని త్రాగుతున్నారో అర్థంకాదు. కనీసం అక్కడ ఒక్క బావికూడా లేదు. పరిషత్తులు, సమితులు special గా బావులు యివ్వడంలేదు. సమిష్టి బావుల్లో నీరు తెచ్చుకోవాలని చెపుతున్నారు. సమిష్టి బావులకు పోవడానికి స్వేచ్ఛ మాత్రంలేదు. స్వాతంత్ర్యం మటుకు వచ్చింది గాని వారికి స్వేచ్ఛలేదు. వాళ్ళకుయిళ్ళ స్థలాలులేకుండా యిళ్ళు కట్టుకోడానికి అవకాశం లేకుండా పోయింది. అదేవిధంగా మంచినీళ్ళ విషయంలో కూడా, సమిషి బావుల్లో నీళ్ళు తెచ్చుకోమంటున్నారు, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో ఎక్కడైనా యిది జరుగుతోందా? అందుచేత నేను ప్రత్యేకంగా హరిజనులకై కొన్ని మంచినీటి బావులు కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా హరిజన హాస్టల్సు, జిల్లా కేంద్రాలలో తప్ప హరిజన హాస్టల్సు లేవు. General హాస్టల్సులోనే వారి పిల్లలను చదువుకోమంటున్నారు గాని వేరే సౌకర్యం లేదు. గ్రామాల్లోను, పల్లె ప్రాంతాల్లోను వున్నటువంటి పేద హరిజనులుగాని, లంబాడీలుగాని, గిరిజనులుగాని చదువుకోడానికి అవకాశం లేదు. అక్కడ వాళ్ళకు చదువుకోడానికి లేక చాలా యిబ్బంది పడుతున్నారు. హరిజన మంత్రిగారు శ్రీ రాఘవులుగారి గ్రామం దగ్గర వున్న గ్రామాలు అభివృద్ధి అయినట్లు మంత్రిగారు చెబుతున్నారు. కాని అభివృద్ధిమాత్రం జరిగినట్లుగా కనపడడం లేదు. అక్కడ వారు మానవులనిపించుకోడానికి కూడా అర్హత లేనటువంటి పరిస్థితివుంది అక్కడ. హాస్టల్సులో వుండేవారికి మంచి ఆహారం సప్లయి చేయడంలేదు. వారు సరైన ఆరోగ్యం లేకుండా వున్నారు. కనుక కొంతమంది హాస్టల్సునుండి వెళ్ళిపోవడం జరిగింది. హాస్టల్సు సక్రమంగా maintain చేయాలి. దానిని గురించి ఉత్తర్వులు పంపించారు. ఆదంతా ఒక దందాగా వున్నదని చెప్పవచ్చు. ఇదంతా హాస్టల్సులో వుండేవారి అభివృద్ధి కోసంకాదు. వారి agents బాగుపడడానికి చేస్తున్నారు. హరిజనులు ఎవరయినా యీ రోజు పటేలుగాని, పట్వారీగాని పనిచేస్తున్నారా అని అడుగుతున్నాను. ఎవరయినా ప్రజలమన్ననలను పొంది సర్పంచ్‌గా పనిచేస్తే, వారిపై అవిశ్వాసం తీసుకొనివచ్చి నిర్బంధంలో పోలీసులపాలుచేసి రాజీనామా యిచ్చేవరకు వారిని వదలడం లేదు. ఆనాడు తురకల పరిపాలన జరిగింది. ఈ రోజు రెడ్ల పరిపాలన జరుగుతున్నది. ఇదంతా ప్రభుత్వాన్ని నిలబెట్టుకొనుటకు జరుగుతున్నదిగాని హరిజనుల అభివృద్ధికొరకు కాదని మనవి చేస్తున్నాను. హరిజనులకు మంత్రివర్గంలోను, శాసన సభ్యులుగా రావడానికి అవకాశం యిచ్చామని చెబుతున్నారు. మంత్రివర్గంలోవున్న హరిజన మంత్రిగారు స్వేచ్ఛగా పనులు చేయడానికి వీలులేదు.

బ్రహ్మానందరెడ్డిగారి సలహా ప్రకారం పనులు చేయాలి. ఇకముందైనా హరిజనులను ముందుకు తీసుకుపోతారనే ధైర్యంకూడా లేదు. బంజరు భూముల సమస్య నేటికి పరిష్కారం చేయలేదు. సామాన్యంగా హరిజనులు యీ బంజరు భూములను సాగుచేసుకుంటున్నారు. కాని వారిదగ్గరనుండి ఆ భూములను కాజేయడానికి అనేక వత్తిడులు తీసుకుని వస్తున్నారు. మీ ఆశయాలను బలపర్చుకుంటూ, మిమ్ములను నమ్ముకుంటూ వున్నారు హరిజనులు. వారి బాగోగులను యెవరూ ఆలోచించడంలేదు. ఈ రోజు హరిజనులకు ఉద్యోగం కొరకు ప్రయత్నం చేసుకోవాలంటే—అందుకు కావలసిన certificate కొరకు officers చుట్టూ తిరిగి విసుగు చెందుతున్నారు. H. S. C. pass అయినవారు నాగార్జునసాగర్‌లో రాళ్ళు మోసుకొని జీవిస్తున్నారు. కావాలంటే వారిపేర్లనుకూడా యివ్వగలను. ఇప్పటికైనా plan లో ఒక మార్పు తీసుకునివచ్చి హరిజనులకు మేలు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. గంగిశెట్టి. (అల్లవరం)—అధ్యక్షా, విముక్తజాతుల సంక్షేమ శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. పిట్ట కొంచెం, కూత ఘనమన్నట్లు యీ శాఖనుగురించి రెండురోజుల చర్చ కావించడంవల్ల అర్థమవుతున్నది. దీనికి కేటాయించిన 5 కోట్ల రూ. లు చాలా తక్కువని గౌరవసభ్యులందరికి తెలుసు. ఈ జాతుల వారికి రకరకాలైన పేర్లు వున్నాయి. అయినప్పటికీ బాపూజీవారికి హరిజన అనే పవిత్రమైన పేరు పెట్టారు. హరిజనుల యిండ్ల స్థలాలకు గాను 1964-65 సంవత్సరంలో 30 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ బడ్జెటులోకూడా ఆదేవిధంగా చేశామనే విధంగాచెప్పారు. 20 జిల్లాలలో వున్నజనాభాలో 7 వ వంతుగా వున్న హరిజనులకు కేటాయించబడిన 30 లక్షల రూపాయలు చాలవని ప్రభుత్వానికి తెలుసు. స్వరాజ్యంవచ్చి 18 సం॥లు అవుతున్నది. ఈ నాటికీ హరిజనుల యిళ్ళ స్థలాల సమస్య పరిష్కారం కాలేదు. ఈ సంవత్సరం కోటాపోను, ప్రస్తుతం priority list ప్రకారం 10 లక్షలు మా జిల్లా పరిషత్తులో యివ్వడం జరిగితే ఒక్క తూర్పుగోదావరి జిల్లాలో list దాఖలా భర్తీ చేయగలుగుతామని తీర్మానంచేసి Social welfare వారికి పంపించడం జరిగింది. అటువంటి పరిస్థితులలో ఈ పది లక్షల రూపాయలు తూర్పు గోదావరి జిల్లాకుయిచ్చి అక్కడ అశేషమైన జనాభాకు సహాయపడాలని కోరుతున్నాను. తూర్పు గోదావరి జిల్లాలో 10 వేల నుంచి 15; 20; వేల వరకు ఎకరం కిమ్మతు ఉన్నది. కాబట్టి అక్కడ ఎక్కువడబ్బు కావాలి. ఆ 10 లక్షలు యిచ్చి ఆ జిల్లాలో ప్రస్తుతం ఉన్న లిస్టుపూర్తి చేయడానికి ఏర్పాటు చేయించాలని అర్థిస్తున్నాను.

హాస్టల్సు, స్కాలర్‌షిప్స్, బోర్డింగ్ గ్రాంట్సు ఉన్నవి. బోర్డింగ్ గ్రాంటు రు 15 ల నుంచి గత సంవత్సరం రు 17 లు, ఈ సంవత్సరం రు 20 లు పెంచారు. కాని ప్రస్తుత ధరవరలలో రు 20 లు గూడా చాలదు ఈ సంవత్సరం బడ్జెటులో అయినా సాధ్యమైనంత వరకు రు 25 లు అయినా బోర్డింగ్ గ్రాంటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

స్కాలర్‌షిప్స్ విషయంలో రెసిడెన్షిల్ స్కాలర్‌షిప్స్ హాస్టల్సులో ఉండె బోర్డింగుకు రు 150 లు యిచ్చే పరిస్థితి ఉన్నది. ఇప్పుడుకూడ అదే యిస్తున్నారు. బోర్డింగ్ గ్రాంటు రు 20 లు యిస్తూ యీయనకు రు15 లు కూడ యిస్తుంటే తక్కువ భోజనం చేస్తాడా అని ప్రభుత్వం గాని డిపార్టుమెంటుగాని గుర్తించకపోవడం అన్యాయం. రెసిడెన్షల్ స్కాలర్ షిప్స్ కూడ రు 20 లు చొ॥ యివ్వండి రు 25 లు బోర్డింగ్ గ్రాంటు యిస్తే యీ స్కాలర్‌షిప్స్ కూడ రు 25 లు చొ॥ యివ్వాలని కోరుతున్నాను.

తూర్పు గోదావరి జిల్లాలో వెల్ ఫేర్ డిపార్టుమెంటు తరఫున ఎలిమెంటరీ స్కూల్సు ఉన్నవి. అవి ఇప్పుడు సమితులలో ఉన్నవి. వెల్ ఫేర్ డిపార్టుమెంటు తరఫున అనాతవరం గ్రామం లో మిడిల్‌స్కూలు యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం గవర్నమెంటు ఆలోచించి సోషల్ వెల్ ఫెర్ హైస్కూలు ఉండడం ఆవసరం అని భావించి అక్కడ హైస్కూలు యివ్వడం జరిగింది. ఆదెవిధంగా upgrade చేసినప్పుడు దానితోబాటు B.Ed., అసిస్టెంటు ఉండటం—పద్ధతి. అక్కడ upgrade చేసింది సంవత్సరం గడిచిపోవడం B. Ed. Assistant ను యివ్వకపోవడం చాలా అన్యాయమని—యీ హవుస్ ద్వారా వారిదృష్టికి తెస్తున్నాను.

సోషల్ వెల్ ఫెర్ సమితిలో హీనస్థితిలో ఉన్నది. బిల్డింగును గురించి సమితులకు ఎక్కువ instructions యిచ్చి చేయించాలని అభిప్రాయం కలుగుతోంది. ఈ సంవత్సరం గవర్నమెంటు హాస్టల్సు 50 ఓపెన్ చేయబోతున్నారని చెప్పారు. అలాంటప్పుడు అమలాపురంలాంటి పట్టణం లో వివిధ విద్యా వసతులు కలిగినచోట, కాలేజి కూడ ఉన్న ప్రాంతంలో గవర్నమెంటు హాస్టల్ ఉండటం అవసరమనేది ప్రభుత్వం గుర్తించవలెనని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. బసప్ప (మదూర్)—అధ్యక్షా, ఈనాడు హరిజన, గిరిజన, సమాజాభివృద్ధి కొరకు ప్రతిపాదించిన డిమాండును బలపరుస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకురావలని కోరుతున్నాను.

రాజగోపాల్‌నాయుడు మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వానికి సూచించారు. ఈ మధ్య సోషల్ సర్వీసు శాఖ మినిస్టరుగారు ప్రతి జిల్లాకుపోయి ఈ హరిజన జాబితాను హెచ్చుతగ్గుచేసేదానిని అభిప్రాయంగురించి కొన్ని విషయాలు సేకరించారు. ఆదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి కూడ ఏవోసూచనలు యిచ్చినట్లు పేపర్సు ద్వారా చూశాము. అందులో మాల మరియు మోచె కమ్యూనిటీ డిలీట్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఇక్కడనుంచి ప్రతిపాదించినట్లు తెలిసింది. నేను ఒక విషయం సూచించాలి. ఈ కులాల ప్రాతపదిక ఎప్పటినుంచి వచ్చింది ? ఎందుకు వచ్చింది ? ప్రజా ప్రభుత్వం ఏర్పడినతర్వాత వీరికి ఎందుకు ఇటువంటి సౌకర్యాలు రిజర్వేషను ఉండాలని మహాత్మగాంధి, పండితనెహ్రూ, ఇంకా పెద్దలు. ఈ జాబితాను

ఆధారపడి తయారుచేశారో చూస్తేనాకు తెలిసినంతవరకు కొన్ని విషయాలు చెబుతాను ఈ మాల కమ్యూనిటీ హరిశ్చంద్ర మహరాజు కాలంనుంచి మనకు తెలుసు; హరిశ్చంద్రుని యొక్క సత్యత్వం పరీక్షించెకొరకు—కాశీ పట్టణం మాల లోహిదాసుకు ఆయన సేవకుడుగా ఉండి సత్యత్వం ప్రకటించు కొన్నాడు. మాల కమ్యూనిటీ త్రేతాయుగం నుంచి వచ్చింది. తరువాత ద్వాపరయుగంలో విరాట్‌నగరరాజు—మాల కమ్యూనిటీ వాడు—ఆనాడు పాండవులు విరాట్‌నగరంలో అజ్ఞాతవాసం గడిపి వారియొక్క సత్యత్వం ప్రకటించుకొన్నారని నిరూపిస్తున్నది. కలియుగ ప్రారంభంలో కళ్యాణ బసవేశ్వరుడు—జగద్గురువు అనిపించుకున్న మహాపురుషుడు—ఆయనకాలంలో బిక్కలరాజు కాసీరాజు—కళ్యాణబసవేశ్వరుడు తనముఖ్య శిష్యులలో ఈ అరుగురు తక్కువజాతి వారిని తీసుకొని తమ ప్రక్కన ఉంచుకొని భోజనంచేసిన నిదర్శనాలు కళ్యాణ బసవేశ్వరపురాణంలో ఉన్నవి. ఈ తక్కువ జాతివారు—మాల, మోచి, బెస్త, మేదరి, మంగలి—ఈ తక్కువ కులాలవారు ఆ నాడు ముట్టరానివారని, అంటరానివారని బయట ఉంచాలనే ప్రాతిపదికమీద ఉంచబడినారు. పురాణంలో ఉన్నది. ఇది ఆధారం చేసుకొని మహత్మాగాంధి, పండితనెహ్రూ—స్వతంత్రం వచ్చిన తరువాత వీరందరికీ రిజర్వేషన్సు ఉండాలని జాబితా తయారుచేసినట్లు గ్రహిస్తున్నాను. కాని ఈ నాడు హరిజన మినిస్టరుగారు జిల్లా జిల్లా పర్యటనచేసి ఈ రెండు కులాలను తక్కువ చేయాలనే అభిప్రాయం యిచ్చినట్లు పేపరులో తెలుసుకుంటున్నాము.

శ్రీమతి బి. యస్. సదాలక్ష్మి.—నేను ఆరెండు కులాలు తక్కువచేయాలని స్వయంగా స్టేటుమెంటు యిచ్చానని చెబుతున్న ఆ పేపర్ కటింగ్ సభ్యులు నాకుయిస్తే దానిసహాయంతో నేనుమాట్లాడటానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. బసప్ప.—చాల సంతోషం; అటువంటి స్టేటుమెంటు ఇవ్వనిది ఉంటే హర్షిస్తున్నాను.

మిస్టర్ చైర్‌మన్:—ఆ పేపర్ కటింగ్ ఉంటే మినిస్టరుగారికి యివ్వండి.

శ్రీ బసప్ప.—సరే, ఈనాడు స్వతంత్రం అటుతరువాత ప్రతి సంవత్సరం మనరాష్ట్ర బడ్జెటు ఎక్కువచేసుకుంటూ పోతున్నాము. ఈ సంవత్సరం 174 కోట్ల బడ్జెటుకు మంజూరు యిస్తున్నాము; అందులో 4 కోట్లు మాత్రం హరిజన గిరిజన సంక్షేమంకొరకు మంజూరు చేయడానికి పెట్టుకున్నాము. కాని కృతయుగం నుంచి వస్తున్న అడుగుపడియున్న జాతులకు కేవలం నాలుగు కోట్ల రూపాయలతో ఉద్ధరించగలుగుతాము; అందులో 15 సంవత్సరములవరకు ఉద్ధరించినాము; ఇప్పుడు కొందరిని విడదీస్తాము—అనే కేంద్ర ప్రభుత్వం యొక్క దృక్పథం యీ విధంగా ఉంటే నాదృష్టిలో ఒకటి కనబడుతుంది. వెనక ఈ ప్రాతిపదిక ఉండి పొరపాటు చేసినందు

వల్లనేమో—పరాయిదేశములనుంచివచ్చి మన హిందూ దేశములో చీలికలు పెట్టి హిందూధర్మం అవకతవకలు అవకాశాలు వాడుకొని మహమ్మదీయులుగాని, క్రిస్టియన్సుగాని మన ప్రజలలోనుంచి వారు గుంజుకొని వారి శక్తిని పెంచుకొని మనదేశంపై రాజ్యంచేసిన దుర్ఘటనలు అందరూ గ్రహించిన విషయమే. అటువంటి చీలికలు, విభేదాలు లేకుండా అందరూ ఒకటిగా ఉండాలని వెనుకబడినవారిని ఆర్థికంగా విద్యావిషయంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో మహాత్మా గాంధిగారు యీ రిజర్వేషన్ పద్ధతి తీసుకువచ్చారు. ఆటువంటి పరిస్థితిలో యీ నాలుగుకోట్ల రు.లతో యీ జాతియొక్క ఆర్థికాభివృద్ధి విద్యా అభివృద్ధి ఎట్లా తేగలమని ప్రభుత్వము అనుకొంటున్నదో అలోచించాలని కోరుతున్నాను. ఇంతవరకు ప్రభుత్వం ఈ హరిజనులయొక్క సమస్యలను ఎంతవరకు తీర్చినదో తెలుపుచు ఒక స్టేటుమెంటు ఇచ్చి ఉంటే బాగుండేది. అటువంటిది ఏమి ఇవ్వలేదు. హరిజనుల ఇండ్ల స్థలాల సమస్య సంవత్సరాలతరబడి పెండింగ్‌లో ఉంటున్నది. పోరంబోకుల విషయం పంచాయితీ సమితులకు, జిల్లా ప్రషత్‌లకు అప్పగించారు ఇవి వారి క్రింద లేనపుడు మేము ఈ పోరంబోకులు హరిజనులకు పట్టాలు ఇచ్చే విషయంలో ఏ ఆఫీసుకుపోయినా, ప్రతిచోట ఎపుడుచూసినా ఈ హరిజనుల సమస్య యేనా, మాకువేరే విషయాలు లేవా అని అఫీసర్సు అంటూ ఉన్నారు. కనీసం మేము శాసనసభ్యులుగా యీ హవుస్‌లో చెప్పుకొంటే, ప్రభుత్వం, మంత్రులు డిపార్ట్‌మెంట్ వారికి ఇన్‌స్ట్రక్షన్స్ వెంటనే ఇచ్చి, త్వరగా యీ హరిజనుల సమస్యలు పరిష్కారం చేస్తారనే ఉద్దేశ్యంతో ఇక్కడ చెప్పుకొంటున్నాము. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుచూ ముగిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. మల్లిఖార్జున (ఎల్లవరం)—సభాపతి మహాశయా, గౌ. సాంఘిక సంక్షేమశాఖామంత్రిగారు మనముందు ఉంచిన యీ సాంఘిక సంక్షేమ డిమాండ్స్‌ను బలపరుస్తూ, మా వెనుకబడిన ప్రాంతాలలోని వెనుకబడిన ప్రజలగురించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. వెనుకబడిన ప్రాంతాలలో విద్య చాలా అవసరము. గిరిజనులలో నూటికి ఒకరుకూడ విద్యావంతులు లేరు. అక్కడ విద్యాభివృద్ధి ఎక్కువ ఉన్నప్పుడు, యీ స్వర్థత లేకుండా, మానవ సమాజంలో సమిష్టిభావము అభివృద్ధి కావడానికి అవకాశము ఉంటుంది. అ కారణంగా విద్య చాలా అవసరము. దానికి చాలా లక్షలాది డబ్బు ప్రభుత్వమువారు ఇస్తున్నారు. చాలా సంతోషము. ఈ శాఖవారు చాలా అధికంగానె ఇస్తున్నారు. ఆయితే హాస్టల్సు విషయంలో, స్కాలర్‌షిప్సు విషయంలో— సక్రమ పద్ధతులలో సకాలములో అందేటట్లు చూడాలి. ఫిబ్రవరి 26 వ తేదిన నేను రంపచోడవరం పోతే అక్కడ హెడ్‌మాస్టర్ ఒకటి కంప్లైయింట్ చేయుటం జరిగింది

[The Quorum bell was rung.]

*Mr. Chairman*:—There is no Quorum. The House is adjourned till 8-30 a.m. tomorrow.

The House then adjourned till Half-past Eight of the Clock on Wednesday, the 16th March 1966.

## APPENDIX.

NOTE ON DEMAND XXVII—OTHER MISCELLANEOUS AND DEVELOPMENTAL ORGANISATIONS 1966-67.

DEMAND XXVII—OTHER MISCELLANEOUS SOCIAL AND DEVELOPMENTAL ORGANISATIONS.

*Smt T. N. Sadalakshmi*:—

*Mr. Speaker*:—Sir:

It is my privilege to move the Budget Demand (Composite Demand) of Rs. 63,09,500—Other Miscellaneous Social and DEVELOPMENTAL ORGANISATIONS.

The Demand XXVII is a Composite Demand. The major head is "39 Miscellaneous Social and Developmental Organisations". This major head records expenditure for the following items:—

| | | *Budget Estimate for* 1966-67. *Rupees.* |
|---|---|---|
| (1) Statistics | ... | 28,04,900 |
| (2) Preservation and translation of ancient manuscripts | .. | 4.58,600 |
| (3) Miscellaneous | .. | 30,46,000 |
| | Total | 63,09 500 |

The following are the details of the important schemes:

### STATISTICS.

A provision of Rs. 28,04,900 under the Minor Head "b. Statistics" covers the statistical schemes of the Director of Public Health and under the control of the Director, Bureau of Economics and Statistics. Apart from continuing the schemes implemented during Third Five-Year Plan, the following are some of the important schemes to be taken up for implementation during the year 1966-67 by the Director, Bureau of Economics and Statistics:—

(1) Strengthening of Agricultural Statistics Unit;
(2) Strengthening of Economic Research Section;
(3) Setting up of Public Finance Unit;
(4) Conduct of Tenth Quinquennial Live-stock Census, 1966.
(5) Strengthening of National Income Unit;
(6) Expansion of Evaluation Organisation.

PRESERVATION AND TRANSLATION OF ANCIENT MANUSCRIPTS.

(a) *Survey of Records.*—The Regional Historical Records Survey Committee was reconstituted An Executive Committee and a Sub-Committee for Telangana Region were also constituted. Research Assistants have been appointed for Telangana and Andhra areas for collecting the material. The records surveyed by the Research Assistants are numerous and among them 500 documents are of importance. The Government of India have sanctioned a grant-in-aid of Rs. 3,000 for the work of compilation of National Register of Records.

(b) *Compilation of History of Freedom Struggle in Andhra Pradesh.*—With a view to writing an authoritative history of the Freedom Movement in India, the erstwhile Government of Hyderabad and the former Government of Andhra, had, at the instance of the Government of India constituted Committees in 1963 and 1956 respectively for the compilation of History of Freedom Movement in the respective states. A reconstituted committee was formed in October, 1957 after the formation of Andhra Pradesh. It was again reconstituted in June 1964.

*History of Freedom Struggle in Hyderabad.*—Compilation of the 4 Volumes of History of Freedom Struggle in Hyderabad is over.

*History of Freedom Struggle in Andhra Pradesh.*—Volumes I and III have been printed. Volume II is in Printing stage. The collection of material for the IV Volume is in progress.

*'Who is Who'.*—At the instance of the Government of India this Government have undertaken to collect material for 'Who is Who'. Every person who participated in the Freedom Struggle should have a line or two in it. So far 8,000 life sketches have been collected alphabetically arranged and typed. Material for about 2,000 life sketches have been collected. The work is in progress.

*Schemes in the Third Five-Year Plan.*—The reorganisation of staff working in the State Archives is being implemented by Phase. The construction of the new building at the Tarnaka has been completed and the State Archives has moved into it.

## SERVICE HOMES.

These Homes are intended to render service to destitutes, needy widows, deserted wives and women without any means of livelihood There are three such Homes at Hyderabad, Ananthapur and Kannapuram, with a sanctioned strength of 150 adults and 60 children in each at Hyderabad and Ananthapur and 50 adults and 50 children at Kannapuram. In two of these Homes, i.e, Hyderabad and Ananthapur Training-*cum*-Production Centres and Children's Sections are being continued. A sum of Rs 3 31 lakhs is proposed during 1966-67 Besides a provision of Rs 2.20 lakhs is made for the construction of building for Service Home at Ananthapur.

## VOCATIONAL TRAINING CENTRES AND HOSTEL FACILITIES.

There are seven Vocational Training Centres with hostels attached for imparting training to girls in Typewriting and Shorthand. It is proposed to start 3 more Vocational Training Centres during 1966-67 with a total cost of Rs. 0.48 lakh. The total provision made for all these Vocational Training Centres is Rs 1.57 lakhs for 1966-67.

## CHILDREN HOMES, CRECHES AND TRAINING CENTRES

Children Homes are intended for orphans and destitutes and poor children in the age group of 7-12 years for boys and 7-18 for girls to enable them to educate themselves in schools and to seek better employment than what their parents had. 30 such Children's Homes were started during Third Plan period, and 6 Children's Homes are proposed to be started during 1966-67, out of which one Children Home is exclusively intended for the Children of Leprosy patients.

## CRECH-*cum*-BASIC CLASSES OR DAY CARE CENTRES.

The Toddlers of working women are looked after during the day in these centres, while the mothers are away for the field work. Pre-Basic Children are also looked after. Altogether 26 such institutions were opened during Third Plan period. Another 10 such institutions are proposed to be opened during 1966-67. A provision of Rs. 13.75 lakhs has been made for all these institutions.

## BALAVIHARS.

These institutions are intended to promote Children's activities on the recreational and cultural side. Pre-Basic Classes are conducted in the morning in Balavihars. There are 28 such Balavihars in the State opened during Third Plan period which are continued for 1966-67 for which a provision of Rs. 0.98 lakh is made.

### GRANT-IN-AID TO SOCIAL WELFARE INSTITUTIONS.

Under this scheme grant-in-aid to non-official Social Welfare Institutions which are devoted to the Welfare of Women, Children and the Handicapped is being given. Assistance in kind and cash is also rendered for the poor deserving women to make themselves self supporting. A sum of Rs. 0.62 lakh is provided for 1966-67.

### WOMEN'S WELFARE BRANCHES OR COMMUNITY CENTRES FOR WOMEN.

These units provide training in simple Cottage Industries in rural areas like Tailoring, Embroidery, Tape Weaving, Leaf stitching, Adult Education, Hygiene, Thrift and economic way of living. There are 75 such Women's Welfare Branches throughout the State, out of which 26 are under the control of this Department and the rest of the branches are under the control of Panchayat Samithis for which grant-in-aid to an extent for Rs 3.00 lakhs is provided for 1966-67. A sum of Rs. 0.71 lakh is proposed for the 26 Women's Welfare Branches.

### 1. SOCIAL AND MORAL HYGIENE SCHEMES.
(Included in Demand No. XXVIII.)

There are four State Homes at Hyderabad, Kurnool, Rajahmundry and Mahaboobnagar. The first two Homes with a sanctioned strength of 100 and 75 respectively are intended for admitting rescued girls of the voluntary type, *i.e.*, those who seek protection of their own accord. The State Homes at Rajahmundry and Mahboobnagar with a sanctioned strength of 100 and 75 respectively are intended for admitting women discharged from non-correctional institutions and destitutes and deserted wives. There are training-cum-production units such as Ready-made Garments, Glass Ampoules, Envelopes and paper bags making at Hyderabad and Rajahmundry. A provision of Rs. 4.00 lakhs is made for 1966-67.

### 2. DISTRICT SHELTERS.

These are short stay Homes for Women who are in need of protection. The women admitted in these shelters are in due course transferred according to their category to appropriate State Homes. There are four such District Shelters functioning at Visakhapatnam, Eluru, Vijayawada and Sangareddy with a sanctioned strength of 25 each for which a provision of Rs. 0.34 lakh is made for 1966-67.

These State Homes and District Shelters are administered by Managing Committees which are predominantly non-official in composition.

### 3. WOMEN'S WELFARE BRANCHES IN AGENCY AREAS.

A sum of Rs 0.79 lakh is proposed for 1966-67 for the maintenance of Women's Welfare Branches for imparting training to tribal women in simple handicrafts, and also to give assistance to destitute tribal women during confinement, and assistance in the shape of cash and kind to sick and infirm women.

*Beggar Homes*—The two Beggar Homes in Hyderabad City which were under the control of the Social Welfare Department have been transferred to the Hyderabad Municipal Corporation with effect from 1st October, 1963 and 1st June 1964 along with the staff and the Budget Provision intended for the Homes. The Government will however review the position after three years from the date of taking over the Homes by the Corporation. For this purpose, the Commissioner, Municipal Corporation has been asked to submit a report to Government after three years on the working of the Homes Health, Housing and Local Administration are now concerned with the administration of the Homes and every year necessary budget provision is being released to the Hyderabad Municipal Corporation from the Social Welfare Budget. During 1966-67 a sum of Rs. 68,300 is provided in the Budget towards the above Homes, under the head "39 Miscellaneous Social and Developmental Organisations—d. Miscellaneous—C Homes for Beggars".

అనుబంధము

డిమాండు నెం. 27

1966-67

స్త్రీ సంక్షేమ శాఖ

మరియు

ఇతర వివిధ సాంఘిక అభివృద్ధి సంస్థలు

డిమాండు నెం. 27

రూ 63,09,500

శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి:—

సభాపతి మహాశయా,

ఇతర వివిధ సాంఘిక మరియు అభివృద్ధి సంస్థలకు సంబంధించి రూ. 63,09,500 లకు బడ్జెటు డిమాండును (ఉమ్మడి డిమాండును) ప్రతిపాదిస్తున్నాను.

ఈ నెం. XXVII డిమాండు ఉమ్మడి డిమాండు. దీనికి సంబంధించిన మేజరు పద్దు "39 వివిధ సాంఘిక మరియు అభివృద్ధి సంస్థలు". ఈ మేజరు పద్దు దిగువ తెలిపిన అంశాలు ఖర్చుకు సంబంధించి ఉంటుంది.

| | 1966—67కు బడ్జెటు అంచనా |
|---|---|
| (1) గణాంక వివరాలు | రూ. 28,04,900 |
| (2) ప్రాచీన లిఖిత పత్రాల పరిరక్షణ అనువాదం | 4,58,600 |
| (3) వివిధములు | 30,46,000 |
| మొత్తం | రూ. 63,09,500 |

ముఖ్యమైన పథకాల వివరాలు ఈ దిగువ తెలుపబడినవి:

గణాంక వివరాలు

మైనరు పద్దు "బి-గణాంక వివరాలు" క్రింద ఉన్న రూ. 28,04,900 కేటాయింపు ప్రజారోగ్యశాఖ డైరెక్టరు క్రిందను, అర్థగణాంక శాఖ డైరెక్టరు నియంత్రణలోను ఉన్న గణాంక పథకాలకు వినియోగించబడుతుంది. మూడవ ప్రణాళికా కాలంలో అమలు జరిపిన పథకాలను కొనసాగించడానికి తోడు అర్థ, గణాంక శాఖ డైరెక్టరు 1966-67లో చేపట్టె ముఖ్యమైన పథకాలలో కొన్ని ఈ దిగువ పొందుపరచబడినవి:

(1) వ్యవసాయ గణాంక యూనిటును పటిష్ఠం చేయడం.

(2) ఆర్థిక పరిశోధన విభాగాన్ని పటిష్ఠం చేయడం.

(3) పబ్లికు ఫైనాన్సు యూనిటును నెలకొల్పడం,

(4) 1966లో పదవ పంచవర్షీయ పశుగణ గణనను జరపడం.

(5) జాతీయాదాయ యూనిటును పటిష్ఠం చేయడం,

(6) ఎవాల్యుయేషను వ్యవస్థను విస్తృతం చేయడం.

ప్రాచీన లిఖిత ప్రతులను పరిరక్షించడం, అనువదించడం

(ఎ) రికార్డుల సర్వే:- ప్రాంతీయ చారిత్రిక రికార్డుల సర్వే సంఘాన్ని పునర్నిర్మించడం జరిగింది. ఒక కార్యనిర్వాహక వర్గం, ఒక ఉపసంఘం, తెలంగాణా ప్రాంతం కోసం ఏర్పాటు చేయబడ్డాయి. సమాచారాన్ని సేకరించడం కోసం తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలకు పరిశోధన సహాయకులు నియమితులైనారు. ఈ పరిశోధన సహాయకులు, అనేకమైన రికార్డులను పరిశీలించారు. ఇందులో 500 పత్రాలు ప్రాముఖ్యత కలవి. రికార్డుల జాతీయ రిజిష్టరును సంకలనం చేసేపని నిమిత్తం భారతప్రభుత్వం మూడు వేల రూపాయల సహాయక ద్రవ్యాన్ని మంజూరు చేసింది.

(బి) ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిన స్వాతంత్ర్య సమర చరిత్ర సంకలనము:- అధికారికమయిన భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను రచించడం కోసం భారత ప్రభుత్వంవారి కోరికపై పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వం 1953లోను, వెనుకటి ఆంధ్రప్రభుత్వం 1956 లోను తమతమ రాష్ట్రాలకు సంబంధించిన స్వాతంత్ర్యోద్యమ చరిత్రను సంకలనం చేసే నిమిత్తం సంఘాలను నియమించాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1957 అక్టోబరులో పునర్నిర్మిత సంఘం అమలులోనికి వచ్చింది. ఈ సంఘాన్ని 1964 జూలైలో తిరిగి పునర్నిర్మించడము జరిగింది.

హైద్రాబాదుకు సంబంధించిన స్వాతంత్ర్య సమర చరిత్ర

హైద్రాబాదుకు సంబంధించిన స్వాతంత్ర్య సమర చరిత్ర యొక్క నాలుగు సంపుటాల సంకలనము పూర్తి అయింది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన స్వాతంత్ర్య సమర చరిత్ర

దీని తాలూకు 1,3 సంపుటాలు ముద్రించబడినాయి. రెండవ సంపుటం ముద్రణలో వుంది. నాలుగవ సంపుటానికి అవసరమైన సమాచారము సేకరించేపని జరుగుతూవున్నది.

స్త్రీ సంక్షేమశాఖ

1965-66లో XXVII నెంబరు డిమాండు క్రింద రూ. 27.54 లక్షలు కేటాయించబడగా, 1966-67 లో రూ. 29.74 లక్షలు కేటాయించబడినాయి. ఈ డిమాండు క్రింద, స్త్రీ సంక్షేమ శాఖ అమలు జరుపుతున్న కొన్ని ముఖ్య పథకాలు ఈక్రింద తెలుపబడ్డాయి.

1. సర్వీసు హోములు:- దిక్కులేని వారికి రక్షణ అవసరమైన వితంతువులకు, భర్తృపరిత్యక్తలకు ఎట్టి జీవనాధారము లేని స్త్రీలకు సహాయపడే టందుకు ఈ కేంద్రాలు ఉద్దేశించ బడ్డాయి. హైదరాబాదు, అనంతపురం, కర్నూలపురంలలో మూడు సర్వీసు హోములున్నాయి. హైదరాబాదు, అనంతపురంలలో గల సర్వీసు హోములలో ఒక్కొక్కదానిలో 150 మంది వయోజనులు 60 మంది పిల్లలు ఉండడానికి మంజూరు లభించింది. కర్నూలపురంలో గల సర్వీసు హోములో 50 మంది వుండడానికి మంజూరు వుంది. హైదరాబాదు, అనంతపురంలలో వున్న సర్వీసు హోములలో శిక్షణ ఉత్పత్తి కేంద్రాలు, పిల్లల విభాగాలు కూడ కొనసాగుతున్నాయి. 1966-67 లో రూ. 3.31 లక్షలు మొత్తం ప్రతిపాదించబడింది. ఇదికాక రూ. 2.20 లక్షలు అనంతపురంలో సర్వీసు హోము భవన నిర్మాణానికి గాను కేటాయించబడింది.

వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు, వసతిగృహ సదుపాయాలు.

బాలికలకు టైపు రైటింగు, పార్టు హ్యాండులలో శిక్షణ నిచ్చే నిమిత్తం ఏడు వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటికి వసతిగృహాలు కూడా వున్నాయి. 1966-67 లో రూ. 0.48 లక్షల మొత్తం వ్యయంతో మరొక మూడు వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలను ప్రారంభించాలని ఉద్దేశించ బడింది. 1966-67 లో ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలన్నిటి కొరకు మొత్తం మీద రూ. 1.57 లక్షల మొత్తం కేటాయించబడింది

బాల గృహాలు, క్రేషెలు శిక్షణ కేంద్రాలు.

తలిదండ్రులు లేని, దిక్కులేని పేద పిల్లలకు బాల గృహాలు ఉద్దేశింప బడ్డాయి. వీటిలో 7-12 సంవత్సరాలమధ్య వయస్సుగల బాలురు 7-18 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలికలు చేర్చుకోబడుతారు. వీరు పాఠ శాలలో జేరి చదువుకోడానికి తమ తల్లిదండ్రులు చేసిన వుద్యోగాల కంటె మంచివాటిని చూసుకోడానికి వీటి మూలంగా అవకాశం వుంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 30 బాల గృహాలు ప్రారంభించబడ్డాయి. 1966-67 లో 6 బాల గృహాలు ప్రారంభించడానికి ఉద్దేశించబడింది. వీటిలో ఒకటి కేవలం కుష్టురోగాల పిల్లలకు ఉద్దేశించబడింది.

క్రేషెలు-ప్రీ-బేసిక్ తరగతులు లేక డే-కేర్-కేంద్రాలు

పనులకు వెళ్ళే స్త్రీల పసిపిల్లలను తల్లులు పనికి వెళ్లినపుడు పగటి పూట చూడడానికి గాను ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ప్రీ-బేసిక్ పిల్లలకు కూడ వీటిలో అవకాశం వుంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో మొత్తంమీద, ఇటువంటి సంస్థలు 26 ప్రారంభించబడ్డాయి. 1966-67 లో యింకా 10 సంస్థలు ప్రారంభించడానికి ఉద్దేశించబడింది.

ఈ సంస్థలన్నిటికి రూ 13.75 లక్షల మొత్తం కేటాయించబడింది.

బాల విహారాలు

వినోద. సాంస్కృతిక రంగాలలో బాల బాలికల కార్యకలాపాలను పెంపొందించేటందుకు ఈ సంస్థలు ఉద్దేశించబడ్డాయి. బాల విహారాలలో ఉదయం ప్రి-బేసిక్ తరగతులు నిర్వహించబడతాయి. మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో 28 బాల విహారాలు ప్రారంభించబడ్డాయి. ఇవి 1966-67 లో కూడ కొనసాగించబడతాయి. వీటికి రూ. 0.98 లక్షల మొత్తం కేటాయించబడింది.

సాంఘిక సంక్షేమ సంస్థలకు సహాయిక గ్రాంట్లు.

స్త్రీలు, పిల్లలు, వికలాంగుల సంక్షేమానికి పాటుపడుతున్న అనధికార సాంఘిక సంక్షేమ సంస్థలకు ఈ పథకం క్రింద సహాయిక గ్రాంట్లు లభిస్తాయి.

స్వయంపోషకంగా ఉండేటట్లు చేయడానికి అర్హులైన పేద స్త్రీలకు వస్తురూపేణా, ధనరూపేణా కూడా సహాయం చేయబడుతుంది 1966-67 లో రూ. 0·62 లక్షల మొత్తం కేటాయించబడింది.

## స్త్రీ సంక్షేమ విభాగాలు లేక స్త్రీ సమాజ కేంద్రాలు

ఈ యూనిట్లు గ్రామ ప్రాంతాల్లో, కుట్టు పని ఎంబ్రాయిడరి పని, నవ్వారు నేత, విస్తళ్లు కుట్టడం, ప్రయోజన విద్య, ఆరోగ్య రక్షణ, మిత వ్యయం, పొదుపు జీవనం వంటి సులభ కుటీర పరిశ్రమలలో. శిక్షణను ఏర్పాటు చేస్తాయి. రాష్ట్రం మొత్తంమీద ఈ స్త్రీ సంక్షేమ విభాగాలు 75 వున్నాయి. వీటిలో 26 ఈ శాఖ నియంత్రణలోను, మిగిలినవి పంచాయితీ సమితుల నియంత్రణలోను వున్నాయి. వీటికి సహాయక గ్రాంటుగా 1966-67 సంవత్సరానికి రూ. 3.00 లక్షల మొత్తం కేటాయించబడింది. 26 స్త్రీ సంక్షేమ విభాగాలకు రూ. 0.71 లక్షల మొత్తం ప్రతిపాదించబడింది.

1. సాంఘిక, నైతిక ఆరోగ్య పథకాలు (డిమాండు XXVIII నెంబరులో చేర్చబడినవి.):

హైదరాబాదు, కర్నూలు, రాజమండ్రి మహబూబ్‌నగర్‌లలో నాలుగు రాష్ట్ర గృహాలు పని చేస్తున్నాయి. వరుసగా 100, 75 మంది వుండడానికి మంజూరైన మొదటి రెండు గృహాలు, స్వచ్ఛందంగాచేరే అనగా, తమకుతామై రక్షణకోసంవచ్చే బాలికలను చేర్చుకొనడానికి ఉద్దేశించబడ్డాయి. వరుసగా 100,75 మంది వుండడానికి మంజూరైన రాజమండ్రి, మహబూబ్‌నగర్‌లలోని రాష్ట్రగృహాలు సంస్కరణేతర సంస్థలనుండి విడుదలైన స్త్రీలను, దిక్కులేని వారిని, భర్తృపరిత్యక్తలను చేర్చుకోడానికి వుద్దేశించబడ్డాయి. హైదరాబాదు, రాజమండ్రిలలో రెడిమేడ్ దుస్తులు, గాజు యాంపూల్సు, కవర్లు కాగితపు సంచులు తయారు చేయడంవంటి వాటి కోసం శిక్షణ-ఉత్పత్తి యూనిట్లున్నాయి. 1966-67 కు రూ. 4·00 లక్షల మొత్తం కేటాయించబడింది.

2. జిల్లా ఆశయాలు.

రక్షణ అవసరమయ్యే స్త్రీలకు తాత్కాలిక వసతి కల్పించే గృహాలు ఇవి. ఆశ్రయాలలో చేర్చే స్త్రీలు తగు కాలంలో వారి వారి వర్గాలనుబట్టి రాష్ట్ర గృహాలకు బదిలీ చేయబడతారు. విశాఖపట్నం. ఏలూరు, విజయవాడ సంగారెడ్డిలలో నాలుగు జిల్లా సంరక్షక కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఒక్కొక్కదానిలో 25 మంది వుండడానికి మంజూరైన ఈ గృహాలకు 1966-67 కు 0·34 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ రాష్ట్ర గృహాలు, జిల్లా ఆశ్రయాలు ఎక్కువగా అనధికారులు ఉండే మేనేజింగు కమిటీల ద్వారా ఇవి నిర్వహింప బడతాయి.

3. ఏజెన్సీ ప్రాంతాలలో స్త్రీ సంక్షేమ విభాగాలు.

1966-67 కు ఈ స్త్రీ సంక్షేమ విభాగాల నిర్వహణకు రూ. 0.79 లక్షలు మొత్తం కేటాయించడానికి ఉద్దేశించబడింది. ఆదివాసి స్త్రీలకు సులభమైన చేతిపనులలో శిక్షణ గరపడానికీ, దిక్కులేని ఆదివాసి స్త్రీలకు ప్రసూతి కాలంలో సహాయం చేయడానికి రోగగ్రస్థులు, అవిటి స్త్రీలకు ధనరూపేణ, వస్తు రూపేణ సహాయం చేయడానికి ఇవి ఉద్దేశించబడ్డాయి.

"హూ ఈజ్ హూ"

భారత ప్రభుత్వంవారి కోరికపై మన ప్రభుత్వం "హూ ఈజ్ హూ" ప్రచురణ కోసం సమాచారాన్ని సేకరించడం ప్రారంభించింది. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న ప్రతి వ్యక్తిని గురించి దీనిలో రెండు మూడు పంక్తులైనా వుంటుంది. ఇంతవరకు ఎనిమిదివేల మంది వ్యక్తుల జీవిత చరిత్రలు సేకరించడం జరిగింది. వీటిని అక్షరక్రమంలో ఏర్పాటు చేసి టైపు చేయడం జరిగింది. 2 వేల మంది జీవిత చరిత్రలకు సంబంధించిన సమాచారం సేకరించబడింది. దీనికి సంబంధించిన పని సాగుతూ వున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో పథకాలు

రాష్ట్ర ప్రాచీన పత్ర కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం దశలువారీగా అమలుజరుగుతున్నది. తారనాకా వద్ద క్రొత్త భవన నిర్మాణం పూర్తయింది. రాష్ట్ర ప్రాచీన పత్ర కార్యాలయము ఆ భవనంలోకి తరలించబడింది.

భిక్షుక గృహాలు

హైదరాబాదు నగరంలో వున్న రెండు భిక్షుక గృహాలు సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణలో వుండేవి. ఇవి వాటిలోని సిబ్బంది, వాటికోసం ఉద్దేశించిన బడ్జెటు కేటాయింపులతోసహా 1-10-63 ఒకటి 1-6-64 మరొకటి హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషనుకు బదిలీచేయ బడ్డాయి. అయితే కార్పోరేషను ఈ గృహాలను స్వాధీనపర్చుకొన్న తేదినుండి 3 సంవత్సరాలు గడిచిన పిమ్మట ప్రభుత్వం వాటి పరిస్థితిని సమీక్షించగలదు. ఇందుకోసం గృహాల నిర్వహణను గురించి 3 ఏళ్ళ తర్వాత ప్రభుత్వానికి నివేదికను సమర్పించాల్సిందిగా మునిసిపల్ కమీషనరును కోరడం జరిగింది. ఈ గృహాల పరిపాలన విషయం ఇప్పుడు ఆరోగ్య, గృహవసతి స్థానిక పరిపాలన శాఖకు సంబంధించి వుంది. సాంఘిక సంక్షేమ బడ్జెటునుండి ఏటా అవసరమైన బడ్జెటు కేటాయింపును, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు విడుదల చేయడం జరుగుతుంది. "39 వివిధములు సాంఘిక మరియు అభివృద్ధి సంస్థలు-డి వివిధములు-సి భిక్షుక గృహములు" అనే పద్దు క్రింద పై గృహాలకుగాను 1966-67 బడ్జెటులో రూ. 68,300 మొత్తం కేటాయించ బడింది.

# APPENDIX.

## NOTE ON DEMAND XXVIII—WELFARE OF SCHEDULED TRIBES, CASTES, ETC., 1966-67.

## DEMAND XXVIII—WELFARE OF SCHEDULED TRIBES, CASTES AND OTHER BACKWARD CLASSES.

*Smt. T N Sadalakshmi*:—

*Mr. Speaker*:—Sir.

It is my privilege to move the Budget Demand of Rs. 4,80,68,500 for the Welfare of Scheduled Tribes, Scheduled Castes and other Backward Classes, etc, as against Rs. 4,39,39,100 provided for the year 1965-66.

I am happy to say that the Budget of the Social Welfare Department which was only Rs. 1,78,48,800 in 1957-58 has to-day reached a figure of Rs 4,80,68,500. In addition to this an amount of Rs. 1,17,72,100 relating to communications, Old Age Pensions and Beggar Homes relating to Social Welfare Department has been provided under other Demands, *viz.*, No. XXXII, XXXIV and XXVII.

The following are the schemes undertaken by the Social Welfare Department for the Welfare of the Scheduled Tribes Castes and Economically Backward Classes and to improve their Social and Economic conditions.

### WELFARE OF SCHEDULED TRIBES.

With a view to improve the economic condition of the Scheduled Tribes and to develop the Tribal areas, a sum of Rs. 110.75 lakhs (Rs 65.86 lakhs Plan + Rs. 44.89 lakhs Normal) was provided during 1965-66. The provision for 1966-67 is Rs. 80.58 lakhs (Rs. 31.66 lakhs Plan + Rs. 48 92 lakhs Normal). There is a reduction in the allotment for 1966-67. This is due to the fact that the year 1965-66, being the last year of the Third Plan, the balances left out in the total plan ceiling were provided. Further more the amounts provided for 1966-67 are not the proportionate allotments of Fourth Plan provision, but *ad hoc* plan provisions for 1966-67 only.

The following special schemes are being implemented for the Welfare of Scheduled Tribes for the year 1966-67.

### EDUCATION.

In 1965-66, 5 Ashram schools, 57 Midday Meal Centres and 14 Hostels were maintained in addition to the sanction of Pre-Matric Residential scholarships and supply of books, slates and

clothing to tribal children studying in Primary Schools at the rate of Rs. 20 per head at a cost of Rs. 3.85 lakhs An amount of Rs. 2.35 lakhs has been provided as committed expenditure under Non-Plan for 1966-67 for maintaining 3 Ashram Schools, 5 Hostels and 27 Midday Meal Centres for Telangana and for supply of books, slates and clothing and award of Pre-Matric residential scholarships

During the year 1966-67 it has been proposed to open 6 Ashram schools, 26 Midday Meal Centres and 4 Hostels and to provide educational requirements to 1,000 tribal children and award of Pre-Matric residential scholarships under Grant-in-aid programme at an estimated cost of Rs. 3.00 lakhs

In addition it has been proposed to utilise an amount of Rs. 1.26 lakhs under Central Sector during 1966-67 towards award of Government of India Scholarships for Post-Matriculation studies (Rs. 73,000) and for opening of Hostels exclusively for girl boarders with a cost of Rs. 53,000.

### Cottage Industries.

A sum of Rs 1.30 lakhs has been provided in the year 1965-66 for running of the Training-cum-Production Centres in Fibre Industry and Carpentry, Mat Weaving Centres and development of Sericulture An amount of Rs. 1.09 lakhs has been provided as committed expenditure under Non-Plan for 1966-67 for continuing these centres.

### Communications.

One of the important problems of the Scheduled Tribes is lack of proper communications for marketing their produce to shandies or weekly markets or to the plains with comfort and ease. An amount of Rs. 34.05 lakhs has been provided for the year 1965-66. During 1966-67 a sum of Rs. 17.00 lakhs has been proposed under the scheme "COMMUNICATIONS" The reduced allotment for 1966-67 is in view of the limited allotment on an *ad hoc* basis for State Plan of 1966-67.

### Coffee Plantation.

This scheme was started in Visakhapatnam agency under Centrally Sponsored Programme on full grant basis during Second Plan period. This scheme was continued as a state scheme during Third Plan. A sum of Rs. 3.02 lakhs was provided during 1965-66 for the maintenance of the Plantation already raised. In the Fourth Plan the amounts required for the Coffee Plantation Scheme will be met by the Forest Department from its regular budget. Hence this scheme was deleted during 1966-67 under Tribal Welfare Budget

### HOUSING AND SINKING OF WELLS.

During 1965-66 a sum of Rs. 1.00 lakh was provided for the construction of 100 houses and sinking of 25 wells for Yerukulas, Yenadis and Sugalis of Andhra region and equal amount has been proposed for 1966-67 also.

### FISHERIES.

There are immense possibilities for forming small tanks close to the springs for the Development of inland fisheries. For 1965-66 an amount of Rs. 0 03 lakh has been provided For 1966-67 Rs. 1.00 lakh has been proposed.

### TRIBAL CULTURAL RESEARCH AND TRAINING INSTITUTE, HYDERABAD.

The Institute was started during 1962-63 under Central Sector Schemes and it has so far imparted training in 2 short term and 7 long term courses An amount of Rs. 2 00 lakhs has been provided during 1965-66 and an amount of Rs. 4.40 lakhs has been proposed for 1966-67, i e., Rs. 2.00 lakhs under Non-Plan and Rs. 2.40 lakhs under the Centrally Sponsored Scheme.

### THE ANDHRA SCHEDULED TRIBES CO-OPERATIVE FINANCE AND DEVELOPMENTAL CORPORATION LTD., VISAKHAPATNAM.

This was started in 1956-57 with its headquarters at Visakhapatnam. The activities of this corporation are now extended to 8,888 square miles of the Scheduled areas in Srikakulam, Visakhapatnam, East Godavari, West Godavari and Khammam districts with a Tribal population of about 7,22,000.

The Corporation has a Chairman, 12 official and 6 Non-official Directors. Fourth Member, Board of Revenue is the Ex-Officio Chairman of the Corporation and an I.A.S. Officer is working as the General Manager of the Corporation.

The object of the Corporation is to bring about an economic evolution in the Agency areas to raise the economic standards of the Tribals and to relieve them from the exploitation of the Plains-merchants and money lenders.

At present there are 10 Primary Marketing Societies at different centres affiliated to the Corporation in Andhra and 2 Primary Marketing Societies in Telangana. The functions of these societies are as follows:—

(a) Purchase of Minor Forest produce collected by the tribals at fair price.

(b) Purchase of Agriculture produce of the tribals at fair price.

(c) Supply of domestic requirements to the Tribals at reasonable rates.

Besides these, three kinds of loans namely (a) share capital loans, (b) emergency loans and (c) surety loans are also being granted by the Corporation to the Tribals.

During 1965-66 for continuing the activities of the Corporation a sum of Rs. 5.00 lakhs has been provided. This amount includes Rs 1.00 lakh for Telangana. For 1966-67 a sum of Rs. 5.00 lakhs has been proposed for continuing its activities in the Tribal areas.

SCHEDULED CASTES AND ECONOMICALLY BACKWARD CLASSES.

The total Budget provision made under Plan and Non-Plan for the above categories for the years 1965-66 and 1966-67 are as follows:—

| | Rupees in lakhs. | |
|---|---|---|
| | 1965–66. | 1966–67. |
| Plan (including Centrally Sponsored schemes) | 68.45 | 28.82 |
| Normal | 273.00 | 358.20 |
| Total | 341.45 | 387.02 |

The reduction under plan for 1966-67 compared to 1965-66 is due to the fact that an amount of Rs 42.24 lakhs provided under Plan for 1965-66 has been provided as committed expenditure under normal budget for 1966-67. Further the Plan allotments for 1966-67 are made on an *Ad hoc* basis.

The following are the schemes implemented for the amelioration of Scheduled Castes and Economically Backward Classes.

SCHOLARSHIPS AND EDUCATIONAL FACILITIES.

Under this scheme financial assistance is given to students to meet hostel charges, tuition fees, special fees, purchase of books, slates, clothes, etc. In 1965-66 an amount of Rs. 113.47 lakhs has been provided out of which an amount of Rs. 13.55 lakhs relates to Harijan Christians For 1966-67 an amount of Rs. 116.27 lakhs has been proposed which includes a sum of Rs. 13.55 lakhs for Harijan Christians also.

In addition to this the Government of India have provided the following amounts towards Post-matric scholarships and the expenditure shown against each was spent.

| | 1965-66 | | 1966-67 |
|---|---|---|---|
| | Allotment | Expenditure incurred so far. | Allotments |
| | | (Rs. In lakhs) | |
| Schedule Castes | 7.147 | 18.690 | 12.907 |
| Backward Classes | 13,298 | 13.298 | 13.298 |
| Total .. | 20 445 | 31.988 | 26.205 |

In regard to sanction of Government of India's scholarships all eligible scheduled caste and scheduled tribes students who apply for scholarships will be granted scholarships irrespective of allotment The expenditure incurred over and above the provision will be borne by the Government of India, Ministry of Social Welfare.

### Subsidised Hostels

These hostels are run by private individuals and agencies. Subsidy at the rate of Rs 20 per boarder per month is granted for 10 months for these hostels. The girl borders are granted Re 1 extra for hair oil, soap nuts, kumkuma, etc. The rate of subsidy has been increased from Rs 17 to Rs. 20 during 1965-66 which resulted in an additional expenditure of Rs. 12.32 lakhs during 1965-66. There are 1,132 subsidised hostels which maintain 41,464 boarders. Of these 387 are girls' hostels with 10,971 inmates.

During 1965-66 an amount of Rs. 83 76 lakhs (Rs. 7.50 lakhs Plan + Rs. 76.26 lakhs Normal) has been provided and for 1966-67 an amount of Rs. 85.76 lakhs (Rs. 83.76 lakhs Normal + Rs. 2.00 lakhs Plan) has been proposed for sanctioning Boarding grants for Scheduled Castes and Economically Backward Classes.

### Government Hostels.

During 1965-66 an amount of Rs 40.52 lakhs (Rs. 17.40 lakhs Plan + Rs. 23 12 lakhs Normal) has been provided and for 1966-67 Rs. 51.48 lakhs (Rs. 6.33 lakhs Plan + Rs. 45.15 lakhs Normal) has been proposed. At present there are 202 Government Hostels (Boys Hostels 173 + Girls Hostels 29) with

a strength of 13,656 (Boys 11,896 + 1,760 Girls). It is proposed to open 50 new hostels during 1966-67 in addition to the maintenance of existing hostels. The rate of food charges have been revised from Rs. 17 to Rs. 20 in all Government hostels with effect from 20th September, 1965 which resulted in an additional expenditure of Rs 2,81,400 during 1965-66

### SOCIAL WELFARE SCHOOLS.

There are 544 Social Welfare Schools in Andhra region which include 4 High Schools one at Korimerla of Nellore district, 2 in Krishna district and one at Anathavaram of East Godavari district exclusively for Scheduled Castes and 1 High School at Stuartpuram colony for Denotified Tribes. The Middle School at Anathavaram has been upgraded as High School during 1965-66 During the year 1965-66 an amount of Rs. 18.299 lakhs has been provided and for 1966-67 an amount of Rs 17.879 lakhs has been proposed for maintaining these institutions All Social Welfare schools were transferred to the control of the Zilla Parishads and Panchayat Samithis, except the High School at Stuartpuram and 3 Primary schools at Stuartpuram, Sithanagaram and Siddapuram colonies for Denotified Tribes.

### MIDDAY MEALS.

Under this scheme midday meals are being provided to all the students belonging to Scheduled Caste community studying in Primary schools at the rate of 16 paise per head per day. During 1965-66 Midday Meals were provided to 22,709 Scheduled Caste boys at an estimated expenditure of Rs. 8.90 lakhs and an equal amount has been proposed for 1966-67.

### ECONOMIC UPLIFT.

In order to create technical skill in the Scheduled Castes and to make them fit to eke out their livelihood Training-cum-production centres have been set up to impart training in trades like Carpentry, Dress Making, Basket making, Tanning and leather goods, etc. During 1965-66 an amount of Rs 4 13 lakhs was provided and an amount of Rs. 4,345 has been proposed for 1966-67.

A proposal to set up Scheduled Castes Development and Finance Corporation on the lines of Scheduled Tribes Corporation is also under active consideration of Government.

### DRINKING WATER WELLS.

During the year 1965-66 an amount of Rs. 7.97 lakhs (Rs. 4.00 lakhs Plan + Rs. 3.97 lakhs Normal) has been provided and for 1966-67 an amount of Rs. 3.97 (Normal) has been proposed, for providing drinking water facilities for Scheduled Castes,

HOUSE-SITES AND HOUSING SCHEMES

Under this scheme house-sites at the rate of 5 cents per family are allotted to the poor and needy Harijans free of cost. 12 per cent of the house sites are reserved for economically backward classes.

During 1965-66 an amount of Rs. 30.00 lakhs (non-plan) was provided and equal amount has been proposed for 1966-67 also towards providing house sites to Scheduled Castes.

A proposal for taking up the housing scheme for Scheduled Castes during the Fourth Five-Year Plan is under consideration of Government.

IMPROVEMENT OF WORKING CONDITIONS.

In order to improve the working conditions of sweepers and scavengers the following special schemes were sanctioned by Government of India during Third Plan period.

(1) Aid for supply of wheel barrows and implements.

(2) Assistant to Municipalities to undertake a total programme for adopting the recommendations of the Malkani Committee.

(3) Subsidy for housing for sweepers and scavengers.

(4) House sites for persons engaged in unclean occupations and landless labourers.

During 1965-66 an amount of Rs. 19.01 lakhs was provided and for 1966-67 an amount of Rs. 8.73 lakhs has been proposed. These schemes are being implemented by the Director of Municipal Administration.

DENOTIFIED TRIBES.

During the year 1965-66 an amount of Rs. 12.02 lakhs (Rs. 9.12 lakhs plan and Rs. 2.90 lakhs normal) was provided and for 1966-67 an amount of Rs. 16.62 lakhs (Rs. 8.21 lakhs plan + Rs. 8.41 lakhs normal) has been proposed. This amount is meant for the following important schemes.

| | Rs. in lakhs. |
|---|---|
| (1) Maintenance of existing special schools and opening of New schools .. | 5.06 |
| (2) Award of scholarships .. | 0.85 |
| (3) Aid to private Hostels (Boarding Grants) | 2.17 |

| | | |
|---|---|---|
| (4) Provision for Drinking water well | .. | 1.08 |
| (5) Construction of houses | .. | 1.80 |
| (6) Supply of Bullocks, Ploughs and Carts | .. | 2.78 |
| (7) Supply of Midday Meals | .. | 0.04 |
| (8) Maintenance of Women Welfare Centres and Miscellaneous | .. | 0.52 |

In addition to the above there are three Denotified Tribes colonies which are being maintained by Social Welfare Department at Sithanagaram and Stuartpuram of Guntur district and Siddapuram of Kurnool district. Hitherto the amount required was being provided under Major Head "38. Labour and Employment" which has been transferred to the Major Head "39. Miscellaneous" from 1966-67 onwards. An amount of Rs 2.30 lakhs has been proposed for 1966-67.

### SOCIAL AND MORAL HYGIENE SCHEMES.

During the year 1965-66 an amount of Rs. 10.913 lakhs was provided (Rs 3 52 lakhs Plan + Rs. 7.393 lakhs Normal and for 1966-67 an amount of Rs. 13 47 lakhs (Rs 6 79 lakhs Plan + Rs. 6.68 lakhs Normal) has been proposed. This amount is meant for the maintenance of the State After-Care Home at Guntur, Homes for the Aged and Disabled at Hyderabad and Vijayawada and the State Homes and District Shelters of Womens Welfare Department. The State After-Care Homes at Hyderabad and Rajahmundry were handed over to the Prisons Department.

In addition to these institutions it has been proposed to start sheltered workshops for the Physically handicapped and Welfare services for the Aged and Infirm during 1966-67 at an estimated cost of Rs. 3.52 lakhs.

Statistics showing the expenditure incurred on important schemes are appended.

## APPENDIX

STATEMENT SHOWING THE NUMBER OF GOVERNMENT HOSTELS, SUBSIDISED HOSTELS, AMOUNTS SPENT AND THE NUMER OF BOARDERS BENEFITED FROM 1960-61.

### GOVERNMENT HOSTELS

| | *No. of Govt. hostels.* | *Amount spent.* | *No. of boarders benefited.* |
|---|---|---|---|
| 1960-61 | | | |
| Andhra .. .. .. | 50 | 6,91,000 | 2,801 |
| Telangana .. .. .. | 28 | 3,07,000 | 1,876 |
| | 78 | 9,98,000 | 4,677 |
| 1961-62 | | | |
| Andhra .. .. .. | 62 | 8,21,006 | 2,946 |
| Telangana .. .. .. | 34 | 4,92,019 | 2,085 |
| | 96 | 13,13 025 | 5,031 |
| 1962-63 | | | |
| Andhra .. .. .. | 65 | 8,52,843 | 3,136 |
| Telangana .. .. .. | 38 | 5,56,599 | 2,205 |
| | 103 | 14,09,442 | 5,341 |
| 1963-64 | | | |
| Andhra .. .. .. | 75 | 9,00,769 | 4,290 |
| Telangana .. .. .. | 50 | 6,54,112 | 2,934 |
| | 125 | 15,54,881 | 7,224 |
| 1964-65 | | | |
| Andhra .. .. .. | 90 | 13,32,060 | 5,291 |
| Telangana .. .. .. | 83 | 11,50,462 | 4,175 |
| | 173 | 24,82,522 | 9,466 |
| 1965-66 | | | |
| Andhra .. .. .. | 106 | 18,39,649 | 7,725 |
| Telangana .. .. .. | 96 | 15,42,000 | 5,931 |
| | 202 | 33,81,649 | 13,656 |

SUBSIDISED HOSTELS

| | No. of Govt. hostels. | Amount spent. | No. of boarders benefited. |
|---|---|---|---|
| 1960–61 | | | |
| Andhra .. .. .. | 416 | 16,79,400 | 11,196 |
| Telangana .. .. .. | 78 | 3,88,900 | 2,593 |
| | 494 | 20,68,300 | 13,789 |
| 1961–62 | | | |
| Andhra .. .. .. | 575 | 23,20,000 | 15,407 |
| Telangana .. .. .. | 101 | 5,07,500 | 3,383 |
| | 676 | 28,27,500 | 18,790 |
| 1962–63 | | | |
| Andhra .. .. .. | 646 | 37,01,650 | 24,677 |
| Telangana .. .. .. | 136 | 6.82,950 | 4,553 |
| | 782 | 43,84,600 | 29,230 |
| 1963–64 | | | |
| Andhra .. .. .. | 816 | 40,16,550 | 26,777 |
| Telangana .. .. .. | 162 | 8,06,400 | 5,378 |
| | 978 | 48,22,950 | 32,155 |
| 1964–65 | | | |
| Andhra .. .. .. | 932 | 47,90,000 | 30,340 |
| Telangana .. .. .. | 210 | 11,46,000 | 7,506 |
| | 1,142 | 59,36,000 | 37,846 |
| 1965–66 | | | |
| Andhra .. .. .. | 927 | 69,20,300 | 33,402 |
| Telangana .. .. .. | 205 | 16,73,000 | 8,062 |
| | 1,132 | 85,93,000 | 41,464 |

STATEMENT SHOWING THE PARTICULARS OF GOVERNMENT OF INDIA SCHOLARSHIPS SANCTIONED FROM 1959-1960 ONWARDS.

| *Community* | *No. of applications sanctioned.* | *Expenditure* |
|---|---|---|
| | | RS. |
| 1959–60 | | |
| Scheduled Castes .. .. | 1,815 | 8,73,143 |
| Scheduled Tribes .. .. .. | 93 | 44,812 |
| Other Backward Classes .. .. | 1,955 | 12,86,989 |
| | 3,863 | 22,04,644 |
| 1960–61 | | |
| Scheduled Castes .. .. .. | 2,209 | 10,97,977 |
| Scheduled Tribes .. .. | 122 | 56,652 |
| Other Backward Classes .. .. | 1,793 | 13,30,866 |
| | 4,124 | 24,84,495 |
| 1961–62 | | |
| Scheduled Castes .. .. .. | 2,614 | 13,12,120 |
| Scheduled Tribes .. .. .. | 148 | 79,613 |
| Other Backward Classes .. .. | 1,772 | 13,24,532 |
| | 4,490 | 27,16,265 |
| 1962–63 | | |
| Scheduled Castes .. .. .. | 3,474 | 17,10,913 |
| Scheduled Tribes .. . . | 185 | 1,09,826 |
| Other Backward Classes .. .. | 1,727 | 13,70,296 |
| | 5,386 | 32,10,435 |
| 1963–64 | | |
| Scheduled Castes .. .. .. | 3,441 | 17,60,947 |
| Scheduled Tribes .. .. .. | 187 | 1,10,204 |
| Other Backward Classes . . | 1,810 | 13,30,057 |
| | 5,438 | 32,01,208 |
| | So far sanctioned. | |
| 1964–65 | | |
| Scheduled Castes .. .. .. | 3,479 | 18,93,769 |
| Scheduled Tribes .. .. .. | 190 | 1,10,640 |
| Other Economically Backward Classes .. | 1,897 | 13,47,790 |
| | 5,566 | 33,52,199 |
| | So far sanctioned | |
| 1965–66 | | |
| Scheduled Castes . .. .. | 4,510 | 18,69,074 |
| Scheduled Tribes .. .. .. | 217 | 1,24,060 |
| Economically Backward Classes .. | 1,843 | 13,29,800 |
| | 6,570 | 33,22,934 |

STATE SCHOLARSHIPS

| -63 | 1963–64 | | 1964-65 | | 1965–66 | |
|---|---|---|---|---|---|---|
| *Amount sanctioned* | *No. of applications sanctioned* | *Amount sanctioned* | *No. of applications sanctioned* | *Amount sanctioned* | *No. of applications sanctioned* | *Amount sanctioned* |
| (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) |
| | | RS. | | RS. | | RS. |
| 25,13,650 | 40,963 | 25,03,590 | 40,810 | 26,55,423 | 8,764 | 16,74,078 |
| 31,510 | 1,375 | 81,029 | 2,721 | 1,78,473 | 434 | 80,267 |
| 52,925 | 606 | 37,493 | 1,084 | 50,806 | 73 | 14,028 |
| 12,03,729 | 9,720 | 11,33,557 | 9,220 | 10,45,721 | 5,146 | 8,60,745 |
| 19,25,797 | 14,960 | 18.35,236 | 20,560 | 27 03,831 | 14,528 | 36,07,478 |
| 57,27,811 | 67,624 | 55,90,905 | 74,395 | 66,34,254 | 28,945 | 62,36,596 |

granted by Zilla Parishads and Collectors.

అనుబంధము.

సాంఘిక సంక్షేమశాఖ డిమాండు నెం. 28

1966–67.

డిమాండు నెం. 28—షెడ్యూల్డు తెగలు, ఇతర వెనకబడిన తగరతుల సంక్షేమం.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి

సభాపతి మహాశయా!

షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు మొదలైనవారి సంక్షేమంకోసం రూ. 4,80,68,500 ల బడ్జెటు డిమాండుకు సభవారి ఆమోదం కోరుతున్నాను. 1965–66 లో ఈ డిమాండు క్రింద రూ. 4,39,39,100 ల మొత్తం కేటాయించబడింది.

సాంఘిక, సంక్షేమ శాఖ బడ్జెటు 1957–58 లో రూ. 1,78,48,800 లు మాత్రమే కాగా ఈనాడది రూ. 4,80,68,500 లకు పెరిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను దీనికి తోడు, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన రాకపోకల సౌకర్యాలు, వృద్ధులకుఇచ్చే పింఛనులు, భిక్షుక గృహాలకు సంబంధించి రూ. 1,17,72,100 ల మొత్తం ఇతర డిమాండుల క్రింద అంటే డిమాండు నెం. 32, 34, 27 ల క్రింద కేటాయించబడింది.

షెడ్యూల్డు తెగలు, కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం కోసము, వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి నాకు సాంఘిక సంక్షేమశాఖ ఈ క్రింది పథకాలను చేపట్టింది.

షెడ్యూల్డు తెగల సంక్షేమం.

షెడ్యూల్డు తెగల ఆర్థిక పరిస్థితిని మెరగుపరచి, ఆదివాసి ప్రాంతాలను అభివృద్ధిచేసే నిమిత్తం 1965–66 లో రూ 110.75 లక్షల మొత్తం కేటాయించబడింది. (ఇందులో రూ. 65.86 లక్షలు ప్రణాళికా వ్యయం. మిగతా రూ. 44.89 లక్షలు మామూలు వ్యయం). 1966–67 సంవత్సరానికి చేసిన కేటాయింపు రూ. 80.58 లక్షలు (ప్రణాళిక క్రింద రూ. 31.66 లక్షలు + మామూలు కేటాయింపు రూ. 48.92 లక్షలు) 1966–67 కేటాయింపులో తగ్గింపు చేయబడింది. 1965–66 వ సంవత్సరం మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరం కావడం మూలంగా మొత్తం ప్రణాళిక గరిష్టపరిమితిలో వదిలివేయబడిన మిగతా మొత్తాలు కేటా

యించబడడంవల్ల ఈ తగ్గింపుచేయడం జరిగింది. అంతేకాకుండా 1966-67 కు గాను కేటాయించబడిన మొత్తాలు నాల్గవ ప్రణాళిక కేటాయింపుకు దామాషాలో కేటాయించబడిన మొత్తాలు కావు. అవి 1966-67 కు గాను అడ్‌హాక్ ప్రణాళిక కేటాయింపులు మాత్రమే.

షెడ్యూల్డు తెగలు సంక్షేమంకోసం, 1966-67 లో ఈ క్రింది ప్రత్యేక పథకాలు అమలుపరచబడుతున్నాయి.

విద్య

1965-66 లో ఆదివాసి పిల్లలకు ప్రీ-మెట్రికు నివాస స్కాలరు షిప్పులను మంజూరు చేయడం, ప్రాథమిక పాఠశాలల్లో చదివే ఆదివాసి పిల్లలకు పుస్తకాలు, పలకలు, బట్టలకు ఒక్కొక్కరికి రూ. 20 ల చొప్పున మంజూరు చేయడమే కాకుండా 5 ఆశ్రమ పాఠశాలలు, 57 మధ్యాహ్న భోజన కేంద్రాలు, 14 హాస్టల్లు నిర్వహించబడినాయి. వీటిక్రింద రూ 3.85 లక్షల మొత్తం ఖర్చయింది. తెలంగాణా ప్రాంతాంలో 3 ఆశ్రమ పాఠశాలలను, 5 హాస్టళ్లను, 27 మధ్యాహ్నభోజన కేంద్రాలను నిర్వహించడానికి, పుస్తకాలు, పలకలు, బట్టలను సరఫరాచేయడానికీ, ప్రీ-మెట్రికు నివాస స్కాలరు షిప్పులను ఇవ్వడానికీ 1966-67 సంవత్సరానికిగాను ప్రణాళికేతరంగా రూ. 2.35 లక్షల మొత్తం నిర్ణయవ్యయంగా కేటాయించబడింది.

1966-67 లో రూ. 3.00 లక్షల అంచనా వ్యయంతో 6 ఆశ్రమ పాఠశాలలను, 26 మధ్యాహ్నభోజన కేంద్రాలను, 4 హాస్టళ్ళను ప్రారంభించడానికి, 1,000 మంది ఆదివాస పిల్లలకు విద్యావసరాలను కల్పించడానికి, సహాయక గ్రాంటు కార్యక్రమంక్రింద ప్రీ-మెట్రిక్ నివాస స్కాలరు షిప్పులను ఇవ్వడానికి ఉద్దేశించబడింది.

అంతేకాకుండా మెట్రిక్యులేషను తర్వాత చదువులకు భారత ప్రభుత్వ స్కాలరు షిప్పులను ఇవ్వడానికి (రూ. 73,000 లు), రూ. 53,000 ల వ్యయంతో బాలిక బోర్డర్లకు ప్రత్యేకంగా హాస్టళ్ళను ప్రారంభించడానికి 1966-67 లో కేంద్రరంగం క్రింద రూ. 1.236 లక్షల మొత్తాన్ని వినియోగించడానికి ఉద్దేశించబడింది.

కుటీర పరిశ్రమలు

పీచు పరిశ్రమ, వడ్రంగంపనులలో శిక్షణ-ఉత్పత్తి కేంద్రాలను, చాపలల్లె కేంద్రాలను నిర్వహించడానికి, పట్టుపరిశ్రమాభివృద్ధికి 1965-66 లో రూ. 1.30 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ కేంద్రాలను కొనసాగించడానికిగాను 1966-67 లో ప్రణాళికేతరంగా రూ. 1.09 లక్షల మొత్తం నిర్ణయవ్యయంగా కేటాయించబడింది.

## రాకపోకల సౌకర్యాలు

షెడ్యూలు తెగలవారి ప్రధాన సమస్యలలో సరియైన రాకపోకల సౌకర్యాలు లేకపోవడమనేది ఒకటి. ఈ కారణంగా తమ ఉత్పత్తులను సంతల్లోగాని, వారం వారం జరిగే మార్కెట్లలోగాని మైదానాలలోగాని సులభంగా విక్రయించుకోవడం వారికి కష్టతరమవుతున్నది. 1965–66 సంవత్సరానికిగాను రూ. 34.05 లక్షల మొత్తం కేటాయించబడింది. 1966–67 లో "రాకపోకల" పథకం క్రింద రూ. 17.00 లక్షల మొత్తం ప్రతిపాదించబడింది. 1966–67 రాష్ట్ర ప్రణాళికకు అడహక్ ప్రాతిపదికపై చేయబడిన పరిమితమైన కేటాయింపు దృష్ట్యా 1966–67 కేటాయింపులో తగ్గింపు చేయడం జరిగింది.

## కాఫీతోటలు

రెండవ ప్రణాళికా కాలంలో, పూర్తి గ్రాంటు యిచ్చే పద్ధతిపై కేంద్ర ప్రతిపాదిత కార్యక్రమం క్రింద ఈ పథకం విశాఖపట్నం ఏజెన్సీలో ప్రారంభించబడింది. ఈ పథకం మూడవ ప్రణాళికా కాలంలో రాష్ట్ర పథకంగా కొనసాగించబడింది. లోగడ వేసిన తోటల నిర్వహణకోసం 1965-66 లో రూ 3.02 లక్ష మొత్తం కేటాయించబడింది. నాలుగవ ప్రణాళికలో కాఫీ తోటల పథకానికి కావలసిన ధనాన్ని అటవీశాఖ తన మామూలు బడ్జెటు నిధులనుంచి సమకూరుస్తుంది. అందుచేత ఆదివాసుల సంక్షేమ బడ్జెటు క్రింద 1966-67 లో ఈ పథకం వదిలివేయబడింది.

## గృహవసతి బావుల త్రవ్వకం

ఆంధ్ర ప్రాంతంలోని ఎరుకలు యానాదులు, సుగాలీలకు 100 గృహాలను నిర్మించడానికి, 25 బావులను త్రవ్వడానికి 1965-66 లో రూ 1-00 లక్షల మొత్తం కేటాయించబడింది. 1966 67 సంవత్సరానికి కూడ అంతే మొత్తం ప్రతిపాదించబడింది.

## మత్స్య పరిశ్రమ

వూటలకు సమీపంలో చిన్న చిన్న చెరువులను ఏర్పాటుచేసి మత్స్య పరిశ్రమలను పెంపొందించడానికి అపారమైన అవకాశాలున్నాయి. 1965–66 సంవత్సరానికి 0.30 లక్షల మొత్తం కేటాయించబడింది. 1966-67 కు రూ 1.00 లక్ష ప్రతిపాదించబడింది.

## ఆదివాసి సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ, హైదరాబాదు

ఈ సంస్థ కేంద్ర రంగం పథకాలక్రింద 1962-63 లో ప్రారంభించబడింది. ఇది ఇంతవరకు 2 స్వల్పకాలిక కోర్సులలోను, 7 దీర్ఘకాలిక

కోర్సులలోను శిక్షణ గరిపింది. 1965-66 లో రూ 2·00 లక్షల మొత్తం కేటాయించబడింది· 1966-67 కు గాను రూ 4 40 లక్షల మొత్తం అంటే ప్రణాళికేతరంగా రూ 2·00 లక్షలు, కేంద్ర ప్రతిపాదిక పథకం క్రింద రూ 2.40 లక్షలు ప్రతిపాదించబడింది·

ఆంధ్ర షెడ్యూలు తెగల సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ
లిమిటెడు, విశాఖపట్నం.

ఇది 1956-57 లో విశాఖపట్నం ప్రధాన కార్యస్థానంగా నెలకొల్పబడింది· ఈ సంస్థ కార్యకలాపాలు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలో 8·888 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల షెడ్యూలు ప్రాంతాలకు విస్తరింపజేయబడ్డాయి· ఈ ప్రాంతాలలోని ఆదివాసుల సంఖ్య సుమారు 7,22,000·

ఈ సంస్థకు ఒక అధ్యక్షుడూ, 12 మంది అధికార డైరెక్టర్లూ, 6 మంది అనధికార డైరెక్టర్లూ ఉన్నారు. రెవిన్యూబోర్డు నాలుగవ సభ్యుడు దీనికి పదవిరీత్యా అధ్యక్షులు. ఐ. ఏ. ఎస్. అధికారి ఒకరు జనరల్ మేనేజరుగా పనిచేస్తున్నారు.

ఆదివాసుల ఆర్థిక ప్రమాణాలను పెంపొందించడంకోసం ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితిని అభివృద్ధిచేయడం, మైదానాలలోని వ్యాపారులు, ఋణ దాతలు వీరిని స్వలాభంకోసం వినియోగించుకోవడంనుంచి కాపాడడం— ఈ సంస్థ ఆశయం.

ప్రస్తుతం, ఆంధ్ర ప్రాంతంలో ఈ సంస్థకు అనుబంధించబడిన వివిధ కేంద్రాలలో పది ప్రాథమిక మార్కెటింగు సంఘాలు. తెలంగాణాలో 2 ప్రాథమిక మార్కెటింగు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల కార్యకలాపాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(ఎ) ఆదివాసులు సేకరించిన చిన్నతరహా అటవీ ఉత్పత్తులను సరస ధరలకు కొనడం.

(బి) ఆదివాసుల వ్యవసాయోత్పత్తులను సరస ధరలకు కొనడం.

(సి) ఆదివాసులకు సమంజసమైన ధరలకు గృహావసరాలను అంద జేయడం.

ఇవికాక ఈ సంస్థ ఆదివాసులకు మూడు రకాల ఋణాలను కూడ మంజూరు చేస్తున్నది—అవి ఏవంటె (ఎ) వాటా మూలధనం ఋణాలు, (బి) అత్యవసర ఋణాలు, (సి) పూచి ఋణాలు.

ఈ సంస్థ కార్యకలాపాలను కొనసాగించడానికి గాను 1965-66 లో రూ 5.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంలో తెలంగాణా ప్రాంతానికి ఉద్దేశించబడిన ఒక లక్ష రూపాయలు చేరిఉంటాయి. ఆదివాస ప్రాంతాలలో ఈ సంస్థ కార్యకలాపాలను కొనసాగించడానికి 1966-67 సంవత్సరానికిగాను రూ 5·00 లక్షల మొత్తం కేటాయించబడింది.

షెడ్యూలు కులాలు, అర్థికంగా వెనుకబడిన తరగతులు

ఈ వర్గాలవారి సంక్షేమంకోసం 1965-66, 1966-67 సంవత్సరాలకు ప్రణాళికా బడ్జెటులోను, ప్రణాళికేతర బడ్జెటులోను జరిగిన మొత్తం కేటాయింపు వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | 1965-66 | 1966-67 |
|---|---|---|
| | (రూ. లక్షలలో) | |
| ప్రణాళికా బడ్జెటు (కేంద్ర ప్రతిపాదిత పథకాలతో సహా) | 68 45 | 28·82 |
| మామూలు బడ్జెటు | 273·00 | 358 20 |
| మొత్తం | 341·45 | 387·02 |

1965-66 కు గాను ప్రణాళిక బడ్జెటులో కేటాయించిన రూ. 42.2 లక్షల మొత్తం 1966-67 కు మామూలు బడ్జెటుక్రింద కేటాయించబడినందువల్ల 1965-66 సంవత్సరంకంటె 1966-67 సంవత్సరానికి ప్రణాళిక బడ్జెటులో కేటాయింపు తగ్గించడం జరిగింది. పైగా 1966-67 కు గాను ప్రణాళిక కేటాయింపులు అడ్‌హాక్ ప్రాతిపదికపై చేయబడ్డాయి.

షెడ్యూలు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారి అభివృద్ధి కోసం ఈ క్రింది పథకాలు అమలుజరుపబడ్డాయి.

స్కాలరుషిప్పులు, విద్యా సౌకర్యాలు

హాస్టలు ఖర్చులు, ట్యూషను ఫీజు, స్పెషలు ఫీజులు, పుస్తకాలు, పలకలు, బట్టలు వగైరా కొనుగోలుకుగాను ఈ పథకం క్రింద విద్యార్థులకు ఆర్థికసహాయం ఇవ్వబడింది. 1965-66 లో రూ. 113·47 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రూ. 13·55 లక్షల మొత్తం హరిజన క్రిష్టియన్లకోసం సంబంధించి ఉంది. 1966-67 సంవత్సరానికిగాను రూ 116.27 లక్షల మొత్తం ప్రతిపాదించబడింది. ఇందులో హరిజన

క్రిస్టియన్లకోసం రూ. 13.55 లక్షల మొత్తం చేరివుంది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకై ఈ దిగువ తెలిపిన మొత్తాలను సమకూర్చింది. ఇందులో ఖర్చయిన మొత్తం ఆ యా అంశాలకెదురుగా చూపబడింది.

| | 1965-66 | | 1966-67 |
|---|---|---|---|
| | కేటాయింపు | ఇంతవరకు అయిన వ్యయం | కేటాయింపులు |
| | (రూపాయలు లక్షలలో) | | |
| షెడ్యూలు కులాలు | 7·147 | 18·690 | 12·907 |
| వెనుకబడిన తరగతులు | 13·298 | 13·298 | 13·298 |
| మొత్తం | 20·445 | 31·988 | 26·205 |

కేంద్ర ప్రభుత్వపు స్కాలరుషిప్పుల విషయంలో కేటాయింపు ఉన్నా లేకపోయినా అర్హులైన షెడ్యూలు కులాలు షెడ్యూలు తెగల విద్యార్థులలో స్కాలరుషిప్పులకోసం దరఖాస్తుపెట్టుకొన్న వారందరికి అవి మంజూరు చేయ బడతాయి. కేటాయింపుకు అదనంగా అయిన ఖర్చును కేంద్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ భరిస్తుంది.

## సబ్సిడి పొందే హాస్టళ్లు

ఇవి ప్రైవేటు వ్యక్తుల, సంస్థల యాజమాన్యం క్రింద నడుపబడు తున్నాయి. నెలకు బోర్డరుకు రూ. 20 ల ప్రకారం పదిమాసాలపాటు వీటికి సబ్సిడి ఇవ్వబడుతుంది. తలనూనె, కుంకుడుకాయలు, కుంకుమ మున్నగువాటికోసం బాలిక బోర్డర్లకు ఒక రూపాయి అదనంగా ఇవ్వబడు తుంది. 1965-66 లో ఈ సహాయం రూ. 17 నుంచి రూ. 20 లకు పెంచటం మూలంగా ఆ ఏడాదిలో రూ 12·32 లక్షల మొత్తం అధికంగా వ్యయమయింది. సబ్సిడి పొందుతున్న హాస్టళ్లు 1,132 ఉన్నాయి. వీటిలో 41,464 బోర్డర్లు వున్నారు. వీటిలో 387 బాలికల హాస్టళ్లు. వాటిలోని బాలికల సంఖ్య 10·971.

షెడ్యూలు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు బోర్డింగు గ్రాంట్లు మంజూరుచేసే నిమిత్తం 1965-66 లో రూ. 83·76 లక్షలు కేటాయించబడింది. (ఇందులో రూ. 7·50 లక్షలు ప్రణాళిక కేటాయింపు + రూ. 76·26 లక్షలు మామూలు కేటాయింపు) 1966-67

కు గాను రూ. 85·76 లక్షల మొత్తం కేటాయించాలని ప్రతిపాదించబడింది. (ఇందులో మామూలు కేటాయింపు రూ. 83.76 లక్షలు + ప్రణాళిక కేటాయింపు రూ. 2·00 లక్షలు.

ప్రభుత్వ హాస్టళ్లు

1965-66 లో రూ. 40·52 లక్షల మొత్తం (ప్రణాళిక కేటాయింపు రూ. 17·40 లక్షలు+ మామూలు కేటాయింపు రూ. 23.12 లక్షలు) వీటి కోసం కేటాయించబడింది. 1966-67 లో రూ. 51·48 లక్షలు (ప్రణాళిక కేటాయింపు రూ. 6·33 లక్షలు + మామూలు కేటాయింపు రూ. 45·15 లక్షలు) కేటాయించడానికి ప్రతిపాదించబడింది. రాష్ట్రంలో ఇప్పుడు 202 ప్రభుత్వ హాస్టళ్ళు వున్నాయి. (అందులో 173 బాలురవి, 29 బాలికలవి) వీటిలో మొత్తం 13,656 మంది వున్నారు. బాలుర సంఖ్య 11,896 + బాలికల సంఖ్య 1,760) ఇప్పుడున్న హాస్టళ్ళను నిర్వహిస్తూ అదనంగా 1966-67 లో 50 కొత్త హాస్టళ్ళను ప్రారంభించాలని ఉద్దేశించబడింది. 20-9-1965 తేదీనుంచి ప్రభుత్వ హాస్టళ్ళన్నింటిలోను భోజనం ఖర్చు రూ. 17 నుంచి రూ. 20 లకు పెంచడంవల్ల 1965-66 లో రూ. 2,81,400 అధిక వ్యయమయింది.

సాంఘిక సంక్షేమ పాఠశాలలు

ఆంధ్ర ప్రాంతంలో 544 సాంఘిక సంక్షేమ పాఠశాలలు వున్నాయి. నెల్లూరు జిల్లా కొరిమెర్లలో ఒకటి. కృష్ణాజిల్లాలో రెండు. తూర్పుగోదావరి జిల్లాలో అనాతవరంలో ఒకటి మొత్తం నాలుగు ఉన్నత పాఠశాలలు వీటి క్రిందికి వస్తాయి. ఈ ఉన్నత పాఠశాలలు కేవలం షెడ్యూలు కులాల వారికోసం మాత్రమే నడపబడుతున్నాయి. విముక్తజాతులకోసం స్టూఅర్ట్ పురం కాలనీలో ఒక ఉన్నత పాఠశాల నడుపబడుతున్నది. ఇదికూడా వాటిక్రిందికి వస్తుంది. 1965-66 లో అనాతపురంలోవున్న మాధ్యమిక పాఠశాల స్థాయిని ఉన్నత పాఠశాలకు పెంచబడింది వీటి నిర్వహణకు 1965-66 లో రూ 18·299 లక్షల మొత్తం కేటాయించబడింది. 1966–67 కు గాను రూ 17·879 లక్షల మొత్తం కేటాయించడానికి ఉద్దేశించబడింది. విముక్త జాతులకోసం స్టూఆర్ట్‌పురంలోవున్న ఉన్నత పాఠశాల, స్టూఆర్ట్‌పురం, సీతానగరం, సిద్ధాపురం కాలనీలలోవున్న మూడు ప్రాథమిక పాఠశాలలు తప్ప మిగిలిన సాంఘిక, సంక్షేమ పాఠశాలలన్నీ జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల నియంత్రణ క్రిందికి బదిలీ చేయబడినాయి.

మధ్యాహ్న భోజనాలు.

ఈ పథకంక్రింద, ప్రాథమిక పాఠశాలల్లో చదివే షెడ్యూలు కులాల విద్యార్థులందరికి ఒక్కొక్కరికి 16 పైసల చొప్పున మధ్యాహ్న భోజనం పెట్టబడుతున్నది. 1965–66 లో 22,709 షెడ్యూల్లు కులాల విద్యార్థు

లకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకోసం రూ 8·90 లక్షల ఖర్చయింది. 1966–67 లో కూడా రూ 8,90 లక్షలు కేటాయించడానికి సంకల్పించబడింది.

### ఆర్థిక అభ్యున్నతి.

షెడ్యూలు కులాలవారిలో సాంకేతిక నైపుణ్యము పెంపొందింపజేసి జీవనోపాధి కల్పించుకోగలిగేటట్లు చేసే ఉద్దేశంతో వడ్రంగం, దుస్తుల తయారీ, బుట్టల అల్లకం, చర్మపరిశ్రమ తోలు వస్తువుల తయారీవంటి వృత్తులలో శిక్షణ ఈయడంకోసం శిక్షణ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 1965–66 లో రూ 4·13 లక్షల మొత్తం కేటాయించ బడింది. 1966–67 లో రూ 4,345 లక్షల మొత్తం కేటాయించాలని ప్రతిపాదించబడింది.

షెడ్యూలు తెగల సంస్థ పద్ధతిపై షెడ్యూలు కులాల అభివృద్ధి ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పే ప్రతిపాదనను ప్రభుత్వం చురుకుగా పరిశీలి స్తున్నది.

### మంచినీటి బావులు.

షెడ్యూలు కులాల వారికి మంచినీటి వసతులు కల్పించడంకోసం 1965—66లో రూ 7·97 లక్షల మొత్తం (రూ 4·00 లక్షలు ప్రణాళికా కేటాయింపు + రూ 3·97 లక్షలు మామూలు కేటాయింపు) కేటాయించ బడింది. 1966–67 లో రూ 3·97 లక్షల మొత్తం (మామూలు కేటాయింపు) కేటాయించాలని ప్రతిపాదించబడింది.

### యిండ్ల స్థలాలు, గృహనిర్మాణ పథకాలు.

ఈ పథకంక్రింద అవసరమున్న పేద హరిజనులకు కుటుంబానికి 5 సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలు ఉచితంగా కేటాయించబడుతాయి. ఆర్థికంగా వెనుకబడ్డ తరగతులవారికి 12 శాతం ఇండ్ల స్థలాలు ప్రత్యేకించ బడుతాయి.

షెడ్యూలు కులాలవారికి ఇండ్ల స్థలాలను కేటాయించడంకోసం 1965–66 లో రూ 30.00 లక్షల (ప్రణాళికేతర) కేటాయింపు చేయబడింది. 1966–67 సంవత్సరానికిగాను రూ 30.00 లక్షలు కేటాయించడానికి సంకల్పించబడింది.

షెడ్యూలు కులాలవారికోసం నాల్గవ పంచవర్ష ప్రణాళికలో గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోవున్నది.

పని పరిస్థితులను మెరగుపరచడం.

ఊడ్పు : నివారు, పాకీపనివారి పని పరిస్థితులను మెరగుపరచే ఉద్దేశంతో మూడవ ప్రణాళీక కాలంలో కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది ప్రత్యేక పథకాలను మంజూరు చేసింది.

(1) వీల్ బ్యారోలు, పరికరాల సరఫరాకోసం సహాయం,

(2) మల్కానీ కమిటీ చేసిన సిఫార్సులను అమలుపరచే నిమిత్తం మునిసిపాలిటీలు ఒక సమగ్ర కార్యక్రమాన్ని చేపట్టడానికి సహాయం.

(3) ఊడ్పు పనివారు, పాకీపనివారికి గృహనిర్మాణంకోసం సహాయం,

(4) అపరిశుభ్రమైన వృత్తుల్లో పని చేసేవారికి, భూమిలేని కూలీలకు ఇండ్ల స్థలాలు సమకూర్చడం,

ఇందుకోసం 1965–66లో రూ 19·01 లక్షల మొత్తం కేటాయించబడింది. 1966–67 కు గాను రూ 8.73 లక్షల మొత్తం కేటాయించాలని ప్రతిపాదింపబడింది. ఈ పథకాలు మున్సిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరుచే అమలు పరచబడుతున్నాయి.

విముక్త జాతులు.

1965–66 లో రూ 12.03 లక్షల మొత్తం (రూ 9.12 లక్షల ప్రణాళికా పథకాలకు, రూ 2.90 లక్షలు మామూలు పథకాలకు) కేటాయించబడింది. 1966-67 కు గాను రూ· 16·62 లక్షలు (రూ. 8·21 లక్షలు ప్రణాళికా పథకాలకు + రూ· 8·41 లక్షలు మామూలు పథకాలకు) సమకూర్చాలని సంకల్పించబడింది· ఈ మొత్తం ఈ క్రింది ముఖ్యపథకాల కోసం ఉద్దేశించ బడింది·

| | | |
|---|---|---|
| | | రూ· లక్షలు. |
| 1· | ఇప్పుడున్న ప్రత్యేక పాఠశాలలను నిర్వహించడం· కొత్త పాఠశాలలను ప్రారంభించడం ... | 5·06 |
| 2· | స్కాలర్‌షిప్పులు ఇవ్వడం ... ... | 0·85 |
| 3· | ప్రైవేటు హాస్టళ్ళకు సహాయంచేయడం (బోర్డింగ్ గ్రాంట్లు) ... ... | 2·17 |
| 4· | మంచినీటి బావులను ఏర్పాటుచేయడం .. | 1·08 |
| 5· | గృహనిర్మాణం ... ... | 1·80 |

| | | | |
|---|---|---|---|
| 6. | ఎడ్లు, నాగళ్లు, బళ్లు సరఫరా చేయడం | ... | 2.78 |
| 7. | మధ్యాహ్న భోజనాలు ... | ... | 0.04 |
| 8. | స్త్రీ సంక్షేమ కేంద్రాలను నిర్వహించడం. వివిధ ఖర్చులు ... | ... | 0.53 |

పై పథకాలకుతోడు గుంటూరు జిల్లా సీతానగరం, స్టూవర్టుపురంలలోను, కర్నూలు జిల్లా సిద్దాపురంలోనువున్న విముక్తజాతులవారి కాలనీలను సాంఘిక సంక్షేమశాఖవారే నిర్వహిస్తున్నారు. ఇందుకోసం అవసరమైన మొత్తం "38 కార్మిక, ఉద్యోగ" అనే మేజర్ పద్దుక్రింద ఇంతకుముందు సమకూర్చబడు తుండేది. అది 1966-67 నుంచి ఆపైన "39 వివిధాలు" అనే మేజర్ పద్దుక్రిందికి బదిలీ చేయబడింది. 1966-67 కోసం రూ. 2.30 లక్షల మొత్తం సమకూర్చడానికి సంకల్పించబడింది.

సాంఘిక, నైతిక పథకాలు.

1965-66 లో రూ. 10.913 లక్షల మొత్తం (రూ3.52 .లక్షలు ప్రణాళికా పథకాలకు, రూ. 7.393 లక్షలు మామూలు పథకాలకు) కేటాయించబడింది. 1966-67 కు గాను రూ. 13.47 లక్షలు (రూ. 6.79 లక్షలు ప్రణాళికా పథకాలకు, రూ. 6.68 లక్షలు మామూలు పథకాలకు)కేటాయించాలని సంకల్పించబడింది. ఈ మొత్తం గుంటూరులోవున్న ప్రభుత్వ అనంతర రక్షణ గృహం. హైదరాబాదు, విజయవాడలలో వున్న వృద్ధులు, వికలాంగుల గృహాలు, స్త్రీ సంక్షేమ శాఖవారి ప్రభుత్వ గృహాలు, జిల్లా షెల్టర్ల నిర్వహణకోసం ఉద్దేశించబడింది. హైదరాబాదులోను, రాజమండ్రిలోను వున్న ప్రభుత్వ అనంతర రక్షణ గృహాలు జైళ్లశాఖవారికి అప్పగించబడినాయి.

ఈ సంస్థలకుతోడు 1966-67 లో రూ. 3.52 లక్షల అంచనా వ్యయంతో వికలాంగుల సంక్షేమ సర్వీసులకోసం, వృద్ధులు, బలహీనులకోసం షెల్టర్లు వర్క్‌షాపులను ప్రారంభించడానికి ఉద్దేశించబడింది.

ముఖ్య పథకాలకు అయిన ఖర్చును తెలిపే వివరాలు దీనికి జతపరచబడినాయి.

---

ప్రభుత్వ హస్టల్లు, సబ్సిడి పొందే హస్టల్లు 1960-61 నుండి వాటికైన ఖర్చు, ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య వివరాలు.

ప్రభుత్వ హస్టల్లు

| | ప్రభుత్వ హస్టళ్ళ సంఖ్య | ఖర్చు చేసిన మొత్తం | ప్రయోజనము పొందిన బోర్డర్ల సంఖ్య |
|---|---|---|---|
| | (1) | (2) | (3) |
| 1960-61 | | రూ | |
| ఆంధ్ర | 50 | 6,91,000 | 2,801 |
| తెలంగాణ | 28 | 3,07,000 | 1,876 |
| | 78 | 9,98,000 | 4,677 |
| 1961-62 | | | |
| ఆంధ్ర | 62 | 8,21,006 | 2,946 |
| తెలంగాణ | 31 | 4,99,019 | 2,085 |
| | 96 | 13,13,025 | 5,031 |
| 1962-63 | | | |
| ఆంధ్ర | 65 | 8,52,843 | 3,136 |
| తెలంగాణ | 38 | 5,56,599 | 2,205 |
| | 103 | 14,09,442 | 5,341 |
| 1963-64 | | | |
| ఆంధ్ర | 75 | 9,00,769 | 4,290 |
| తెలంగాణ | 50 | 6,54,112 | 2,934 |
| | 125 | 15,54,881 | 7,224 |
| 1964-65 | | | |
| ఆంధ్ర | 90 | 13,32,060 | 5,291 |
| తెలంగాణ | 83 | 11,50,462 | 4,175 |
| | 173 | 24,82,522 | 9,466 |
| 1965-66 | | | |
| ఆంధ్ర | 106 | 18,39,949 | 7,725 |
| తెలంగాణ | 96 | 15,43,000 | 5,931 |
| | 202 | 33,81,649 | 13,656 |

సబ్సిడీ పొందే హాస్టల్లు.

| | సహాయంపొందిన హాస్టల్ల సంఖ్య | ఖర్చుచేసిన మొత్తం | ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య |
|---|---|---|---|
| | (1) | (2) | (3) |
| 1960-61 | | రూ | |
| ఆంధ్ర | 416 | 16,79,400 | 11,196 |
| తెలంగాణ | 78 | 3,88,900 | 2,593 |
| | 494 | 20,68,800 | 13,789 |
| 1961-62 | | | |
| ఆంధ్ర | 575 | 23,20,000 | 15,407 |
| తెలంగాణ | 101 | 5,07,500 | 3,383 |
| | 676 | 28,27,500 | 18,790 |
| 1962-63 | | | |
| ఆంధ్ర | 646 | 37,01,650 | 24,677 |
| తెలంగాణ | 136 | 6,82,950 | 4,553 |
| | 782 | 43,84,600 | 29.230 |
| 1963-64 | | | |
| ఆంధ్ర | 816 | 40,16,550 | 26777 |
| తెలంగాణ | 162 | 8,06,400 | 5,378 |
| | 978 | 48,22,950 | 32,155 |
| 1964-65 | | | |
| ఆంధ్ర | 932 | 47,90,000 | 30.340 |
| తెలంగాణ | 210 | 11,46,000 | 7,506 |
| | 1,142 | 59,36.000 | 37,846 |
| 1965-66 | | | |
| ఆంధ్ర | 927 | 69,20,000 | 33,402 |
| తెలంగాణ | 205 | 16,73,000 | 8,062 |
| | 1,132 | 85,93,000 | 41,464 |

1959-1960 నుండి భారత ప్రభుత్వం మంజూరు చేసిన స్కాలరు షిప్పుల వివరాలు తెలిపే పట్టిక.

| వర్గం | మంజూరుఅయిన దరఖాస్తుల సంఖ్య | ఖర్చు |
|---|---|---|
| 1959-60 | | రూ |
| షెడ్యూలు కులాలు | 1,815 | 8,73,143 |
| షెడ్యూలు తెగలు | 93 | 44,812 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 1,955 | 12,86,989 |
| | 3,863 | 22,04,944 |
| 1960-61 | | |
| షెడ్యూలు కులాలు | 2,209 | 10,97,977 |
| షెడ్యూలు తెగలు | 122 | 56,652 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 1,793 | 13,30,866 |
| | 4,124 | 24,85,495 |
| 1961-62 | | |
| షెడ్యూలు కులాలు | 2,614 | 13,12,120 |
| షెడ్యూలు తెగలు | 148 | 79,613 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 1,772 | 13,24,532 |
| | 4,534 | 27,16,265 |
| 1962-63 | | |
| షెడ్యూలు కులాలు | 3,474 | 17,10,913 |
| షెడ్యూలు తెగలు | 185 | 1,09,826 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 1,727 | 13,70,296 |
| | 5,386 | 31,91,035 |

| వర్గం | మంజూరు అయిన దరఖాస్తుల సంఖ్య | ఖర్చు |
|---|---|---|
| 1963-64 | | |
| షెడ్యూలు కులాలు | 3,441 | 17,60,947 |
| షెడ్యూలు తెగలు | 187 | 1,10,204 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 1,810 | 13,30,057 |
| | 5,438 | 32,01,208 |
| 1964-65 | | |
| షెడ్యూలు కులాలు | 3,479 | 18,93,769 |
| షెడ్యూలు తెగలు | 190 | 1,10,640 |
| ఆర్థికముగా వెనుకబడిన తరగతులు | 1,897 | 13,47,790 |
| | 5,566 | 33,52,199 |
| 1965-66 | (ఇంతవరకు మంజూరు అయినవి) | |
| షెడ్యూలు కులాలు | 4,510 | 18,69,074 |
| షెడ్యూలు తెగలు | 217 | 1,24,060 |
| ఆర్థికముగా వెనుకబడిన తరగతులు | 1,843 | 13,29,800 |
| | 6,570 | 33,22,934 |

రాష్ట్ర ప్రభుత్వ స్కాలరు షిప్పుల వివరాలు

| కులం | 1960-61 | | 1961-62 | | 1962-63 | |
|---|---|---|---|---|---|---|
| | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | మంజూరైన మొత్తం | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | మంజూరైన మొత్తం | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | మంజూరైన మొత్తం |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| | | రూ. | | రూ. | | రూ. |
| షెడ్యూలు కులాలు | 56,225 | 21,34,266 | 39,281 | 23,57,250 | 50,447 | 25,13,650 |
| షెడ్యూలు తెగలు | | | 2,928 | 56,870 | 1,374 | 31,510 |
| విముక్త జాతులు | | | 1,525 | 46,744 | 2,412 | 52,925 |
| హరిజన క్రైస్తవులు | 9.909 | 11,28,620 | 10,652 | 11,95,087 | 10,537 | 12,03,929 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 16,300 | 17,68,725 | 15,934 | 17.88,871 | 17,727 | 19,25.797 |
| మొత్తం | 82,434 | 50,31,613 | 70,320 | 54,44,822 | 82,497 | 57,27,811 |

| కులం | 1963-64 మంజూరైన దరఖాస్తుల సంఖ్య | 1963-64 మంజూరైన మొత్తం | 1964-65 మంజూరైన దరఖాస్తుల సంఖ్య | 1964-65 మంజూరైన మొత్తం | 1965-66 మంజూరైన దరఖాస్తుల సంఖ్య | 1965-66 మంజూరైన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| (8) | (9) | (10) | (11) | (12) | (13) | (14) |
| | | రూ | | రూ | | రూ |
| షెడ్యూలు కులాలు | 40,963 | 25,03,590 | 40,810 | 26,55,423 | 8,764 | 16,74,078 |
| షెడ్యూలు తెగలు | 1,375 | 81,029 | 2,721 | 1,78,473 | 434 | 80,267 |
| విముక్త జాతులు | 606 | 37,493 | 1,084 | 50,806 | 73 | 14,028 |
| హరిజన క్రైస్తవులు | 9,720 | 11,33,557 | 9,220 | 10,45,721 | 5,146 | 8,60,745 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 14,960 | 19,35,236 | 20,560 | 27.03,831 | 14,528 | 36,07,478 |
| మొత్తం | 67,624 | 55,90,905 | 74,395 | 66.34,254 | 28,945 | 62,36,596 |

*జిల్లాపరిషత్తులు, కలెక్టర్లచే మంజూరు చేయబడిన నివాసేతర స్కాలరుషిప్పుల వివరాలిందులో చేరవు.